


ఆంధ్రసచిత్రవారప

24-12-71


Stanes
ఉచితం!
STANES
UCS
FRENCH
ఒక K.G
ప్యాకెట్టుతో
పొందండి!
ఘుమఘుమలాడే
రుచికరమైన
స్టేన్స్ కాఫీ
త్రాగి ఆనందించండి!
250గ్రాముల
ప్యాకెట్టుతో
పొందండి!
100గ్రాముల
ప్యాకెట్టుతో
పొందండి!
ప్రతి ప్యాకెట్టుతో ఒక ఉచిత బహుమతి పొందండి!
(సరుకున్నంతవరకు)
* ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే!


ంతి వస్తుంది!
చీరలు ఇస్తుంది!
అందమైన పట్టుచీరలను ధరించి,
ఆనందించండి. అనేక రంగులు...
సొగసైన శరీరానికి
ఆకర్షణీయమైన రకములు.
సంక్రాంతి పండుగ
ఉత్సాహమునకు నేడే కొనండి.
హేండ్‌లూం హౌస్
9, రత్తన్ బజార్
మద్రాసు-3

ఉత్తరాలు

సీరియల్

ఈ వారం పత్రికలో కధలు చాలా బాగున్నాయి. పిల్లలతో ప్రేమయాత్ర సీరియల్ బాగున్నది. కాని మేము అనుకొన్నట్లు కాంతారావ్, కళ్యాణి వాళ్ళ కుటుంబం సీరియల్ ఆఖరున హనీమూన్ వెళ్ళలేదు. అయినా చాలా అద్భుతంగా ఉన్నది. రచయిత్రికి నా అభినందనలు. వచ్చేవారం కోసం ఎదురుచూస్తున్నాము.

నారాయణవారిజాదేవి విజయనగరం.

'పిల్లలతో ప్రేమయాత్ర' సీరియల్ చాల సరదాగా ఉంది. ఈ సంచికలో వారి రైలు ప్రయాణం మరీ బాగుంది. మేము కూడ రైలులో ఉన్నట్లుగా మధురానుభూతి కలుగుతున్నది!

న్యాయపతి అన్నాజీ, గోవాడ

* * *

"అమృతకలశం' అయిపోయిందంటె ఆశ్చర్యంగా ఉంది. ఇంత తొందరగా ముగింపు చేయడంలో అరుణగారు తొందరపడ్డారేమో! అసలు ఈ సీరియల్ ఇప్పుడే రక్తి కట్టుతున్నది. బ్రహ్మానందం, రాజశేఖరంలో మార్పు వచ్చిందంటె నమ్మశక్యం కావడంలేదు. అంతా సినీ ఫీల్డులో జరిగినట్లయింది.

యన్. యుగంధర్, కరీంనగర్

ఆంధ్ర సచిత్ర వార పత్రికలోపడే అన్ని శీర్షికలూ......అందరూ చదవవచ్చునవే! అందరూ చదువుతారు కూడా! సెక్స్ గురించి మీరు కొన్ని శీర్షికలు ప్రచురిస్తున్నారుగాని సీరియల్లో (పిల్లలతో ప్రేమయాత్ర) అంతగా 'విశీతగించి' రాయడం బాగులేదేమో? కనీసం రచయిత్రిగారి అనుమతితో మీరు సెన్సారు చేయవలసింది. సీరియల్స్ ఈ కాలం విద్యార్థుల దగ్గరనుంచి ముసలివారు కూడా చదువుతున్నారు గనుక! (ఇప్పుడు పిల్లలకి కూడా సెక్స్ బోధిస్తున్నది వేరే విషయం!

ఎస్. ఆర్. పట్నాయక్, (ఖరియారోడ్)

బి. నాగేశ్వ
(26—11—7
గురించి బాగానే
తప్పుంగా విద్యార్థు
లేదని వివరించడానికి
త్యానికైనా చదివ దల
గ్యాయి కల్పించడం డ.
భారి సౌకర్యాల కల్పిం
కాని, కనీసపు సౌకర్యాలు
కాదు. కాని ఇప్పుడు మన ప్ర
ఇదే జరుగుతున్నది. చదవడానికి
లేవు. మన ప్రక్క రాష్ట్రాలైన
నాడులను చూచి మన వారు
వచ్చును! ఇకపోతే తెలుగుద్వారా
బోధన. మనది ప్రజా రాజ్యము. ఎవరి
మీడియంలో వారు చదువుకొన వచ్చును
బోధన భాషగా విద్యార్జన చేసుకోదలి
ప్రభుత్వం అందుకు అభ్యంతరం చెప్పదు
రావుగారు. మరి కళాశాలలకు ఇచ్చే గ్రాంట్లు
చేయుటంలో ప్రభుత్వం ఉద్దేశాలు ఏమిటి?
శాలు ఇవ్వలేని పేద విద్యార్థుల కోరికలు నవ
కావలసిందేనా?? అసలు విద్యార్జన ఉద్యో
గంసమా??? రావు లాంటివారు అనుకొంటున్నట్లు
ఆందోళన పూర్తిగా తెలుగు మీడియంను తీసి
వేయాలని కాదు. తెలుగు భాష ప్రతిపత్తి పెరి
గేంతవరకు ఇంగ్లీషు మీడియంను ఉంచవచ్చును
కదా! ఒక్కసారిగా మార్పు చేవడంలో మన నాయ
కులు తుగ్లక్ను మించి పోయారు!

జి. ఆర్. రాజారావు, (అ...)

పిచ్చాపాటి

3—12—71 సంచికలో ఉత్తరాల శీర్షికలో శ్రీ ఎ. బి. ఆర్. ప్రసాదరెడ్డి లేఖ చదివాక ఈ జవాబియ్యాలనిపించింది. హేమమాలినిమీద వారు చేసిన విమర్శ పేలాకరిమీద ఉన్న సదభిప్రాయం వలన చేసిందే తప్ప సద్విమర్శకాదని నా అనుమానం. హేమమాలిని ఈమధ్యనే సినిమారంగంలో ప్రవేశించినప్పటికి ఆమె నాట్య కౌశలం అనన్య సామాన్యమైనది. భారతదేశానికంతటికి చిరపరిచితమైనది. ఇక 'ఆసూకార్ ముస్కాన్' 'జానీ మేరా నామ్' వంటి చిత్రాలలో ఆమె నటన పరిశీలిస్తే రెడ్డిగారు ఈ జాబు వ్రాసిఉండరు. ఆమె గ్లామరు ఆయనే స్వయంగా గమనించారు సంతోషం. ఎన్ని అవార్డులు పొందినా, ఎంత ప్రఖ్యాత నిలను అయినా ఆ సెట్స్లో నిలచి చూపడం చేతకాకనో మరెందువల్లనో ఆ నిలను ప్రేమచోప్రా హేమ చేయి నొక్కి కలిగించిన సంగతి మరచి ఆమె అన్న నగ్న సత్యాలను విమర్శగా పరిగణించడం రెడ్డిగారికి తగని పని అని నా అభిప్రాయం. ఏ విషయంపైన అయినా వాద ప్రతివాదాలను నిష్పక్షపాతంగా ప్రచురించే మీరు నా ఈ లేఖను ప్రచురించగలరనే నమ్ముచున్నాను.

గుంటుపల్లి ప్రభాకర్ రావు, (కొత్తగూడెం)


బాలయ్య B.E
సమర్పించు
అమృతా ఫిలిమ్సు వారి
చెల్లెలి కాపురం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. విశ్వనాథ్ బి.ఎ.
లక్షలాది ప్రజలు
చూసి
ఉత్తమ చిత్రం
అని
ప్రశంసిస్తున్నారు!
మధురాతి మధురం
మహదేవన్
సంగీతం!
నిర్మాతలు: బి.కృష్ణస్వామి & ఎ.సూర్యనారాయణ
కథ బాలయ్య B.E * మాటలు: గొల్లపూడి * సంగీతం: కె.వి. మహదేవన్
శ్రీ ఫిలింస్

ఉత్తరాలు

బంగ్లాదేశ్

ఈవారం శ్రీ పెరంబూదూర్ వేంకట నరసింహస్వామి, ప్రసాద్‌గార్ల ఉత్తరాన్ని పరిశీలించాను. వారి చింతకిగల కారణమేమిటో తెలుసుకోవాలనుకున్నాను.

వారు వ్రాసినట్లు, వీధిలోని బీదవాడు, మన దేశం ఒకటి కావచ్చు. కానీ ఆ బీదవాడు అడిగిన తక్షణం (అరగంట కూడా ఆగకుండా) వారు పది పైసల సహాయాన్ని గనుక చేసుంటే, తన కష్టాల్ని విశదీకరించుకోకుండా వారికి ఫలితం దక్కేది. వాడి చేత బతిమాలించుకుని డబ్బులేస్తే మాత్రం వీరికి దక్కిన ఫలితం ఏంటి?

అదేవిధంగా బంగ్లాదేశ్ పౌరులు, యోధులు ఒక ప్రక్క వారి పోరాటాన్ని కొనసాగిస్తూ కూడా వారు మన దేశంనుండి ఎలాంటి సహాయం అర్థించలేదు. మన దేశానికి తరలివచ్చిన కాందిశీకుల బాధ చూడలేక మనకున్నదాంట్లో మన దేశం వారికి అన్ని వసతులు కల్పించిందంటే గొప్పేగా? ఇది వారు అర్థించిన సహాయమా?

అన్నంలేక అలమటిస్తూ, ప్రేవుల్ని అరచేతులలో పెట్టుకొని కూడా వారు మనల్ని సహాయమడగలేదే? తలదాచుకునే చోటుమాత్రం వారు అర్థించుకున్నారు. (అర్థించడమంటే—కేవలం అడగటమే కాదు, పొలాలు, ఏర్లు దాటుకుంటూ మన దేశంలోకి చొచ్చుకొని మాత్రమే వచ్చారు) అట్లాంటి వాళ్లు మాత్రం వసతులు కల్పించమని అడుగలేదుగా?

అట్లాంటివారికి భారతమాత అన్ని వసతులు కల్పించి 'అడగందే అమ్మయినా పెట్టదనే' సామెతను తలకిందులు చేసిందంటే అది మనకు గర్వకారణం! ఆ తల్లి పేరు నిలపెట్టాలనే ఉద్దేశంతోనేకదా, మనం 'రెఫ్యూజీ స్టాంపులు' వాడుతున్నది? బంగ్లా విషయంలో ఎటూ గాక ఇతర దేశలతో మన సంబంధాలు కొద్దిగా దెబ్బతిన్నా ఇందిరాగాంధిగారి పర్యటనవల్ల అవి కొద్దిగా సర్దుకున్నాయి.

ఇక ప్రసాద్, స్వామిగార్లు చెప్పినట్లు మిగిలిన రెండు విషయాలని నే నొప్పుకుంటాను. వారి ఉత్తరంలోని చివరి ప్రశ్నకిమాత్రం జవాబు చీకటి తర్వాతే వెలుగొస్తుందని తెల్సిన మనం చీకటి వెళ్లిపోయేదాకా ఓర్పు పట్టటంలేదా? ఇప్పటిదాకా ఓర్పు పట్టి, ఇప్పుడు తొందరపడితే అది మన అవివేకం మాత్రమే అవుతుంది.

ఎస్. ఏ. కమలాకరరావు, (విజయవాడ)

* * *

బంగ్లాదేశ్‌పై చేసిన రాక్షసకృత్యాలు చాలవంటూ మన భారతదేశముపై కూడా దాడి చెయ్యడం ప్రారంభించింది పాక్ ప్రభుత్వం. తన సోదరులను సోదరీమణులను చెండు—చెండాడి మాన భంగము చేసిన పాక్ ప్రభుత్వం, మనపై దాడి చెయ్యడం కూడా ఆశ్చర్యకరము కాదు.

అయితే, ఇలా అనవసరంగా, అకారణంగా మనపై దాడి చేస్తూ, కయ్యానికి కాలుదువ్వటం, తన నాశనాన్ని తనే కోరి తెచ్చుకున్నట్లవుతుంది పాక్ ప్రభుత్వానికి.

పాక్ ప్రభుత్వము చేస్తున్న పిలుపిచ్చి నిర్ణయాలు, ప్రకటిస్తున్న పిర్లిశీలాలను సంపూర్ణంగా నాశనం చేసే సమయం మనకిప్పుడు ఆసన్నమయింది. ఆ అవకాశం మనకు పాకిస్తానే అందిస్తున్నది. మానవతా దృష్టితో. మనకు తినటానికి తిండి కరువైనా, కట్టడానికి గుడ్డ కరువైనా, ఉండటానికి గూడు లేకున్నా, బంగ్లాదేశమునుంచి వచ్చిన కోటిమంది శరణార్థులకు, యీ మూడింటిలో ఏఒక్కదానిని కూడా కరువు చెయ్యలేదు. వారి సంపూర్ణ బాధ్యత మనపై వేసుకొని భరిస్తున్నాము. మనమింత చేసినా, పాక్ ప్రభుత్వం తన నోరుకూరుపోవునట్లు అబద్ధపు ప్రచారాలను చేస్తూనే ఉన్నది. అంతటితో తనివితీరక మనపై యుద్ధానికి కూడా సన్నద్ధమయింది.

అప్పుడు ఎప్పుడో పురాణగాథల్లో రాక్షసులు ఉంటారని మనము విన్నాము. అయితే, నేడు ప్రపంచమంతా, రాక్షసత్వమంటే ఏమిటో పాక్ ప్రభుత్వంలో చూసి తెలుసుకొంటున్నది. పాక్ సైనికులు, ఎన్ని ఘోర కృత్యాలు చేశారో. ఎంతమందిని తునిమి తూటాడినారో లెక్కకందని విషయం. పండి పంటలనిచ్చునట్టి భూములను శ్మశాన భూములుగా మార్చటం పాక్ ప్రభుత్వానికే చెల్లినది.

అప్పుడప్పుడు లోకకంటకులు తయారువుతూ

(10వ పేజీ చూడండి)

ఆంధ్రపత్రిక
వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 24-12-'71

శ్రీ విరోధికృన్నామసం॥ పౌష్యశుద్ధ మాసం శు. సప్తమి

సంపుటము: 65 సంచిక: 18

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31.20
6 మాసముల చందా	15.60
3 మాసముల చందా	7.80

విషయానుక్రమణిక


ఆమెతో సరసాలాడటం మంచి పని కాదు
నిక్సన్
చైనా
సరైన పునాది లేక పోతే
పాక్
ద్వేషం
ప్రసూతి వార్డు
బాంగ్లాదేశ్
బోనులోపడ్డ ఎలుక!
బాంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తాన్ సైన్యం

మత సామరస్యం ఆవశ్యకత

పశ్చిమ పాకిస్తాన్ సైనిక పరిపాలకులు ఏ ఉద్దేశంతో మన పశ్చిమ రాష్ట్ర పట్టణాలపై దాళ్ళు చేశారో కాని దేశమంతటా యుద్ధ వాతావరణం ఏర్పడి పోయింది. మన రాజధాని యుద్ధ రంగానికి చాలా దూరంలో ఉన్నప్పటికి ప్రజల్లో నున్న ఉత్సాహం, యుద్ధ విజయానికి అందరూ ఏదో చేయాలన్న తహతహ ఏమాత్రం తక్కువకాదు.

పాకిస్తాన్ సానుభూతి పరులు!

చిరకాలం నుంచి ఈ నగరంలో మత సామరస్యం, ప్రశాంతత ఉన్నమాట నిజమే కాని, పాకిస్తాన్ పట్ల సానుభూతి కలవారి సంఖ్య కూడా ఈ రాజధానిలో కాస్త ఎక్కువే. దీనికి చరిత్రాత్మకమైన కారణాలు ఉన్నాయి. క్రితం మూడు సంవత్సరాల్లో రాష్ట్ర ఐక్యతా పరిరక్షణ పేర పూర్వపు మంత్రివర్గం మతోన్మాద శక్తులకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. మన ప్రభుత్వం ముందు జాగ్రత్తతో అత్యవసర పరిస్థితి ఏర్పడగానే, కొన్ని అరెస్టులను చేసింది. అరెస్టయిన వారంతా దేశభద్రతకు ప్రమాదకారులని ఇప్పుడే చెప్పడం కష్టం. కాని వారిలో ఎవ్వరికీ బంగ్లాదేశ్ పట్ల సానుభూతి తక్కువ. వారికి కనిపిస్తున్నది ఒక ముస్లిందేశం విచ్ఛిన్న మవుతూ ఉండడం, అందుకు భారత దేశం తోడ్పడడమే కాక, సైనిక చర్యలు కూడా తీసుకుంటూ ఉండడం. ఇది వారికి అంగీకార యోగ్యంగా ఉంటుందనుకోవడం భ్రమ.

పాకిస్తాన్ సమైక్యతకి ప్రార్థనలు!

మార్చి మాసంలో బంగ్లా ప్రజలు షేక్ ముజీబుర్ రహమాన్ నాయకత్వాన స్వపరిపాలనకోసం, తరువాత స్వాతంత్ర్యంకోసం ఆందోళన ప్రారంభించినప్పుడు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమంతో దాన్ని పోల్చి, వారు దేశాన్నుంచి విడిపోతామని కోరడం అనుచితమని చెప్పిన వారు ఇక్కడ పలువురు కనిపించారు. ఐతే బాంగ్లాదేశంవలెనే తెలంగాణా కూడా తన స్వేచ్ఛకోసం పోరాడుతూ ఉంటె తెలంగాణా ప్రజల కోరికను అణచి మానవ హక్కులకు భంగం కలిగించడం జరిగింది కాబట్టి ఈ సమస్యను ఐక్యరాజ్య సమితికి నివేదించాలని భావించిన సంకుచిత మనస్కులు ప్రత్యేక రాష్ట్రాందోళన చేసిన వారిలో కూడా లేక పోలేదు. ఈ మహానగరాన్ని మూసీనది రెండుగా చీల్చుతుంది. ఆ నదికి కుడివైపున నున్న జనాభాలో, చైనా జోక్యం చేసుకొని పాకిస్తాన్ సమైక్యతను కాపాడాలని కోరుకుంటున్నవారు, ప్రార్థనలు చేస్తున్నవారు కనిపించక పోరు. ఇలాంటి స్థితి ఈ నగరంలో ఉంది కనుకనే, క్రితం వారం, రాష్ట్ర రక్షణ సమితి నేర్పాటు చేయడానికని ప్రభుత్వం పిలిచిన పౌర సభలో పాల్గొన్న ప్రముఖుల్లో పలువురు మత సామరస్యాన్ని కాపాడవలసిన అవసరం చాలా ఉందని గట్టిగా చెప్పారు.

[ఈ సంచిక ముద్రణకి వెళ్లే సమయానికి పాకిస్తాన్ మన దేశంతో యుద్ధం ప్రారంభించి పది రోజులయింది.

పాక్ సైనిక పరిపాలకులు దురుద్దేశంతో ఏ లక్ష్యాలని దృష్టిలో పెట్టుకుని మనదేశంపై దురాక్రమణకి దిగారో వాటిని మన రక్షణ బలాలు ఆదిలోనే తుంచివేశాయి. బంగ్లాదేశ్‌లో మన సేనలు విజృంభించి దాదాపు అన్ని ముఖ్యపట్టణాలని పాక్ సైనికుల పైశాచిక హస్తాలనించి విముక్తిని కలిగించాయి. ఇక ఢాకాని మన సాయుధబలాలు విముక్తం చేయడానికి ఎంతోకాలం పట్టదు. మన సైన్యం దెబ్బకి తట్టుకోలేక పాక్ సైనికులు భయభీతితో తమ స్థావరాలని, వేల టన్నుల ముందుగుండు సామగ్రిని, అసంఖ్యాకమైన ఆయుధాలని వదిలిపెట్టి వెనుదిరిగి చూడకుండా పారిపోతున్నారు. అంతేకాకుండా కొన్ని వేలమంది పాక్ సైనికులని ఖైదీలుగా పట్టుకోడం కూడా జరిగింది.

ఈ పదిరోజుల యుద్ధంలో మన సాయుధ బలాలు నేలమీద, నింగిపై, నీటిమీద అత్యంత నిపుణతతో మెరుపు దాడులు జరిపి ముఖ్యమైన పాక్‌సైనిక స్థావరాలన్నిటిమీద చావుదెబ్బకొట్టాయి. శత్రువిమానాలని, టాంకులని, యుద్ధనౌకలని, జలాంతర్గాములని, తుపాకి పడవలని చాలావరకూ నాశనం చేశాయి.

అన్ని రంగాలలో మన వీరజవాన్‌లు పరాక్రమంతో విజృంభించి పైచేయిగా ఉన్నారు. విజయం మనదే అనటంలో సందేహం ఏమాత్రం లేదు. —సం.]

శతాబ్ది కృషి !

“శతాబ్ది” అనేది కలకత్తాలో ఒక నాటక సంఘం. దీని స్థాపకుడు శ్రీ బాదల్ సర్కార్. నిజానికి “శతాబ్ది”కి శ్రీ సర్కార్ ఆత్మలాంటి వారు. నాటక రచనలో, ప్రదర్శనంలో కొత్త పోకడలను ప్రవేశ పెట్టాలని కొంగ్రొత్త ప్రయోగాలుచేసి ఆధునిక భారత నాటకరంగాన్ని పునరుజ్జీవింప చేయాలని “శతాబ్ది” కృషి చేస్తున్నది. బాదల్ సర్కార్ ఆశయం కూడా అదే. ఈ కోరిక గాఢంగా ఉండడం వల్లనే సర్కార్ తన ఇంజినీరింగ్ వృత్తిని, ఉద్యోగాన్ని వదిలేసి నాటకరంగాన్ని తన జీవనంగా వరించాడు. ఆయన నాటకాలు వ్రాస్తాడు. పాత్రలు ధరిస్తాడు. నిర్మాణం, దర్శకత్వం కూడా వహిస్తాడు. అతని నాటకాల్లో అఖిల భారత ఖ్యాతిని పొందింది ‘ఎబాంగ్ ఇంద్రజిత్’ “ఎబాంగ్” అంటే మరియు అని. ఈ “మరియు ఇంద్రజిత్” హిందీలో కూడా అనువాద మైంది. కొన్ని ప్రఖ్యాత నాటక సంఘాలు ఢిల్లీ, బొంబాయి, పూనా నగరాలో దీన్ని ప్రదర్శించాయి. బాక్సాఫీసు దృష్ట్యా కూడా అది విజయవంతమైన నాటకంగా చలామణి అవుతున్నది. జాతీయ సంగీత నాటక అకాడమీ బాదల్ ప్రతిభను గుర్తించి ఆయన్ను “జవహర్లాల్ నెహ్రూ ఫెలో”గా నియమించింది.

విదేశీ ప్రభావం

మాస్కో, ఇతర తూర్పు యూరప్పు రాజధానుల్లో, బాదల్ చాలా కాలం గడిపి అక్కడ నాటక రంగం టెక్నిక్కులను బాగా అధ్యయనం చేశారు. వాటి ప్రభావం తన ఆలోచన పైన ప్రక్రియల పైన చాలా ఉందని బాదల్ అంగీకరించాడు. ఆధునిక నాటకరంగం, ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో విశృంఖల విహారం చేస్తున్నది. ఐతే కొత్త ప్రయోగాలు చేయడమంటే “స్టంట్” చేసి ప్రేక్షకులను మోసం చేయడం కాదని బాదల్ అభిప్రాయం. మరి మీ అభిప్రాయా లేమిటని ప్రశ్నిస్తే ఆయన చెప్పినది ఇది: ఆధునిక నాటక రంగం “వాస్తవికతను” కొంచం విడనాడాలి. సినిమా, టెలివిజన్ కి మించి ఎవరూ వాస్తవ భావాన్ని కలిగించ లేరు. ఆ సౌకర్యం రంగస్థలానికి

లేదు. ఐతే రంగస్థలానికి ఒక గొప్ప సౌకర్యం, ప్రయోజనం, ప్రేక్షకులు ప్రత్యక్షంగా ఉండడం. సంప్రదాయ సిద్ధమైన నాటకాల్లో ప్రేక్షకులు కేవలం చూపరులుగాను శ్రోతలుగాను ఉండి పోతారు. రంగస్థలంపైన జరుగుతున్న దానితో వారికేమీ సంబంధ ముండదు. అలాగే పాత్ర ధారులు కూడా ఎదురుగా ప్రేక్షకులు ఉన్నా తాము వేరుగా భావించి, అలాంటి భ్రమతో తమ పాత్రలను పోషిస్తూ పోతారు. ఈ "ఏలియ నేషన్" అంతరించాలి. ప్రేక్షకులు, పాత్రధారులు వేర్వేరుగా కాక నాటకంలో సమాన భాగస్వాములుగా భావించుకునేట్లు ప్రదర్శన జరగాలి. "స్టేజి ఫ్లెక్సిబుల్‌గా ఉంటే ఈ విధమైన ప్రదర్శనం సుకర మవుతుంది. కాకపోయినా పాత్ర ధారులు తెరవెనుక నుంచో, స్టేజి వెనుకనుంచో ప్రవేశించడం లేక స్టేజి నుంచి విరమించడం చేసే బదులు, వారు నేరుగా ప్రేక్షకుల్లోకే వెళ్ళిపోవచ్చును. అక్కడి నుంచే రంగస్థలం ప్రవేశించ వచ్చును. బాదల్ ప్రదర్శించిన "సగినా మహతో" ఇలాంటి నాటకమే. ఇందలి పాత్రలకు మేకప్ కూడా ఎక్కువగా ఉండదు.

భాషా పరిచయం లేక పోయినా పర్వాలేదు

సంప్రదాయ సిద్ధ నాటకాల్లో సన్నివేశాలు వేర్వేరుగా ఉంటాయి! క్లైమాక్స్ ఉంటుంది. ఇది లేకపోవడం బాదల్ నాటకాల విశేషం. భాషా పరిచయం లేకపోతే చాలా నాటకాలను ప్రేక్షకులు చూసి ఆనందించిన అనుభూతిని పొందలేరు. ఈ భాషాంతరాయాన్ని అధిగమించాలని బాదల్ ప్రయత్నం. ఆయన నాటకాలను చూస్తే ఈ ప్రయోగంలో బాదల్ చాలావరకు కృతకృత్యులవుతున్నట్లే ద్యోతక మవుతుంది. ఆయన బెంగాలీలో వ్రాస్తారు. ప్రదర్శనం కూడా ఆ భాషలోనే, ఐనా సాధారణ ప్రేక్షకుడికి ఇబ్బంది ఉండదు. నాటకంలోని సందేశం అందుకో గలుగుతాడు. ఇందుకు ఆయన ఎంపిక చేసే కథా వస్తువు ప్రధాన కారణం కావచ్చును. ఐనా "సగినా మహతో", "బల్లవపురర్ రూపకథ", "శేష్ నయి" చూసిన తరువాత బెంగాలీ భాష తెలియక పోవడం పెద్ద అసౌకర్యమనిపించదు.

రాజధానిలో బెంగాలీ సంస్కృతి సంస్థ

శిల్పి సంసద్ ఇటీవలనే రాజధానిలో వెలిసిన బెంగాలీల సాంస్కృతిక సంస్థ. ఈ శిల్పి సంసద్ పిలుపుపై బాదల్ సర్కార్, ఆయన శతాబ్ది నాటక బృందం స్థానిక రవీంద్ర భారతిలో పై మూడు నాటకాలను ప్రదర్శించారు. యుద్ధ వాతావరణమే లేకపోతే ఈ నాటకాలు ఇంకా హెచ్చు ప్రేక్షకులను, రసజ్ఞులను ఆకర్షించి ఉండేవి.

ఈ విలేఖరితో శ్రీ బాదల్ మాట్లాడుతూ, తన ఆశయాలు ఇంకా ప్రయోగాలుగానే ఉన్నాయనీ, నాటికి సంపూర్ణత్వం, స్థిరత్వం ఇంకా ఏర్పడలేదని చెప్పారు. కాని ఆయన నాటక ప్రదర్శనా పద్ధతులు రంగస్థలాన్ని ప్రజలకు ఇంకా సన్నిహితం చేస్తాయనడంలో సందేహం లేదు.

—వి. నాగేశ్వరరావు

దీపావళి కథల బ్యాలట్ పోటీ ఫలితాలు

దీపావళి కథల బ్యాలట్ పోటీలో మొదటి మూడు బహుమతులు పొందిన వ్యాసాలని ఈ కింద వేస్తున్నాము.

ఆంధ్రసచిత్ర వార పత్రిక పాఠకులు ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా కృతజ్ఞతాభివందనలు. పాఠకుల బ్యాలట్‌లో ఆరు కథలనీ ఎన్నుకున్న వరుస ప్రకారం వాటి పేర్లని కూడా ఈ పేజీలలో వేస్తున్నాము. రచయితలందరికీ మా శుభాభినందనలు. బహుమతి మొత్తాలు అందరికీ పంపుతున్నాము. —సం॥

మొదటి బహుమతి రు. 250 పొందిన వ్యాసం

ఉత్తమ కథలుగా ఎన్నికయిన ఆరు కథలూ బాగున్నాయి. అయితే వీటిలో వరుసగా ఏవి ఉత్తమమైనవో నిర్ణయించవలసి వున్నది. ముఖ్యంగా మూడు విషయాలను దృష్టిలో వుంచుకుని, ఫలానా అని నిర్ణయించటం జరగాలని నా ఉద్దేశం. అవి మొదటిది కథా వస్తువులోని క్రొత్తదనం, రెండు కథ చెప్పే విధానములో వున్నటువంటి నేర్పు. మూడవది కథకు ప్రాణమైన కొసమెరుపు.

ఎదురీత : మారుతున్న కాలంతో పాటు మనుషులందరూ మారటం లోకసహజం. మార్పు సహించని మనుజుల మనుగడ కాలప్రవాహానికి ఎదురీతే అవుతుంది. ఆ ఎదురీతలో అలసిపోయి విసిగిపోయిన మనిషి, చివరకు ఆ ప్రవాహం చూపించిన యేదిక్కుకయినా కొట్టుకుపోతాడు. ఇది జీవనసత్యం. ఈ కథలోని కొన్నిపాత్రలు, మన నిత్యజీవితంలో అక్కడక్కడ అప్పుడప్పుడూ కనుపిస్తూనే వుంటాయి. కథా వస్తువులో నూటికి నూరుపాళ్లు నూతనత్వముంది. సహజత్వమూ వుంది. ప్రతిచిన్న సంఘటనకు అనుగుణంగా, మనసులోని భావాలెలా మార్పు చెందుతాయో వివరించే తీరు చక్కగా వుంది. చెప్పదలచుకున్న అంశమూ బాగుంది. చెప్పేవిధానమూ బాగుంది.

వానకురిస్తే: వానకురిస్తే, వొక్కసారి వాన కురుస్తే యెంత బాగుంటుందోనని ... కున్నాడు. కొడుకూ అను ... ట్టును నమ్ముకున్న రైతు కుటుంబాలలో యిలాగే ప్రతి తరంలోనూ ప్రతిరైతు అనుకుంటాడు. ఆశలూ అప్పులూ పెంచుకుంటూ వుంటాడు. వానకురుస్తే అప్పులు తీరతాయి. పెంచుకున్న ఆశలు కొద్దిగానయినా తీరతాయి. అందువలననే రైతు కళ్లు ఆకాశంవంకే చూస్తూ వుంటాయి. ఇది నగ్నసత్యం కాస్తోకూస్తో అనుభవమున్న ప్రతివ్యక్తికీ ఈ కథలోని బరువెంతో తెలుస్తుంది. కథలో మలుపులేకపోయినా, కేవలం వొక చిన్న అతి సహజమైన విషయంపై కథనం అల్లిననేర్పు ప్రశంసనీయం. ఒక మధ్యతరగతి రైతుయొక్క హృదయవేదన యిందలి కథా వస్తువు.

మనోవ్యాధికి మందు : చేసినచెయ్యి యెప్పుడూ వూరికే వుండదు. ప్రేమించే హృదయానికి ఆప్యాయతను అనురాగాన్ని తనలోనే దాచుకోవాలంటే అలవికాని పని. తనవాళ్లనే సంకుచితత్వంలో ప్రాకులాడిన భాగ్యమ్మకు, వాళ్లనుంచి తనకు కావలసినదేమిటో లభ్యంకాలేదు. మరి కొంచెం విశాలంగా ఆలోచించినమీదట ఆమె మనసు తేలికైనది. వయసుమీరిన ఒకస్త్రీ (మాతృ) మూర్తియొక్క మానసిక ప్రవృత్తినే ప్రధానంగా తీసుకుని దానిచుట్టూ అల్లినటువంటి కథయిది. ఆరాటపడే అనురాగ హృదయ చిత్రీకరణ రమణీయంగా వుంది. కథావస్తువు సహజత్వంతో నిండివుంది.

పాలు : తెల్లనివన్నీ పాలుకాదు, నల్లనివన్నీ నీళ్లుకాదు అనే నానుడి నాధారం చేసుకుని వ్రాసిన కథ. కనుపించే మంచితనం అడుగున, వూహించలేని కల్మషం దాగివుండవచ్చు. ప్రస్తుత సమాజం లోని ఒక రకమైన పెద్ద మనుషులకు ప్రతినిధి కృష్ణమూర్తి. ఇతివృత్తం వాస్తవానికి అతి దగ్గఱలోవుంది. కథా కథనంలో సన్నివేశాల రూపకల్పన చక్కగా వుంది. వైవిధ్యమైన రెండు తరహాల కృష్ణమూర్తి పాత్ర పోషణ కొనియాడదగినదే. శైలి సరళంగానూ సాఫీగానూ సాగిపోయింది.

అమ్మా ఆకలేస్తుందే: భోజనం విషయంలో భార్య భర్తకు తల్లివలె వుండాలని పెద్దలమాట. తల్లి తరువాత తల్లివలే ఆదరణ, ఔదార్యమూ కురిపించి. కావలసింది ప్రేమగా చేసిపెట్టే కాంతారత్నం భార్యగా రావాలని, పెళ్లీడు వచ్చిన ప్రతి మగవాడు కలలుకంటూ వుంటాడు. కాబోయే భార్య తద్భిన్నంగా వుందని తెలిసినప్పుడు ఆమెనే వదులుకుంటాడు గాని తన కలలనుమాత్రం వదులుకోలేడు. రచయిత, అతి సహజమైన యీ భావాన్నే కథగా రూపొందించారు. అమ్మలోని అమృతాన్ని అందంగా వెలికితీసి పాఠకులకు రుచి చూపించారు.

మాయ మనసులు: ఆమె వ్యభిచారిణి కాదు. కాని మనసున్న మగువ. అతడి కోసమే ఆమె అన్నదారుల్తో చేసే ప్రయాణం సాగుతుంది. మొదట్లో చెడుగా అర్థంచేసుకుని జీర్ణించుకోలేకపోయిన అతడు, తను మరచిపోయినదేమిటో చివరకయినా తెలుసుకోగలిగాడు. ఆమె అనిన చివరి మాటలు: 'నిన్న యెవరోవచ్చి తిరిగి వెళ్లారు వారిని యింకా యీరోజు రాదలచుకున్న వారినికూడా తీసుకురమ్మని చెప్పగలరా' ఆ మాటల్లో యెన్నెన్ని అర్థాలు వున్నాయో వెతుక్కోవటం పాఠకుడికే వదిలివేయటం, గమనించదగినది. క్రొత్తదనమంటూ లేకపోయినా, రచనా విధానంలో కొత్తదనం కనుపిస్తుంది. కథలోని చివరి మలుపు ఆసక్తిదాయకంగా వుంది.

— కతారి రాఘవరావు

2వ బహుమతి రు. 200 పొందిన వ్యాసం

మనోవ్యాధికి మందు : తనవాళ్లు ఎదుటివాళ్లు అనే సంకుచితత్వం వదలి విశాలంగా ఆలోచిస్తే భాగ్యమ్మలా ఎవరి బ్రతుకూ నిష్ప్రయోజనంగాదు. తమని ఎవరూ ఆదరించడం లేదనేబాధ ఉండదు. దీనజన సేవలో తమ జీవితాలకు అర్థమూ పరమార్థమూ గోచరిస్తాయి.

మాయ మనసులు : ప్రపంచంలో మంచీ చెడూ రెండూ ఉన్నాయి. మంచినే చూడగలిగితే ఎలా ? చెడునుగూడ చూసి భరించడం నేర్చుకోవాలి. చెడును అర్థం చేసికొని జీర్ణించుకోడం సులభం కాకపోవచ్చు, అర్థంచేసికొంటే మాత్రం శ్రీహరికిలా కనపడేది మంచిదారి ఒక్కటే!

పాలు : బొమ్మాబొరుసూలా మంచీ చెడులను తనలో ఇమిడ్చికొన్న పయోముఖ విషకుంభం, కృష్ణమూర్తి. ఇంత మంచి మనిషిలో ఇంతటి చెడు ఎలా ఉందాలని ఆశ్చర్యపోవడం వెంకుబాబులాటి సామాన్యులకు సహజమే! తెల్లనివన్నీ పాలు నల్లనివన్నీ నీళ్లూ కానేకావు మరి!

అమ్మా ఆకలేస్తుందే! : లోకంలో ఉన్నవాళ్లంతా ఆదరణ సౌహార్ద్యం కోసం వెదుకుతారు సహృదయత లోపించిన వారిలో అవి మృగ్యమౌతాయి. సహచరులను అందునా జీవితభాగస్వామిని ఎన్నుకొనేప్పుడు మానవత్వం ఉన్నవారిని ఎంచుకోడం ఎంతేనా అవసరం.

ఎదురీత : ప్రవహించే నీటిలో పడవ లాంటిది కాలప్రవాహంలో మానవ జీవితం. ప్రవాహం వాలులో వెళ్తే సులువుగా పయనిస్తారు. ఎదురీది వ్యర్థ ప్రయత్నం చేస్తే ఆయాసపడి నవ్వులపాలుగా మారుతారు. వారివల్ల సమాజానికి బాధే.

వానకురుస్తే : మానవుడు ఆశాజీవి. ఆ ఆశాజ్యోతియే తరతరాలుగా మానవులను ముందుకు నడిపిస్తోంది. ఆశాజీవులైన మానవులకు ప్రతినిధి పాపయ్య.

—తిప్పావఝల వెంకట్రామయ్య

స్థానం	కథ	రచయిత	బహుమతి
మొదటిది	పాలు	ఆదివిష్ణు	రు. 500
రెండవది	మనోవ్యాధికి మందు	తాతినేని వేంకట నరసింహారావు	రు. 450
మూడవది	అమ్మా ఆకలేస్తోందే	అవసరాల రామకృష్ణారావు	రు. 400
నాలుగవది	ఎదురీత	కె. వి. ఎస్. శర్మ	రు. 350
అయిదవది	వానకురుస్తే	కేతు విశ్వనాథరెడ్డి	రు. 300
ఆరవది	మాయమనసులు	మేఘశ్యామ్	రు. 250

మూడవ బహుమతి రు. 150 పొందిన వ్యాసం

✸ ఉత్తమమని నే నెన్నిన వరుసలో మొదటికథ **'అమ్మా ఆకలేస్తోందే'**: అందం, ఆస్తి ఉండి మెడిసిన్ చదువుతున్న సరోజ కథ ఇది. రోగి అంటే డాక్టరు కుండవలసిన జాలి, సానుభూతి, ఈ వైద్యవిద్యార్థినిలో లేవు సరికదా, క్షుధార్తునకు—అందులోనూ తన్ను చూడ వచ్చిన మేనమామకు— ఇంత ముద్దగా అన్నం పడేద్దామన్న మానవత్వమూ, ఔదార్యమూకూడా ఈ స్త్రీ యందు లోపించాయి. ఆమెను గూర్చి మధుర స్వప్నాలుకని, చూచిపోదామని వచ్చిన ఆమె వరుడు, 'ఈసరోజ సౌరభంలేని రోజా' అని తెలిసి విముఖుడై, ఆమెను చూడకుండానే మరలిపోతాడు. కథ అనుకోని విధంగా ముగుస్తుంది. చక్కని శిల్పం ప్రదర్శింపబడి, ఉత్తమ కథానికకు ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్న కథ ఇది.

రెండవకథ **'పాలు'** : ఒకే వ్యక్తిలో పరస్పర విరుద్ధములైన రెండు ప్రకృతులను చిత్రించిన కథ ఇది. కృష్ణమూర్తి తన జన్మదినంనాడు పగలు దైవభక్తుడుగా సతిని ప్రేమించిన పతిగా, బిడ్డలయెడ అమిత వాత్సల్యంగల తండ్రిగా, దానశీలిగా, దర్శనమిస్తాడు. అతడే ఆరాత్రి త్రాగుబోతుగా వ్యభిచారిగా, రాక్షసుడుగా మారి కనబడుతాడు ఐనా అతనిలో చెడుకన్న మంచియే ఎక్కువ అన్న సూచనతో కథ ముగుస్తుంది. చదవడం పూర్తి అయాక పాఠకులను ఆలోచనలోపెట్టే కథ ఇది.

మూడవ కథ మాయమనసులు : ఇందులోని నాయిక పరిస్థితుల ప్రాబల్యం వల్ల వ్యభిచారవృత్తికి దిగినయువతి. ఆమె అభిమానించిన యువకుడు, ఆమె వెలయాలన్న భావంతోనే దరిజేర వచ్చినప్పుడు, అతడు తనమూలాన పతితుడు కారాదన్న సద్బుద్ధితో ఆమె అతన్ని బయటికి పంపేస్తుంది. అతడామెను తన భార్యగా స్వీకరింప నిశ్చయించు కున్నప్పుడు కూడా ఆ అవకాశాన్ని దిక్కరించుకోవాలన్న ఆతురతకు బదులు 'నిదానించమ'నే సలహా ఇస్తుంది. ఈ పతితలంటే పాఠకులకు సానుభూతియే కాని జుగుప్స కలుగదు.

నాల్గవకథ **'ఎదురీత'** : కాలంతోవచ్చే మార్పులను స్వీకరించక కొందరు కాల ప్రవాహానికి ఎదురీదబోయి భంగపడ్డ 'విధికి బానిసలం' అనుకుంటూ విస్తుపోతూ వెంట

బొలెట్ పోటీ ఫలితాలు

తాడు. వారి అవివేకంవల్ల వచ్చే దుష్ఫలితాలు వారితో ఆగక వారి సంతానాన్ని కూడా బాధిస్తాయి... ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ కథ సాగుతుంది. ఈకథలో ఒక నవలకు సరిపడ్డ ఇతివృత్తం ఇమిడి ఉంది.

ఐదవకథ 'మనోవ్యాధికి మందు': ఈకథలో పేర్కొనబడిన 'మనోవ్యాధి' 'తనవాళ్ళు' అన్న సంకుచిత భావమూ, ఆ 'తనవాళ్ళు' తనను అలక్ష్యం చేశారన్న దిగులూను. సంకుచితత్వాన్ని వదలి, మన ప్రేమను అన్యులపైకి ప్రసరింప జేయడమే ఈ 'వ్యాధికి తగిన' 'మందు'... విషయాన్ని సూటిగా చెప్పినకథ ఇది.

ఆరవ కథ 'వానకురుస్తే': 'వానలు కురుస్తాయి; పంటలొంచి తీర్చెయ్యవచ్చు' అనుకుంటూ అప్పులుచేస్తాడు రైతు. అవి తీరకుండానే చనిపోతాడు. అతని కొడుకూ అదే పద్ధతిలో ఆలోచిస్తాడు. తరం తరువాత తరం ఒకే గాడిలో నడుస్తున్నది. 'వాన కురుస్తుంద'న్న ఆశపోదు. కర్షకుని మనస్తత్వాన్ని చక్కగా చిత్రించిన కథ.

— పోలంకి కళ్యాణి

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

ఉండడం, ప్రజలను బాధించు మండడం, ఇప్పటి విషయంకాదు. అనాదిగా వస్తున్న ఆచారమే. అయితే లోకకంటకులు తప్పకుండా నాశనమొందుతారన్నది మనకూ, అందరికీ తెలిసిన విషయమే! ఆ లోకకంటకులు మితిమీరి, ప్రతివారి మీదా దౌర్జన్యము చేస్తూ, వాళ్ళను కబ్బుకోవడానికి వాళ్ళే త్రాళ్ళు తెచ్చుకొంటుంటారు.

బంగ్లాదేశముపై యువ ము భారత దేశముపై యుద్ధముగా పరిణమించింది అన్నారు మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి. ఈ సమయంలో మన ప్రధాని చెప్పినట్లు మనమంతా రానున్న ఎట్టి అశాంతి పరిస్థితులనైనా ఎదుర్కోవటానికి సంసిద్ధులమయి ఉండాలి. మనమంతా ఐకమత్యముతో ఉండి రానున్న ప్రమాదాన్ని పారద్రోలుదాము. మన భారతీయ పౌరులు తీరులు అని నిరూపించుకోవాలి. మన దేశ రక్షణకై ఎలాంటి త్యాగానికయినా మనమంతా తయారుగా ఉండాలి. మనపై దాడి చేస్తున్న శత్రువు అను పద్దతిచేయునరకు మనకు విశ్రాంతి ఉండబోదు.

మోహనపురామచంద్రరాజు మోహనపు (శ్రీనివాసరాజు యూత్సారు)


కాలరమణీయతను
స్వాధీన
పరచుకోండి
దావణగేరె
'పెరీన్' కాటన్స్, వాయిల్స్
మరియు కేంబ్రిక్స్‌లతో
ది దావణగేరె కాటన్ మిల్స్ లిమిటెడ్ . సాంప్రదాయముగా సమకాలిక సౌందర్యమును సమకూర్చును'

ఒక వారం విపరీతం ఫాలొక్కుడు

మాతృభక్తి!

ఢిల్లీ ఆర్. కె. పురంలో వో 15 ఏళ్ళ కుర్రాడు తనకు చాలా అర్జంటుగా డబ్బు కావాలని తన తల్లికి తెలియజేశాడట. దానికామె సుముఖంగా సమాధానమివ్వకపోయేసరికి అతను ఆ తల్లిని తాళ్ళతో కట్టేసి వీళ్ళగదిలో పడేసి, చేతికందిన ఏడొందల రూపాయల రొఖ్ఖం తీసుకొని, పోతూపోతూ తన తల్లి వంటి మీద నగలు కూడా ఒలుచుకు చెక్కాపోయాడట. ఈ మాతృభక్తిపరాయణుని తండ్రి సి.బి.అరోరా రాత్రి యింటికి వచ్చి తన భార్యకట్లు విప్పదీసి, జరిగినది విని విచారించాడట.

పాత ఢిల్లీ త్రోక్రివాలన్‌కు చెందిన చంద్ర అనే ఆమె ఒళ్ళంతా కాలి, ప్రమాదస్థితిలో ఆసుపత్రిలో చేర్చబడిందట. ఆమె తండ్రి హ్యాప్‌లాల్ యీ విషయం (3వ తేదీన) పోలీసులకు చెప్తూ, తనకూతు




రుకు వివాహమై అయిదేళ్ళయ్యిందని, భర్త ఆమెను ఎన్నడూ సరిగా చూడలేదని, ఆమెను అంతం చేయడానికిది అతని ఎత్తుగడేనని తన దృఢవిశ్వాసమని ఫిర్యాదు చేశాడట.

భర్తని హత్యచేసిన భార్య!

ఢిల్లీ (టౌన్) జమునా కాలనీకి చెందిన శాంతి దేవి అనే ఆవిడ తనభర్త షోరీలాల్‌ను నవంబరు 26వ తేదీ తెల్లవారుఝామున తహాల్ని తహాల్నిగా ంపేసిందట. వీరిద్దరికి పది సంవత్సరాల వాహమయిందట. శాంతిదేవికి మొదటి 13 ఏళ్ళ, 10 ఏళ్ళ కూతుళ్ళున్నారట. వో భర్త షోరీలాల్ తన 13 ఏళ్ళ అస్తమానూ బాధికాలాడేవాడట ...కి శాంతిదేవి అడ్డొచ్చి రభస చేస్తున్నా ఆయన ...పించుకునేవాడు కాదట. సంఘటన నాటిరాత్రి షోరీలాల్ ఆపిల్లను బలాత్కరించ బోయేసరికి శాంతిదేవి అడ్డొచ్చిందట. కోపంతో ఆయన ...తీశాడట. అయినప్పటికి ఆమె అతన్ని క్రింద పడదోసి, చేతిలో కత్తి లాక్కున్నదట. ఆ ...లాటలో ఆమె చేయి తెగిందటకూడాను. కత్తి చేజిక్కించుకున్నా, ఆవిడ భర్తనేమీ చేయలేదట. రాత్రి అంతా పడుకున్నాక, తెల తెలవారుతుండగా లేచివెళ్ళి, కత్తితో తన భర్త గుండెల మీదగబగబ శక్తివంచన లేకుండా పొడిచిందట. పొలికేకలుపెట్టి రక్తపు మడుగులో షోరీలాల్ విలవిలా తన్నుకుని చనిపోయాడట.

నిరసనవ్రతం–విచిత్రవివాహం!

బెంగళూరు కాంగ్రెసు ఆఫీసు ముందు నిరసన వ్రతం చేస్తున్న వారి ముందో విచిత్ర వివాహం జరిగిందట. శ్రీధర్ అనే వో మళయాళీ యువకుడు శాంతి అనే వో హరిజన వితంతువును కరతాళ ధ్వనుల మధ్య వివాహం చేసుకున్నాడట. ఈ వివాహానికి పూజా, పునస్కారమూ, మంత్ర, తంత్రమూ, పురోహితుడూ, వంటలూ, పిండివంటలూ వంటి వివాహ సాంప్రదాయ విషయాలేవీ హాజరు కాలేదట. చివరికి అక్కడ వివాహం చూడవచ్చిన వారి నోరు తీపి పరచడానికి చిన్న బెల్లం ముక్కలు కూడా పంచలేదట. వధూవరులు మాలలు మార్చుకున్నాక వరుడు వధువు మెడలో తాళికట్టాడట — డట్నాల్ మిలాప్.




ఆహ్వానంలోని అంతరార్థం!

ఢిల్లీ కమలా మార్కెట్టు ప్రాంతం జి.బి.రోడ్డులో వున్న వో వేశ్యాలయంలోంచి ముగ్గురాడువారు 28వ తేదీ (ఆదివారం—నవంబరు) రాత్రి కామాంతులవాసై ఆ దారిన పోయే వో పాంథుణ్ణి వ్యభిచారానికి ఆహ్వానించారట. ఈ ఆహ్వాన విషయం గ్రహించిన పోలీసు ఆ విషయాన్ని నేరంగా పరిగణించి ఆ ముగ్గుర్ స్త్రీలనూ నిర్బంధంలోకి తీసుకున్నారట—నాచురల్.

అపాయకరమైనవి అందుబాటులో ఉంటే ప్రమాదం!


షహదాదాకు చెందిన బన్వారీదాస్ అనే ఆయన భార్య బట్టలకు రంగు వెయడానికి ఒక రకం ద్రావకం తెచ్చి వో చోట పెట్టిందట. ఆమె కొడుకు ఏడ



నెలల మనోజకుమార్ పాక్కుంటూ వచ్చి ఆ ద్రావకం త్రాగేసి, కెవ్వునకేక వేసి పడిపోయాడట. ఆస్పత్రిలో చేర్చేలోగానే ఆ పసికందు చనిపోయాడట. ప్రమాదకరమైన వస్తువులను, పదార్థాలను పిల్లకందుబాటులో పెట్టకూడదని పత్రికలే అన్నారా పెద్దలు!

పిల్లలపై విరుచుకుపడ్డ గోడ

ఆరణికి చెందిన సేవూరు అనే వూరిలో వో పాడుబడిన ఇంటిలో 9 ఏళ్ళ సదాశివం, 8 ఏళ్ళ మురుగన్, 5 ఏళ్ళ విజయన్ ఆడుకుంటూండగా ఇంటి గోడ విరిగి వారిమీద పడ్డదట. సదాశివం చనిపోయాడు. ...గాయిద్దరూ తీవ్ర ప్రమాద స్థితిలో వున్నారని పోలీసు తెలియజేసింది.


CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO. LTD.
HYDERABAD
38
పైసలకు
10
విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
అచ్చమైన మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం అనుభవించండి.
చార్మినార్ సిగరెట్టు రుచియే ఇండియాలో
అది విశేషంగా అమ్ముటకు కారణం.
వజీర్ సుల్తాన్ తయారీ!
CMVS-41-203 TEL

1972లో మీ రాశిఫలం

తుల

ప్రతి సంవత్సరం సెప్టెంబరు 23 వ తేదీ నుంచి అక్టోబరు 22 వ తేదీ వరకు సాయన సూర్యుడు తులారాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించిన వారు తులారాశియందు జన్మించినవారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతోకాని నక్షత్రంతోకాని దీనికి నిమిత్తంలేదు.

1, 4, 10, 13, 19, 22, ?8 తేదీల్లో జన్మించినవారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు కొంచెం శ్రమ మీద కృతార్థులు కాగలరు.

జనవరి :

ఈ నెలలో మీ కార్యక్రమాల్లో శ్రమ కలిగినా దానికి తగిన ఫలితం లభిస్తుంది. వృత్తిలో మీ పరిస్థితి బాగా ఉంటుంది. వ్యాపారం భారీయెత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడి రాగలదు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. కొంతమంది వ్యక్తులు మంచి మాటలతోనే మిమ్మల్ని పెడదారులను పట్టించడానికి ప్రయత్నిస్తారు. దైవకార్యాలు నెరవేరతాయి.

ఫిబ్రవరి .

వృత్తి వ్యాపారాల్లో యిదివరకు ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తి చేయగలరు. ఆర్థిక వ్యవహారాల్లో యితరులనిమిత్తం శ్రమకు గురి కాగలరు. పోటీవారితో గౌరవం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అకారణంగా మీరు కొన్ని అపోహలకు గురి కావచ్చును.

మార్చి

ఏ వ్యవహారంలోనైనా చేజిక్కిన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మంచిగా ప్రవర్తిస్తూనే మిమ్మల్ని మోసం చేయవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఉద్యోగంలో శ్రమకు గురి కాగలరు. కోర్టు వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్త గలవు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

ఏప్రిల్

వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. [illegible] మార్పులు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

మే .

ఈ నెలలో మీరు శ్రమపడినా, ఫలితం దక్కని పరిస్థితి యేర్పడు తుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు మాత్రం కొంచెం బాగుంటాయి. ఉద్యోగంలో అనుకోని శ్రమకు గురి కాగలరు. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

జూన్

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సలహాలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. భారీయెత్తున చేసే వ్యాపారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

జూలై

వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సు కొంటారు. మీకు మున్ముందు ఉపయోగించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు.

ఆగస్టు

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన విషయాలను తెల్సు కొంటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. విలాస వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

సెప్టెంబరు

కొన్ని వ్యవహారాల్లో మీరు వెనుకకు తగ్గడమే మంచిది కాగలదు. వృత్తిలో అనవసరమైన శ్రమ కలుగు తుంది. అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగ వ్యాపారాల్లో కొంతమంది వ్యక్తులు మీ మీద నిందాప్రచారం చేయువచ్చును. కుటుంబ కార్యక్రమాలలో మార్పులు వస్తాయి.

అక్టోబరు :

వృత్తి వ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు క్రమంగా తొలగి పోతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

నవంబరు

ఈ నెలలో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభించ గలవు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో కొంచెం శ్రమ కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కుటుంబ కార్యక్రమాలు బాగుంటాయి.

డిసెంబరు :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో అనుకూల వార్తలను వింటారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలించ గలవు. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు ఆరోగ్యం బాగుంటుంది. మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం.

వృశ్చికం

ప్రతి సంవత్సరం అక్టోబరు 23 వ తేదీనుంచి నవంబరు 21 వ తేదీవరకు సాయన సూర్యుడు వృశ్చికరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించినవారు వృశ్చికరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడు తున్నారు. దీనికి జనన సమయంతోకాని నక్షత్రంతోకాని నిమిత్తం లేదు.

1, 4, 10, 13, 19, 22, 28, 31 తేదీల్లో జన్మించినవారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

జనవరి

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రుల వ్యవహారాల్లో పోక్యం చేసికోవడం వలన శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు లభిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది



పిల్లలారా!
మీ కొరకే సృష్టించాను
యీ మిఠాయి లోకం!
న్యూట్రిన్ ఆరెంజ్ క్యాండీ
న్యూట్రిన్
ఈ తియ్యని కథల సారం ...
నా న్యూట్రిన్ మిఠాయి లోకం.
ఇవేకాక, తీయ తీయని
రంగు రంగుల నోరూరించే
మరెన్నో రకాలు అన్నీ మీకోసం.
ఆరగించి, ఆనందించండి
న్యూట్రిన్
nutrine ఒక్కొక్క మిఠాయి యందు ఫలరస పూరిత విందు!
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు (ఆం.ప్ర.)

రాశిఫలం

ఫిబ్రవరి

ఈ నెలలో మీ కార్యక్రమాలు శ్రమమీద నెరవేరతాయి. వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. కొన్ని వ్యవహారాల్లో చేజిక్కిన అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు.

మార్చి

ప్రతి వ్యవహారంలోను మీకు యేదో ఒక సందేహం కలుగుతుండడంవలన సాహసించి యే పనీ చేయలేరు కాని ప్రయత్నించిన ప్రతిపనీ నెరవేర గలదు. మీకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సు కొంటారు.

ఏప్రిల్

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు అనుకోని మార్పులు వస్తాయి. ప్రతి వ్యవహారంలోను ముందు జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో యెదుటివారిదే తప్పు అయినా మీరే సర్దుకొని పోవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

మే

పూర్తిగా నెరవేరేవరకూ యే వ్యవహారాన్నీ నమ్మడానికి అవకాశం లేదు. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగు తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

జూన్

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వృత్తి ఉద్యోగాల్లో అకారణంగా నిందలకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగు తుంది. రాజకీయ వ్యవహారాల్లో వ్యతిరేకమైన మార్పులు వస్తాయి.

జూలై :

ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ఇదివరకు మీ యెడల ముభావంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

ఆగష్టు :

అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు నిరాటంకంగా నెరవేరతాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు సహాయం చేయగలరు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

సెప్టెంబరు

ఇదివరకు యేదో కారణంవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తి చేయగలరు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

అక్టోబరు :

వృత్తి వ్యాపారాల్లో చేజిక్కిన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. ఇతరుల మూలంగా మీరు శ్రమకు గురి కావలసి వస్తుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి.

నవంబరు


మీ స్వంత పనులు ఆలస్యంగానే నెరవేరతాయి గాని యితరుల నిమిత్తం మీరు శ్రమపొందవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. మీకు ముమ్ముందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. బంధుమిత్రులను కల్సు కొంటారు. విలాస వస్తువులు కొంటారు.

డిసెంబరు :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు యేవో ఆటంకాలు యేర్పడతాయి కాని మీరు త్వరలో వాటిని తొలగించుకొన గలరు. కొన్ని వ్యవహారాల్లో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా ఫలితం దక్కదు. సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

—మహేష్

(పై వారం: ధనుస్సు, మకరం)



రోడ్డు చాలా విశాలంగా ఉంది. అటూ ఇటూ చెట్లతో కంటికి చల్లగా పచ్చగ ఉంది. నేనెక్కడున్నానో నాకు తెలీడం లేదు. నేనా రోడ్డుమీద నడుస్తున్న జ్ఞాపకం లేదు. లేక దానిమీదుగా ఎగిరి వస్తున్నానా? ఆ వివరాలేమీ తెలియవు. కాని ఏదో వేగం నన్ను తరుముతోంది. మొత్తానికి నేనా రోడ్డును అనుసరించి, అతివేగంగా వస్తున్నాను. ఉన్నట్టుండి రోడ్డుమీద నల్లగా, లోతుగా, బిళ్ళులాగా, ఏదో కనిపించింది. అనంత వేగంతో దూరం తరిగి పోతున్న కొద్దీ, అది బకాసురుడి నోరులా భయంకరంగా, అతి వికృతంగా పెద్ద గొయ్యిలా ఘూరి పోయింది. నా ఒంటిమీద రోమాలు నిక్కబొడుచుకున్నయ్. నేనా గోతిలో పడతానన్న భయంవల్లనా? కాదే! నేనా రోడ్డుమీద నడిచి రావడం లేదే! నా శరీరమే నాకు కనిపించనప్పుడు శరీరానికి సంబంధించిన ఈ జలదరింపేమిటో!

నేనా గొయ్యినింకా దాటి పోలేదనుకుంటాను. ఇంతలో దూరంగా చుక్కలా మెరుస్తూ ఏదో ముందుకు ముందుకు అతివేగంగా వచ్చేస్తోంది. నాలో రక్తానికి బదులు భయం విద్యుత్తులా ప్రసరిస్తోంది. జివ్వుమనిపిస్తోంది. నన్ను వణికిస్తూ ఉరకలు వేస్తోంది. అయిపోతుంది. అంతా రెప్పపాటులో నాశనమైపోతుంది. అంత ఉరవడిగా ముందుకు దూకుతున్న దదేదో గోతిలో పడిపోతుంది. భయ వివశతవల్ల నేను గట్టిగా అరిచానా? లేక ఆ వస్తువే నల్లగా, వికారంగా లోతుగాఉన్న ఆ గోతిలో పడిపోతూ చావుకేక పెట్టిందా? గణగణలాడుతూ, గంటలా మోగిందా?......

హటాత్తుగా మెలకువ వచ్చింది. పక్కనే బల్లమీద, చేతికందేట్లు పెట్టుకున్న అలారం గణగణ మోగుతోంది. ఏవిటీ కల! కల్లో, వినిపించిన ఆ వికృత ధ్వనికీ, ఈ అలారం మోతకూ ఎట్లా కుదిరింది లంకె? అయినా ఆ గొయ్యేవిటి అంత అసహ్యంగా!......

ఆ వేళ నాకు వెంకటగిరిలో చిన్న పని తగిలింది. నా ఆప్తమిత్రు డొకడు వాడికి సంబంధించిన ఆఫీసు వ్యవహార మొకటి పరిష్కరించుకు రమ్మన్నాడు. కాలేజీలో పాఠాలు చెప్పుకునే వాణ్ణి కాబట్టి మిటమిటలాడే మే నెలంతా నీడపట్టున ఉండే అవకాశం అధికారులు కల్పించారు. కాని దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యడు గదా! నేను సుఖంగా కాలుకదపకుండా ఇంట్లో ఉండిపోతున్నాననే అని నా మిత్రులందరికీ కన్నెర్ర. వాళ్ళ పనుల్లో ఏదో ఒకటి నాకు తగిలించందే నిద్ర పట్టదు. ఆ ప్రయాణంకోసమే పొద్దున్నే లేవాలని అలారం పెట్టుకున్నాను.



లేచాక, ఆ చీకటి వేళ శ్రీమతి కాఫీ చప్పరించి, బస్సులో వచ్చి... బస్సు ఖాళీగానే ఉంది. మనుషులు

క్కురే వస్తున్నారు- నిద్రమంచం మీదనుండి అట్లాగే లేచి వచ్చేసిన వాళ్ళూ, శుభ్రంగా తయారై పెళపెళ లాడుతూ వచ్చిన వాళ్ళూ, అందరితోటీ బస్సు కలగా పులగంగా ఉంది. ఇంకా రావలసిన వాళ్ళను కేకలతో రాబట్టుకోడానికి కాబోలు, కండక్టరు, 'వెంకటగిరి, తిరపతి, మదనపల్లి' అని అరుస్తున్నాడు. గూడూరునుండీ, వెంకటగిరికీ; తిరపతికీ, వెళ్ళే ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువ. ఎన్ని బస్సులున్నా అన్నీ కిటకిటలాడుతుండాల్సిందే.

వెంకటగిరిలో బస్సు దిగగానే మా శాంతమ్మ ఇంటికి వెళ్ళాలి. అది నాకు అవడానికి పినతండ్రి కూతురే లయినా, సొంత చెల్లెలికంటే ఎక్కువనిపిస్తుంటుంది. ముప్పై మైళ్ళ దూరంలో నున్నా మా యిద్దరికీ ఎక్కువ రాకపోకలు అరుదు, ఇట్లాగే ఏదో పనిబడితేనే తప్ప ఇద్దరం కలుసుకునే అలవాటు లేనేలేదు. అట్లా అని మా యిద్దరి మనసుల్లో అంతరాలు లేవు. దానికి నేనంటే చాలా అపేక్ష. నాక్కూడా దాన్నీ దాని సంసారాన్నీ చూస్తుంటే కడుపు నిండిపోయినట్లే ఉంటుంది. మా శాంత కూతురు సుగుణ ముద్దబంతి పువ్వులాంటి పిల్ల. చిన్నపిల్లగా ఉన్నప్పుడు, అది 'మావయ్యా' అంటూ నా చుట్టూ తిరుగుతుండేది. నా ఒళ్ళో కూచుని మీసాలులాగి నానా యాగీ చేస్తుండేది. 'ఇట్లా మరీ అల్లరి చేశావంటే నిన్ను పెళ్ళాడేస్తానే' అనే వాడిని. 'సరే! నన్ను చేసుకో! అత్తయ్యను ఇంట్లోంచి వెళ్ళగొట్టేద్దాం' అని మాటకు మాటా ఎదురు చెప్పేది. అట్లాంటి సుగుణకు పెళ్ళి సంబంధాలు వెతుకుతోందట మా శాంత. అదిప్పుడు, పద్దెనిమిదేళ్ళు నిండి వయస్సు పూర్తి చేసుకుని ఇంట్లో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చునుంది. వాళ్ళ నాన్నకు దాన్ని పై చదువులు చదివించడం యిష్టంలేదు. 'ఎక్కువ చదివితే మరీ ఎక్కువ చదివిన పెళ్ళికొడుకు నెట్లా తెచ్చేది' అన్నదే గొడ్డ సమస్య. ఆ మొగుడూ పెళ్ళాల కీ, దాని పెళ్ళి దిగులు పట్టుకున్నంత కూడా సయింపడం ... మధ్యనే తెగదెంపులున్నాయి. సుగుణకో ... వెతకాలి. అపని

గ్రా యుట్యా

గనుక నేనుచేస్తే మా శాంత మనసు చల్లబడుతుంది. సుగుణ నన్ను మెచ్చుకుంటుంది.

'రైట్' అన్న కండక్టరు గావుకేకతో ఆలోచన్లు చెదిరిపోయాయి, డ్రైవరు గేరులాగి బస్సును ముందుకు కదుపుతున్నాడు. జనమంతా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. పొద్దుటి పూటేమో, ఎవరికివారే అంతర్ముఖులై ఏవేవో ఆలోచనల వలయాల్లో చిక్కుకుని తన్మయత్వం భజిస్తున్నారు. బస్సు గూడూరు దాటి వెంకటగిరి వెళ్ళే రోడ్డుమీదికి మలుపు తిరిగింది. అట్లా తిరిగినచోట రోడ్డు బాగా ఇరుకు. ఒకవైపు మరీ పల్లం. ఎదురుగా చూద్దుం కదా. జనం గుంపులు గుంపులుగా రోడ్డంతా పరుచుకుని ఉన్నారు డ్రైవరుచేతులు పడిపోయేటట్లు హారన్ మోగిస్తున్నా ఏమీ ఫలితం కనిపించడం లేదు.

'ఆపేయ్ డ్రైవరన్నా. బండి సైడుకు

జ్ఞాపకం ఉంచుకోండి!

సోడా సీసాలూ అవీ డీప్ ఫ్రీజులో పెట్టకూడదు పగులుతాయి.

ఫ్రిజిడయిరు ఉంటే— వాడు కోవాలి. అందుకు తగ్గట్టు కూరలూ యితర పదార్ధాలూ కొని నిల్వచేసుకోవచ్చు. వంటలూ అవీ మిగిలినవి చక్కని డబ్బాలలో మూతలు పెట్టి అట్టే పెట్టుకోవచ్చు.

కొత్తిమిరీ పచ్చిమిరప కాయలూ కరివేపాకూ తమలపాకులూ ఫ్రిజిడయిర్‌లో పెట్టడానికి ముందె కడిగి, నీళ్ళు ఆరిపోయాక మూత ఉన్న డబ్బాల్లో పెట్టి పెట్టుకోవాలి.

ఐస్ ట్రె ప్రతిసారీ కత్తి పెట్టి పెళ్ళగించకండి. ట్రెక్రింద నూనెకాగితం పెడితే చాలు. లేకుంటే వో గ్లాసుడు గోరువెచ్చని నీళ్ళు పోసిన చాలు— యిట్టే వస్తుంది.

పాలూ పెరుగూ ఏం మూతలేకుండా పెట్టకూడదు. వాటి వాసన లేకుంటే మిగిలిన వాటి వాసన అన్నిటికీ పట్టేస్తుంది.

ఇడ్లీపిండి, దోసెల పిండీ రెండుమూడు రోజులకి రుబ్బుకుని తేలికపాత్రలలో ఫ్రిజిడయిర్‌లో పెట్టుకోవచ్చు. పులిసిపోదు.

—తే. రా.

తీసుకో. ముందుకు పోవడానికి కాదు' అని ఒకడు చేతులు రెండూ ఊపుకుంటూ బస్సుకు ఎదురుగా వచ్చేశాడు. బండి ఆగింది.

'ఏందిరా! బండాసమంటూ వేంగి కత!' అన్నాడు డ్రైవరు—

'గుర్రప్పందాలు! వెంకటగిరిరెడ్డి నాయుడికీ, కాపులయ్యకూ మధ్యన ఒడ్డది పందెం. గుర్రాలు బాగాలదేరి ఆ జానుంది. ఈపాటికి వస్తుండాల గెలిగికే ఆదార్నబోయే బళ్ళన్ని రాడకాడనే నిలిపేసుండారు'— అని వివరించాడు.

'పందె వెంతేంది?'

'అయిదువేలు! — అయిదువేలూ బోనీపై పందాలన్నీ గెలుపుకోసి లక్ష దాటినయ్యంటుండారు.'

'లక్షే! ఆర్నీ! ఇంతకూ ఎవరు గెల్చారనిరా?'

'ఎవరేంది? రెడ్డిపేన్లే. నాలుగేమూసాల నుండీ మేపుతుండాడు గుర్రాన్ని. కాపు లయ్యగూడా తక్కువ సయ్యోడేముకా!'

'దీంతో వాళ్ళిద్దరి మధ్యా మొదలుకే చెడతందేమో!'

'అసలు వాళ్ళకి సుర్రప్పంచి సఖ్యూద్యా లేదులే. దీంతో మరింత చెడిపోతది – వెంకటగిరి నుండి గూడూరు శివార్లదాకా ఏకటిగిన పందెం అన్నా! అనల్లోకి రాహారి నుందొచ్చిన జనం జాడు, సొంతల పొంతల పల్లెల్నుంచి వచ్చిపడ్డారు!'

నేనూ ఈ సంభాషణంతా వింటున్నాను. బస్సు తుఫానుపేన పొంగెత్తిన సముద్రంలా ఉంది. ఉన్నవాళ్ళకాక, రోడ్డు మీద జనంకూడా బస్సులో ఎక్కి కూచున్నారు. ఇంతలో బయట కలకలం ఎక్కువైంది. మనుషులు, ఎవరికివారె, రోడ్డుకు వారగా జరిగి, మెడలుచాచి, ఆత్రంగా ముందుకు చూస్తున్నారు.

'ఒత్తికోండి, ఒత్తికోండి!' అంటూ కేకలు జోరుగా వినిపిస్తున్నాయి. పందెపు గుర్రం పరుగు వినిపిస్తోంది.

గుర్రాన్ని విప్పడానికి సిట్టారు. బండి సాగట్లో వస్తా గుర్రంతో మనిషొకడు అటో క్కాలూ ఇటో క్కాలూ వేసి దావాపు గుర్రం మీదికి ఒంగి నిల్చుని ఉన్నాడు. అమ్మవారి జాతర సమయాన పూనకంవచ్చిన మనిషిలా తల అటూ ఇటూ విదిలిస్తూ, చెర్నా

ఎదగటానికి
టానిక్ నివ్వండి



ఆరోగ్యానికి
పోషక ఆహార
మివ్వండి



షార్కోఫెర్రాల్ నివ్వండి

అందులో రెండూ ఉన్నాయి ! విటమిన్లు, ఖనిజములు మరియు మాల్ట్‌ల పటిష్టమైన మిశ్రమం

షార్కో ఫెర్రాల్ టానిక్ మరియు పోషక ఆహారం కావటంచేత ఎదగటానికి మరియు ఆరోగ్యానికి చాలా శ్రేష్ఠమైనది. ప్రతి స్పూను షార్కో ఫెర్రాల్, ఏ ఇతర టానిక్ లేక పోషక ఆహారానికన్నా కూడా ఎక్కువగా విటమిన్స్ ఎ, డి మరియు అత్యావశ్యకమైన బి కాంప్లెక్స్ పదార్థములను ఇస్తుంది. ముఖ్యమైన–ఐరన్ మరియు కాల్షియమ్‌ల వంటి ఖనిజములను కూడా సమకూర్చుతుంది. 40 సంవత్సరాలుగా డాక్టర్లు షార్కో ఫెర్రాల్‌ను సిఫారసు చేయటంలో ఆశ్చర్యం లేదు. జలుబులు మరియు సూక్ష్మజీవులద్వారా సాధారణంగా సంక్రమించే అస్వస్థతల నుండి కూడా కాపాడుతుంది.

1 కె జి. మరియు 450 గ్రాముల జార్‌లలో లభిస్తున్నది.

షార్కో ఫెర్రాల్
భారతదేశపు అత్యంత నమ్మకమైన అధికంగా అమ్ముడయ్యే మాల్ట్ కల్గిన టానిక్ !



Alembic

అలెంబిక్ కెమికల్ వర్క్స్ కొ. లి.
నాణ్యమైన మందులకు నమ్మకమైన పేరు

everest/206/ACW

గోయ్యి

కోలతో గుర్రానికి చురకలు తగిలిస్తూ చాలా భీకరంగా కనిపించాడు. ఆ బండీ, గుర్రమూ, మనిషీ మొత్తం ఆ దృశ్యమంతా మెరుపు మెరిసినట్లుగా ఎదురుగ్గా ఒక్కక్షణం మెరిసి అంతలోనే వెనగ్గా ఎక్కడో కనుమరుగై పోయింది. జనమంతా, 'చోటే సాయిబు, చోటే సాయిబు' అంటూ రణగొణ ధ్వనిగా అరుస్తున్నారు. 'కాపులయ్య గెల్చాడు' అనే అరుపులకు విరామం లేదు. కాపులయ్య గుర్రపు సైసు, చోటేసాబు పేరు మోగని నోరు లేదు.

ఒక గుర్రం వెళ్ళింది. మరోదానికోసం జనం విరగబడి పోతున్నారు. అయిదు పది నిమిషాలు గడిచినా దాని జాడలేదు. మా డ్రైవరు ఇక ఆగదలుచుకోలేదు. కల్లోల సాగరంలో వోడనడిపే కప్తానులా అతి చాకచక్యంగా బస్సును ముందుకు జరుపుకుంటూ సాగుతున్నాడు. కొంచెం ముందుకుపోగానే నో విషయం తెలిసింది—గూడూరుకు ఆరు మెళ్ళదూరంలోఉన్న తిక్కవరప్పాడు దగ్గర, ఒక గోతిలో, రెడ్డినాయుడి గుర్రం పడిపోయిందట. ఆ మాట వింటుంటే నన్నెవరో కణచీతో కొట్టినట్లనిపించింది. నల్లగా లోతుగా భయంకరంగా, ఆ గొయ్యే మళ్ళీ ఎదురుగా కనిపిస్తుందా!—అత్యంత వేగంతో ముందుకు ముందుకు దూకుతూ వచ్చిన ఆ వస్తువే ఈ గుర్రమా?—నాలో ఆందోళన ఆసులో కండెలా కొట్టుకోవడం ఆరంభించింది.

బస్సు లంకణాల బోటులా మెల్లిగా తిక్కవరప్పాడు చేరింది. ఊరికి మొగదలే రోడ్డు పక్కనే ఉంది గొయ్యి. చాలా చిన్నది. నా కలలో కనిపించినట్లు భయంకరంగా లేదు. దాని దాపునే బండి పడి ఉంది. వో ప్రక్కగా నిలుచున్న గుర్రం అతి సామాన్యంగా ఉంది. జరుగుతున్న కథ కంతటికీ 'నేనే సుమా కారణం' అనే ఠీవి దానికి లేశమైనా లేదు—నా కలలో కనిపించిన గొయ్యి ఇదే అనుకోవాలనిపించలేదు. అతివేగంగా దూకుతూ వచ్చిన ఆ వస్తువీ గుర్రం కానేకాదు. ఇక్కడ, ఆ వేగమూ, దాని తాలూకు జలదరింతా, భయవివశతా, వాటి ఛాయలే లేవు. వెదికి పట్టుకుందామన్నా దొరికేట్లు లేవు. నాకు చాలా నిరుత్సాహం అనిపించింది.

ఊరు దాటేం తర్వాత డ్రైవరుకు కష్టాలారంభమైనాయి. ప్రతి యాభై గజాలకూ జనం మందలు మందలుగా బండికడ్డం వచ్చేవాళ్ళు. అందరికీ ఏ గుర్రం గెల్చిందో కనుక్కోవాలన్న ఆత్రమే.

'ఏం సామీ, ఏ గుర్రం బోయింది?'

'కాపులయ్య గుర్రం!'

'కాపులయ్య గుర్రమా? అసల్లోకే బోయిందా?'

'ఆ! అసల్లోకే. ఆరుమైళ్ళువార.

ఇట్లా అడిగిన వాళ్ళందరికీ చెప్పలేక డ్రైవరు సతమతమయ్యేవాడు. బస్సు ఆపకుండా ఉండడానికి వీలులేదు. ఆపకపోతే అడ్డంగా వచ్చే జనవంతాచేరి సునాయాసంగా ఆపేయగలరు. బస్సు దాదాపు ఇరవై మైళ్ళూ ఇట్లాగే నత్త నడకలు నడిచింది. వెంకటగిరి శివార్లలో తిరణాలలా ఉంది. నాలుగైదు లారీలనిండా జనం గుమిగూడి ఉన్నారు. బస్సులో కలకలం ఎక్కువైంది.

'ఒరేయ్ జాగర్తగుండండిరా!'

'నోరుకొచ్చినట్లు వాగమాకండి'

'ఈ సమాచారం ఇంటే ఆ జనానికి వాడు మొహాలు బడిపోతయ్'

ఎక్కువ తక్కువైతే రెడ్డినాయుడు జనం కొడ్తారు గామాల!'


ఇట్లా రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

వార్త బయటి జనానికి తెలిసిపోయింది. సంగతి తెలియగానే ఒక గిరజాలజుట్టు మనిషి కాలి మడములు పిర్రలకు తాకేట్లుగా ఎగురుకుంటూ రెండుచేతులూ గాలిలో ఊపుకుంటూ, ఊరివేపుకు పరిగెత్తిపోయాడు. వాడు కాపులయ్య మనిషి. బస్సు వెంకటగిరి స్టాండు చేరింతర్వాత ఒక కొత్త తరహా లోకంలో నుంచి నిత్య జీవితంలోకి వచ్చిపడ్డట్టయింది.

తలుపు తట్టగానే మా సుగుణే తలుపు తీసింది. పలకరింపుగా నావైపు చూచింది. అబ్బ! ఏం చూపులవి!

ఆ చూపులు నవ్వడంలేదు. కొందరు వర్ణించేట్లు అవి మాట్లాడ్డమూ లేదు. కాని అవి నాకెందుకో గట్టిగా అరుస్తున్నట్లనిపించాయి. అవును. అరుపే. సందేహం లేదు. సరిగ్గా నా కల్లో అంత దూరాన్నుంచి అతి వేగంగా వచ్చి, గోతిలో పడిపోతూ పడిపోతూ ఆ వస్తువు అరిచిన అరుపు! నాకేమీ అర్థం కావడంలేదు. ఈ రెంటికీ నా మనస్సిట్లా లంకె పెడ్తున్న దెందుకో తెలీడంలేదు. నా కల్లో తోచిన ఆ వస్తువులో ఎక్కడన్నా సుగుణ ఛాయైనా తోచిందా? లేదే! అయినా సుగుణ గోతిలో పడిపోవడ మేమిటి?

నన్ను నేను సమాళించుకున్నాను. మా శాంత పలకరించింది. మర్యాదలు చేసింది. కాని ఆ పలకరింపులో హాయినిచ్చే చల్లదనం లోపించినట్లనిపించింది. వీళ్ళు గాని



రెడ్డినాయుడి గుర్రంమీద పందెంకాసి వోడి పోలేదు కదా!

'మీ ఊళ్లో గుర్రప్పందాలు జరిగాయటగా!' మా శాంతను కదలేద్దామని సంభాషణ కుపక్రమించాను.

'ఊళ్లో సంగతి నాకేం తెలుసు! మా బ్రతుకే వో పందెం అయిపోయింది గదా అన్నయ్యా!' అన్నది.

అయితే ఏదో పెద్ద కదే ఉంది. సుగుణ చూపులకు వ్యాఖ్యానం చెప్పే కథైతే బాగుండును. ఆమాటా ఈ మాటా మాట్లాడుతూ శాంతను రంగంలోకి దింపగలిగాను.

'నెల్లూరునుండి నిన్న అమ్మణ్ణి చూచుకోడానికి వచ్చారు. పిల్లవాడు బాగా ఏపుగా అందంగా ఉన్నాడు. డాక్టరీ ఆఖరు సంవత్సరం చదువుతున్నాడట. ఈడూ జోడూ బాగా కుదిరినట్లనిపించిందన్నయ్యా! చెప్పొద్దూ! ఈ సంబంధమైతే కొండ కొచ్చి కల్యాణం చేయిస్తానని మొక్కుకున్నాను. కాని నా మొర ఆ యేడు కొండల వాడి చెవిన పడలేదు. వాళ్ళు పాతికవేలకు పైసా తగ్గమన్నారు—మీ బావగారి సంగతి నీకు తెలియందేముంది?' అంటూ మా శాంతమ్మ కళ్ళు తుడుచుకుంది.

ఆయన సంగతి నాకు తెలియందేముంది? పాపాగే కాలేజీ లెక్చరరు గిరీ వెలగ బెడ్తున్నాడు. ఆయన్ని అటునుంచి యిటు తిరగేసి దులిపినా పాతికవేలు రాలడం అసంభవం.

'దానికేం తక్కువని అన్నయ్యా! కుంటిదా గుడ్డిదా! బంగారమంటి పిల్ల. చదువుకుంది. కన్నతల్లిని నేననగూడదు గానీ దాన్ని ఎవరైనా కళ్ళ కద్దుకుని చేసుకోవాల్సిన మాట. ఈ మాయదారి కట్నాల గోతిలో ఇట్లా ఎంతమంది పడిపోతున్నారో!! అన్నది.

నా మనస్సులో సర్రున ఏదో పాకినట్లయింది. అంతవరకూ నా కర్థంకాని ఆ లంకె ఏమిటో మెరుపుకొట్టినట్లు ఎదురుగా కనపడుతోంది. అయితే నా కల్లో, అతివేగంగావచ్చి, గోతిలో పడిపోయిన ఆ వస్తువు నిస్సందేహంగా సుగుణే. నల్లగా భయంకరంగా అసహ్యంగా ఉన్న ఆ గొయ్యి నా కళ్ళముందు ఇప్పటికీ చెదరకుండా స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.

వారఫలం

24.12.1971 శుక్రవారం మొదలు
30.12.1971 గురువారం వరకు

మేషం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో అనవసరమైన శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు తిరిగి బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిథునం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

కర్కాటకం: రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

సింహం: మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానికరంగాలలో మీ కృషి రాణిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య: మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

తుల: వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో శ్రమవిూద అనుకూలత లభిస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ ప్రయత్నాలు వారం మధ్యలో ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన యిబ్బంది కలుగుతుంది.

స్త్రీలకు:— ఆడంబరం కోసం వ్యయంచేస్తారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం: మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

కుంభం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో యిబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

మీనం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

—మహేష్

రోజు కొక చెంచా-
శక్తిని వృద్ధి చేస్తుంది



మంచి కను దృష్టి:

సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ ఎ కలదు. కంటి యొక్క దివ్యమైన దృష్టి కొరకై రోజుకు 1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ చాలును.

ఆరోగ్యకరమైన రక్తం:

సిరప్ మినాడెక్స్‌లో ఐరన్ కూడ గలదు. భారతదేశంలో అత్యధికులు (80%) ఐరన్ లోపించిన ఆహారం భుజిస్తున్నారు. కావున 1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ అతి త్వరగా ఆ లోపాన్ని నింప గల్గుతుంది.

దృఢమైన ఎముకలు:

సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ డి కూడ గలదు. ప్రతి రోజూ 1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ తీసుకొన్నచో ఎముకలకు మంచి దృఢత్వమును కలుగజేస్తుంది.

గుర్తుంచుకోండి. రోజూ 1 చిన్న చెంచాడు నారింజ సువాసనగల మినాడెక్స్ బిడ్డకు మూడంతలు ఆరోగ్యరక్షణ నిస్తుంది


సిరప్
మినాడెక్స్®

ఒకే చెంచాలో మూడు గుణములుగల టానిక్

గ్లాక్సో

CMGM-4.244 Tel

సీరియల్



2

ఆ తర్వాత ఒకరోజు జరిగిన సంఘటనతో వాణి కళ్ళు తెరిపిడి పడ్డాయి. ఆ పూట లీజర్‌గా ఉండడంవల్ల సన్నిహితులమైన స్నేహితుల మందరము కులాసా కాలక్షేపం చేసేందుకై పబ్లిక్ గార్డెన్సుకు వెళ్ళాము.

ఒక కంట వాణిని కనిపెడుతూనే ఉన్నాను. ఆమె ప్రసాద్‌తో మాట్లాడడానికి తగిన అవకాశం ఎప్పుడు దొరుకుతుందా అని ఎదురు చూడడం గమనించాను. ప్రసాద్‌ను అంటిపెట్టుకొని తిరుగుతున్న నేను వాణికి ఆ అవకాశాన్ని కలగనివ్వలేదు. అనుకోకుండా యింటినుండి కబురు రావడంతో ప్రసాదును ఒంటరిగా వదిలి వెళ్ళలేక వెళ్ళిపోయాను.

ఆ తర్వాత అక్కడ జరిగిన సంగతులు కొన్ని ప్రసాదు ద్వారా, మరికొన్ని స్నేహితురాళ్ళ ద్వారా తెలిశాయి.

'ప్రసాద్...! నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి.'

ప్రసాదు—వాణి ఒక ప్రక్కగా వెళ్ళడం లలిత గమనించిందట! కన్ను, చెవి ఆ ప్రక్కకు వదిలింది. చాలా తెలుసుకోగలిగింది.

'ప్రసాద్! నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నా అంతట నేను బయట పడినందుకు చులకన చేయవద్దు. నీవు సరే నంటే నేను మావాళ్ళతో మాట్లాడు తాను.'

ప్రసాద్ వాణిని ఒక్క క్షణం తేరిపార చూశాడు—

'వాణి...! మీరు లక్షాధికారులు...నీవు అందమైనదానవు. ఆవేశంలో త్వరపడ వద్దు. నేను ఒకరిని ఆశ్రయించి కాలం వెళ్ళబుచ్చుతున్నవాడను. నా భవిష్యత్తు నాకే తెలియదు. నిన్ను నా చెల్లెలుగా భావించి ఒక చిన్న సలహా యిస్తున్నాను, నీవు విలాసాలకు అలవడినదానవు. కాలు క్రిందపెట్టి ఎరుగవు...కార్లు...పరిచారికలు ...అన్ని సౌకర్యాలకూ తగినంత శక్తి సామర్థ్యాలున్నదానవు. ఆవేశం తగ్గిన తర్వాత ఆ సౌకర్యాలను ఒదిలి ఉండగలవా? బాగా ఆలోచించు. ఇప్పటికే మన యిద్దరినీ అందరూ గమనిస్తున్నారు. వింతగా చూస్తున్నారు. నీ మనసు నొప్పిస్తే మన్నించు... శలవ్!'

పై సంభాషణను ఉన్నది ఉన్నట్లు చెప్పింది లలిత. ప్రసాదు కొంత చెప్పాడు. ఈ విషయాన్ని ప్రసాద్ అంతగా పట్టించుకోనేలేదు. ముఖ్యమైన విషయాలు కాదన్నట్లుగా తేలికగా తీసిపారవేశాడు.

పై సంఘటన జరిగిన తర్వాత వాణి ఒక రోజు మా యింటికి వచ్చింది. ప్రసాదు, నేను ఏదో విషయం చర్చించుకుంటున్నాము.

'హల్లో రేఖా! హల్లో ప్రసాద్!'

మమ్ములి నిద్దరినీ విష్ చేసి మాకు ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చుంది వాణి. ఆ సమయంలో ఎందుకు వచ్చిందో తెలియక తికమక పడసాగాను నేను.

'ప్రసాద్ నా తొందరపాటు మన్నించు. దూరం ఆలోచించాను. నిన్నర్థం చేసుకున్నాను—జీవితంలో మళ్ళీ యిటువంటి పొరపాటు చేయను.'

'మన్నించవలసినంతటి తప్పు నీవేం చేశావని? వాణి...! నీవే కాదు...ఈ విధంగా చాలామంది లేనిపోని అపోహలు పెంచుకొని బాధపడుతుంటారు. నన్ను అర్థం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అపార్థం చేసుకొని నా మనసుకు శాంతి లేకుండా చేస్తావేమోనని బాధ పడ్డాను.. రక్షించావమ్మా వాణి!'

'ఈ రోజు నా కెంతో ఆనందంగా తేలికగా ఉంది... వస్తాను రేఖా...! గుడ్‌బై!'

అప్పటినుండీ వాణి, నేనూ ప్రాణ స్నేహితులం—

* *

అనుకున్న ప్రకారం ఉదయం ఏడు గంటలకు అంతా గండిపేట చేరాం. గందరగోళం ... హడావుడి ... విపరీతమైన కోలాహలం. ముఠానాయకురాలు వాణి. ఎవరికి తోచిన ఆటలలో వారు ... ఎవరిష్టమొచ్చిన కబుర్లలో వారు మునిగిపోయి చిన్న చిన్న ముఠాలుగా చీలిపోయారంతా నేను మాత్రం వాణి దగ్గరే ఉండి కావలసిన ఏర్పాట్లు చూడసాగాను.

'అమ్మాయిలందరూ ఫలహారాలు పూర్తి చేసి వెళ్ళాలి.'

బిగ్గరగా—ఒక చిన్న ప్రకటన చేసింది వాణి—

ఆ ప్రకటన ప్రకారం అందరూ పది నిముషాలలో ఒక దగ్గరగా చేరారు—

వడ్డన చురుకుగా సాగుతోంది. నేను కూడా వడ్డనలో పాల్గొని కొంతమందికి వడ్డించాను.

'రేఖా నీకీశ్రమ ఎందుకే...? వెళ్లి మనసామాన్ల దగ్గర స్టూలు వేసుకు కూర్చొని కాపలాకాయి.' హడావుడిగా నా చేతిలోని వడ్డన పాత్రనందుకొని తను వడిస్తూ అంది వాణి.

వాణి చెప్పినట్లు చేశాను—

పదినిముషాలు జాగ్రత్తగానే కూర్చొని కుక్కలు సామాన్లు ముట్టుకోకుండా జాగ్రత్త పడగలిగాను. ఆ తర్వాత ఏవో ఆలోచనలు వచ్చి మనసును కలచివేశాయి. ఊరికే పనిలేకుండా కూర్చోవడం వల్ల మనసు చీకాకుపడింది. పనిలేని సమయాలలో ప్రసాదు నా హృదయం నిండా నిండుకొని తన స్మృతులతో గిలిగింతలు పెడుతూ ఉంటాడు.

ఇప్పుడూ అదే జరిగింది. గతం గుర్తుకు వచ్చింది. నేను, వాణి మెడిసిన్ పూర్తి చేసిన సంవత్సరం అందరికీ పార్టీ యిచ్చాము. అప్పుడు కూడా అందరమూ గండిపేటకే పిక్నిక్‌కు వచ్చాం. ఈ రోజులాగానే అందరమూ ఉదయమే ఫలహారాలు పూర్తిచేసిన తర్వాత జట్లుజట్లుగా విడిపోయాము. వాణి నన్ను పూర్తిగా అర్థం చేసుకుంది. అందుకు నిదర్శనంగా మా ఒంటరితనానికి తోడ్పడింది. నేను, ప్రసాద్ మెల్లిగా ఒక చెట్టు క్రిందకు చేరాము—

'ప్రసాద్! తెలివిగల డాక్టరువని పేరు తెచ్చుకుంటున్నావు. నాకెంత గర్వంగా ఉందో తెలుసా? కొండంత — నీ సాన్నిహిత్యంలో నేననుభవిస్తున్న ఆనందం, హాయి మాటలలో ఎలా చెప్పమంటావ్? నన్నర్థం చేసుకోవడానికి...'

నా మాట పూర్తికాకుండానే అడ్డు తగిలి 'అమ్మాయిగారూ! నన్ను అనవసరంగా పొగిడేస్తున్నారు. మీ పొగడ్తలకి అనర్హుణ్ణి. అయినా యిందులో నా గొప్పతనమేముంది? మీ నాన్నగారి ఆదరాభిమానాలు. నా తల్లినే మరిపిస్తున్న ఆ సీతమ్మ చల్లని ఆశీస్సులు ... ఆప్యాయత. వీటినన్నింటినీ మించి మీరు నాపట్ల కనపరుస్తున్న శ్రద్ధాసక్తులూ. నా బోటి అభాగ్యునకు యింతకుమించిన అదృష్టమేముంటుంది?'

'ప్రసాద్...! అటువంటి మాటలన వద్దని నీకు ఎన్నిసార్లో చెప్పాను. నిన్ను నీవు అలా ఎందుకు కించపరుచుకుంటావ్? నీకేంలోటు? నాన్నగారు నిన్ను అన్నివిధాలా ఆదుకున్నారు...ఆదుకుంటున్నారు...ఆదుకొంటారు. తోడుగా నేనున్నాను. ఇక చెప్పు...! నీవు అభాగ్యుడవెలా అవుతావు?'

'అమ్మాయిగారూ...'

నేను మధ్యలోనే అడు పడి 'ప్రసాద్...! నీతో చనువు పెంచుకొని ఎంతో సన్నిహితురాల నయ్యాను. నీవుమాత్రం నన్ను 'గారూ!' 'గీరూ' అని పిలుస్తూ మన యిద్దరిమధ్య దూరాన్ని పెంచుతున్నావు. అలా పిలవవద్దని చాలాసార్లు చెప్పాను. అయినా నామాట లెక్కచెయ్యకుండా అలాగే పిలుస్తున్నావు. నేను బాధపడడం నీకు యిష్టమా...?'

'ఎంతమాట...! ఏదైనా సహించగలను గాని, మీరు బాధపడడం సహించగలనా? అయినా మిమ్ములనలా పిలవడంలోనే తృప్తి, ఆనందం. ఈనా ఒక్కకోరిక మాత్రం కాదనకండి. మీకు దూరంగా తప్పుకుంటున్నానని కూడా అనుమానించవద్దు. నాఈ తనువు...ప్రాణం సర్వస్వం మీవి!' అతని కనుకొలుకులలో నీళ్ళు నిలిచాయి. ముఖం



దీనంగా మారింది. కృతజ్ఞత అతని ముఖంలో తాండవమాడింది.

'ప్రసాద్ ఏమిటిది? ఇంత బేలవయ్యావేం? నీ గాంభీర్యం ... ము భా వ ం ... ఏమయ్యాయి? ఈరోజు నీమాటలు ప్రవర్తన వింతగా ఉన్నాయే?'

'ఈరోజు అన్ని విషయాలూ మీకు చెబుతాను...మీ నాన్నగారు నాకు చేసిన మేలు ఎన్ని జన్మలకైనా మరువలేను. ఇక మీరో...! నా అదృష్టదేవత. నా జీవితంలో మీరు మీ నాన్నగారు తటస్థపడి ఉండకపోతే నేనేమైపోయి ఉండేవాడినో...? తల్లికి చిన్ననాడు దూరమయ్యాను. నాకు ప్రపంచజ్ఞానం తెలుస్తున్న రోజులలో తండ్రి నన్ను దూరంచేసుకున్నాడు. ఆ ఆపత్సమయంలో మీరు నాకు తటస్థపడ్డారు. తల్లి, తండ్రి, మిత్రులు సర్వస్వం మీరు, మీ నాన్నగారూ! జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం నేర్పారు. నన్నింతవాణ్ణి చేశారు. నాఈ ఉన్నతికి కారకులైన మీ నాన్నగారిని మనసులో పూజించని క్షణం లేదు నాకు. నన్ను వారివద్దకు చేర్చిన ఆ భగవంతుని ధ్యానిస్తూ ఉంటాను ప్రతి రోజూ; వారినుండి నన్ను జీవితాంతం వేరు చేయకుండా ఉంచాలనికూడా ఆధ్యానంలో ప్రార్థిస్తూ ఉంటాను.

'అదేమిటి ప్రసాద్! ఇందులో నాన్నగారు ప్రత్యేకంగా నీకు చేస్తున్నదేముంది? వారు మొదటినుండీ పేద విద్యార్థులకు సహాయపడడం అందరికీ తెలిసిన విషయమే! అందరిలాగానే నిన్నూ చదివించారు ఎంతమంది నాన్నగారి సహాయంతో చదవడంలేదు? అందులో నువ్వొకడివి. పైగా నీవు ప్రతిసంవత్సరమూ ఫస్టుక్లాసులో పాసవుతూ, ఎవరిపైన కూడా ఆధారపడి వుండకుండా నీచదువు పూర్తిచేసుకున్నావు.'

'చాలండీ అమ్మాయిగారూ! నన్నువారు అందరిని చూసినట్లు చూస్తున్నారా? లేదు...! ఇంట్లో ఉంచుకున్నారు. ఈ విషయంలో ఎన్నోసార్లు నాన్నగారితో మాట్లాడాను. ఎక్కడైనా హాస్టలులోనో... మిత్రులతో వేరే ఉంటాననో ... వారు ఏ మాత్రం అందుకు ఒప్పుకోలేదు. కన్నబిడ్డకన్న మిన్నగా చూస్తున్నారు నన్ను. వారి ఆదరాభిమానాలు చూరగొంటున్న నేను నిస్వార్థతతో యిక ఆ విషయం పదేపదే వారివద్ద తీసుకురావడంలేదు.'


'అదేమిటి? ఇందులో నిస్వార్థమేముంది? కనీసం నాన్నగారితో నాతో కలిసి భోజనం చేయడానికైనా ఒప్పుకోవు. మా భోజనాలకు ముందుగా ఎన్నడూ భోంచేసి ఎరగవు. మంచిబట్టల నిమిత్తం నాన్నగారు ఎన్నిసార్లో డబ్బులివ్వడానికి ప్రయత్నించారు. నీవు తీసుకున్నావా? హాస్టలుకన్న స్నేహితుల రూముకన్న ఎక్కువగా మా యింట్లో ఏం సుఖపడుతున్నావ్?'


'ఒక మనిషికి సుఖాన్నిచ్చేది పై విషయాలుకావు. ఆదరణ...ఆప్యాయత. మీ యింట ఈ రెండూకొల్లలు. మనయింటి పనివారంతా నన్ను మీతో సమంగా ఎందుకు గౌరవిస్తున్నారు? అందుకు కారణం నా పట్ల మీరు చూపుతూన్న ప్రత్యేకశ్రద్ధ. నాకు అంతకన్న కావలసిందింకేముంది?'

'ఈ మాటలు నీ ఔదార్యానికి నిదర్శనం. ప్రసాద్...! నిన్నొకవిషయం అడుగుతాను. నిజం చెప్పాలి. నేను నీకు సన్నిహితురాలనవడానికి ఎంతగా ప్రయత్నిస్తూ ఉంటే నీవు నాకు దూరంకావాలని అంతగా చూస్తున్నావు. అవునా...? ఈ సంగతి అడగాలని ఎన్నిసార్లో ఊహించాను. అవకాశం లభించలేదు. నీ మనసులో ఉన్నది ఉన్నట్లు చెప్పాలి. నేనంటే నీకిష్టంలేదా ... నాపై అసహ్యా...!'

మృదువుగా తన వ్రేళ్ళతో నా నోరు మూశాడు ప్రసాదు. ఆ విధంగా అంతకాలం మా యింట గడిపిన అతను ధైర్యంగా నన్ను స్పృశించడం అదే తొలిసారి...ఆ స్పర్శ నన్ను వివశురాలనుచేసింది.

'ఎంత మాటన్నారు? మిమ్మల నసహ్యంచుకోవడమా? మీరు నాకు కనిపించని రోజు పిచ్చివాణ్ణైపోతాను. కారణం తెలియదు. నేనేపనిచేస్తూ ఉన్నా...ఏ పరిస్థితిలో ఉన్నా మీరూపం నా మనసులో మెదులుతూ ఉంటుంది....హెచ్చరిస్తూ... ఉంటుంది...వెన్ను వరుస్తూ ఉంటుంది... ధైర్యం చెబుతూ ఉంటుంది. మీ నాన్నగారి అభిప్రాయం నాకు తెలియదు. నేను మాత్రం ఎప్పుడో మీ మనస్సర్థం చేసుకున్నాను. మీనుండి తప్పించుకు తిరగడానికి నేనెంతగా నటించవలసివస్తున్నదో మీరు గ్రహించడంలేదు. నా ప్రస్తుత





"ఈ రోజు నుండి మన చింతపండు పేరు ఇన్‌స్టామ్. చింతపండు
తన హోదా పెంచుకొంది. ఇది ఆధునిక శాస్త్ర పరిశోధన వల్ల సాధ్యపడింది."
ఇన్‌స్టామ్ రూపంలో చింతపండు, చాలా చిక్కని గుజ్జుగా, తక్షణతయారీ చింత పండుగా అవుతుంది.
ఇన్‌స్టామ్‌లో రసాయనములు గాని, రంగులుగానీ చేర్చబడ లేదు. పరిశుభ్రముగా శుద్ధి నొంది, అందమైన
గాజు జాడీ లో మీ చేతికి వస్తుంది! బజారులో, అంగడిలో, మట్టి పేరుకొన్న బుట్టలతోను, క్రిమి
కీటకాలతోనూ ఉన్న చింతపండుకు ఇక పనిలేదు. ఇన్‌స్టామ్‌తో వంట ఎంతో రుచి– చిన్న చెంచాడు
ఇన్‌స్టామ్‌తో ఎనమిది మందికి సరిపడే వంట చేసుకోవచ్చు. ఇప్పుడు ఇన్‌స్టామ్‌కు మీ ఆధునిక గృహంలో
చక్కని చోటు దొరికింది. సెన్‌ట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి
పరిశోధనా ఫలితం ననుసరించి అతి పరిశుభ్రముగా ఉత్పత్తి చేయబడింది.

శ్రీ వెంకటేశ్వర ఫుడ్ ప్రాసెసింగ్ (ప్రై) లిమిటెడ్, ఎన్. పి. రోడ్, నిడదవోలు– ప. గోదావరి జిల్లా. ఆం. ప్ర.

ఆంధ్రప్రదేశ్ అన్ని చోట్ల లభించును.

దక్షిణ ఇండియాలో ప్రాతినిధ్యము లేని పట్టణాలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

గూడుచేరిన పక్షులు

[illegible] జీవితంలో స్థిరపడని వాడినింకా! అటువంటి నేను ఆవేశంలో నాపై మీరు చూపుతున్న చనువు నాధారం చేసుకొని తప్పటడుగు వేసినట్లయితే మాటిగా మీ నాన్నగారికి ద్రోహంచేసిన వాడనౌతాను. నలుగురూ నన్ను ద్రోహి అనడానికి ఆస్కార ముంటుంది. దయచేసి మీరు నన్ను అర్థం చేసుకోండి. ఈ విషయంలో యింతకుమించి నేనేం సమాధాన మివ్వగలను ?'

నేను ఒక్కక్షణం స్తంభించి పోయాను. అవును... ప్రసాదు ఎంతదూరం ఆలోచించాడు. ఆలోచిస్తున్నాడు. నిజమే...! నాన్నగారి అభిప్రాయం నాకుకూడా తెలియదు.

'ప్రసాద్ ! నీవిప్పుడు నాకు మరీ సన్నిహితుడవయ్యావు. నీ ఈ మాటలవల్ల నా ఆవేశం అణిగిపోయింది. అర్థంలేని చిలిపి పనులు మానేస్తాను. నాన్నగారి ఉద్దేశ్యం బయటపడేంతవరకు సహనంతో వేచి ఉంటాను. నీవు ఎంత నిగ్రహం కలవాడవు? ఆ భగవంతుడు నీకు అగ్నిపర్వతాలను కూడా హాయిగా గుండెలలో దాచుకొనే శక్తిని ప్రసాదించాడు.'

నా మనసు తేలికైంది. ప్రసాదు నావాడనే దృఢవిశ్వాసానికి నాందిపలికింది నా మనస్సు ఆ క్షణంలో పరవశంతో కళ్లు మూసుకున్నాను.

'అమ్మాయిగారూ! భోజనానికి వేళయిందని వాణి అందరినీ పిలుస్తూ ఉంది. వెడదాం పదండి...'

మూగగా ప్రసాదు ననుసరించాను నేను.

'రేఖా...'

'............'

'రేఖా... ! రేఖా...!'

'.........'

'అదేమిటే యోగముద్రలో ఉన్నావా ఏమిటి? అంతగట్టిగా పిలిచినా పలకడం లేదు.

వాణి కుదుపులతో నా ఆలోచనలకు స్వస్తిచెప్పి ఈ లోకంలో పడ్డాను

'ఏమిటే వాణీ ! నన్ను గట్టిగా పిలిచావా? అంతా ఉత్తదే!'

బుకాయించాను; చిరునవ్వుతో—

'మొఖం చూడు, మొఖం...! నా పిలుపులకు ఎంతో దూరంలో ఉన్న మనవాళ్ళంతా 'ఏమిజరిగిందా' అని యిటువైపు చూస్తున్నారు. ఇంతదగ్గరలో ఉన్న నీకువినపడలేదంటే నిన్నేమనాలే...! పైగా పిలవలేదని దబాయిస్తున్నావా? నీ యోగసమాధి రెండు పాప్‌కార్న్ పాకెట్లను తినివేసింది. నిన్ను మా యింటికి నైట్‌వాచ్‌మెన్‌గా తీసుకొమ్మని మా నాన్నగారికి గట్టిగా రికమెండ్ చేస్తాను. తెల్లవారేసరికి యిల్లంతా గుల్లవుతుంది. ఏమంటావే...?'

ఇద్దరమూ పగలబడ నవ్వాము. అవునూ నాకాపలా అంతటి జాగ్రత్త గలదే! నేను ఏవో ఆలోచనలతో సతమతమౌతూన్న సమయంలో ఒక కుక్కపిల్ల మా తినుబండారాల నుండి రెండు పాప్‌కార్న్ పొట్లాలు అందుకొని వాటిని పూర్తిచేసింది మరొకటి సగంలో ఉంది. వాణి అరుపులతో దూరంగా వెళ్ళి కూర్చొని నావైపు పరిహాసంగా చూస్తూ ఉంది వాణికి సమాధానం చెప్పలేక సిగ్గుతో తల వంచాను.

'భగవత్సాక్షాత్కారం జరిగిందటే ...! ఇంతకూ!'

'..............'

'జరిగే ఉంటుంది! లేకపోతే ఈ పరధ్యానమేమిటి? పగటి కలల్లో కూడా నీకు ప్రసాదు కనుపిస్తున్నాడా ఏమిటే...?'

'ఛీ...పో...! ఏం మాటలే [illegible]వి?'

'నాకంతా తెలుసు. ప్ర[illegible]దు వెళ్ళిపోయిన దగ్గర నుంచీ నీవెంతో మారిపోయావు. ఆ చిలిపితనం, ఆ చురుకుతనం మచ్చుకైనా లేవు. మన్ను తిన్న పాములా కనుపిస్తున్నావు. చిక్కి సగమయ్యావు. రాత్రిళ్ళు నిద్రపోవడం లేదు. అతిగా పలవరిస్తున్నావు. మొత్తానికి జబ్బు బాగా ముదిరినట్లుగానే ఉంది. డాక్టరమ్మగారే జబ్బున పడితే ఆ జబ్బు నయం చెయడానికి ఎంత పెద్ద డాక్టరు కావాలో! హో ...మర్చేపోయాను, తెలివైన ... చురుకైన డాక్టరు...ప్రసాద్! ఆ డాక్టరుగారితో కన్సల్టేషను మాత్రమే చాలనుకొంటా! ప్రిస్క్రిప్షను...ట్రీటుమెంటు అక్కరలేదు. జబ్బు పత్తా లేకుండా పోతుంది, ఏమంటావే?'

'అబ్బ! పోవే! నువ్వు ... నీ పరిహాసాలూ...! నేనెంత బాధపడుతున్నాను? నీకేమో న[illegible] ఉంది...'

[illegible] బాధతో. వాణి [illegible] ఆగిపోయింది. తన చేతి రుమాలుతో నా కళ్ళు ఒత్తుతూ 'నన్ను మన్నించు రేఖా...! నిజంగా నీవెంత అదృష్టవంతురాలవు. నీ మనసెరిగి నిన్ను పువ్వులలో పెట్టి పూజించే ప్రియుడు లభించాడు. ప్రసాదు క్రొత్తగా హాస్పిటలుకు వెళ్లిన రోజులలో ఎంతో చురుకుగా నవ్వుతూ పేలుతూ ప్రసాదు సహచర్యంలో రోగులకు సేవచేసే దానివి మీ యిద్దరినీ చూస్తూ ఒక ప్రక్క ఆనందంతో ...



మరొక ప్రక్క ఏదో తెలియని అసూయతో ఉక్కిరిబిక్కిరై చూస్తూండేదాన్ని. అటువంటి సన్ను యిప్పుడు ఈ స్థితిలో చూడాలంటే నిజంగా బాధగానే ఉంది రేఖా! అయినా ధైర్యం తెచ్చుకోవాలి. గుండె దిటవు పరచుకోవాలి. ఏం చేస్తాం...? ప్రసాద్ నిజంగా ధన్యుడు. ఈ విపత్కర సమయంలో దేశానికి సేవ చేయడానికి ధైర్యంతో ముందంజ వేశాడు. గాయపడే సైనికుల గాయాలను మానసికంగా, భౌతికంగా మాన్పుతున్నాడు. ప్రసాదు గురించి మా క్లాసుమేటు రవి వ్రాశాడు మొన్న. అతను కూడా ప్రసాదుతోపాటే రిక్రూటయ్యాడు.

'ఏమిటీ! రవి...! మిస్టర్ రవి...అతను కూడా ఫ్రంట్‌కు వెళ్ళాడా...? అంత సున్నితమైన వ్యక్తి...విలాస పురుషుడు. ఎలా వెళ్ళగలిగాడబ్బా ...? ఆశ్చర్యంగా ఉందే...!'

'అంతా ప్రసాదు సహచర్యం! సత్సాంగత్య ఫలితం ... యిద్దరూ స్నేహితులు. ఎప్పుడు కూడపలుకుకున్నారో? ఏమో? మనిద్దరిని ఒంటరివాళ్ళనుచేసి వారిద్దరు పరారయ్యారు. ప్రసాద్ వెళ్ళేటప్పుడు అందరికీ చెప్పి, అందరివద్దా శలవు తీసుకొని వెళ్ళాడు. కాని...రవి...? మూడవ కంటికి కూడా తెలియకుండా వెళ్ళాడు. అతనికోసం వాళ్ళ యింటికి వెళ్ళాను. అతని తల్లి తండ్రులు ఎంతో బాధపడుతూ రవి వ్రాసిన ఉత్తరం చూపించారు. తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. పెద్ద ఆస్తి. ఆ వృద్ధ దంపతులు పుత్ర వియోగం భరించలేక గొల్లుమన్నారు. మొదట్లో అచూకీ తెలియక గాభరాపడి, బంధువులందరి యిళ్ళకు ఉత్తరాలు వ్రాశారు. ఎక్కడా లేడని తెలిసి భయపడి పోలీసు రిపోర్టు యివ్వాలని అనుకుంటూ ఉండగా రవి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. కొంత ఊరట...! మన 'ఎకు శాంతి...! ఏమైనా దొంగ దొంగే!'

'అసలైతే నీ పరిస్థితి కూడా నా పరిస్థితికి తోడుగానే ఉందన్నమాట! నీవు సంపుకుండలా అలా ఎలా ఉండగలుగుతున్నావే వాణీ? నాకు మాత్రం అయోమయంగా ఉంది. నీలా నేను తొణకని కడవలా ఉండలేకపోతున్నాను. అబ్బ...! ప్రసాదు ఆలోచనలు తలపుకు వచ్చేసరికి నాకేమీ తోచడంలేదు. ఒక్కసారి వెళ్ళి చూసి రావాలనిపిస్తూ ఉంది. కాని నాన్నగారు ఒప్పుకోరు. ఏం చేయమంటావే?'

ఆవేదన...ఆవేశం ... భరించలేక వాణి ఒడిలో తల దూర్చాను. వాణి నా వీపుపై మెల్లిగా తట్టుతూ 'పిచ్చి పిల్లా...! ఇంత మాత్రానికే బెంబేలు పడితే ఎలా? రేపు జీవితంలో ఎదుర్కోవలసిన సమస్యలు ఎన్నో...? ధైర్యం కూడతీసుకోవాలి. మనసు దిక్కపట్టుకోవాలి...నాకు తెలుసు నీ హృదయం సున్నితం...అతి కోమలం... అయినా తప్పదు. హృదయాన్ని గట్టి పరచుకో. ఏ వ్యక్తికైనా చేతినిండా పని ఉంటే యిటువంటి ఆలోచనలు చాలావరకు దూరమవౌతాయి. నీవేవిధా అనుకోకుండా ఉంటే నీకో చిన్న సలహా! ప్రతిరోజూ నర్సింగ్ హోంకు వెళ్ళు...నాన్నగారికి తోడుగా

అత్యాశ — ధమ్మపథం



— బులుసు వెంకటరమణయ్య

మానవజన్మ ఎత్తినవారికి ఆశ అనేది ఉండకుండా ఉండదు. ఆశ లేకపోతే జీవితం గడపడమే కష్టం. కాని—అత్యాశ వుండకూడదు. దానివల్ల కోరిక నెరవేరదు సరిగదా. శారీరకంగానూ, మానసికంగానూ ఎంతో బాధపడవలసి వస్తుంది.

ఈ విధంగా అత్యాశపడి విఫలమనోరథుడైన ఒకవ్యక్తి తన అవస్థను ఇలా చెప్పుకుంటున్నాడు—

'భోగా న భుక్తాః వయమేవ భుక్తాః
తపో న తప్తం వయమేవ తప్తాః,
కాలో న యాతో వయమేవ యాతాః
తృష్ణా న జీర్ణా వయమేవజీర్ణాః.'

'మేము భోగాలను అనుభవించడంలేదు. దురంతమైన చింతయే మమ్ము మింగివేసింది. అత్యాశవల్ల మనస్సు నిలకడగా వుండలేదు. అందువల్ల స్థిరమైన మనస్సువల్లనే సాధ్యమయే తపస్సు చెయ్యడం మాకు సాధ్యంకాక పోయింది. తపసు చెయ్యలేదు కాని మేమే తపించిపోయాము. తృష్ణమూలంగా కాలాన్ని గడవడం చాలా కష్టమైపోయింది. మేమే జీవితపు అంతిమ కాలానికి వచ్చినట్లు తోస్తున్నది. మా తృష్ణమాత్ర శిథిలమై జీర్ణంకాలేదు. అది మామూలుగానే ఉన్నది. మేము మాత్రం దానిమూలంగా జీర్ణించిపోయాం' అని దీని అభిప్రాయం.

అతి తృష్ణవల్ల కలిగే అనర్థాలని ఇందులో సంగ్రహంగా వివరించబడినవి,

తృష్ణను విడిచిపెట్టడంవల్ల కలిగే సుఖమే సుఖాలన్నింటిలోనూ చాలా గొప్పది.

'యచ్చ కామసుఖంలోకే
యచ్చ దివ్యం మహత్సుఖమ్,
తృష్ణాక్షయ సుఖస్యైతే
నార్హతః షోడశీం కళామ్.'

లోకంలోని సుఖాల్లో కామసుఖం ప్రసిద్ధమయింది. అంతకంటే గొప్పది దేవలోక సంబంధమై, మహత్తయిన సుఖము. ఆ సుఖాలు రెండున్నూ అత్యాశను విడిచిపెట్టినందువల్ల కలిగే సుఖంలోని పదహారోవంతుకూడా సాటిరావు — అని దీని అభిప్రాయం.

అందువల్ల అనేకవిధాలుగా జీవితాన్ని చిక్కులపాలుచేసే అత్యాశను విడువడానికి ప్రయత్నం చెయ్యడం మేలైనది.

పని చెయ్యి. రోగులకు దయార్ద్ర హృదయంతో సేవ చెయ్యి. ఆ పనిలో ఆత్మతృప్తి ...ఆనందం కలుగుతుంది. ఈ నీ పరిస్థితి కొంత మెరుగవుతుంది. ఏమంటావ్?' పై మాటలంటూ నన్ను మెల్లిగా తట్టిలేపింది వాణి—

నా కళ్ళలోకి సానుభూతితో... దీనంగా చూసింది. నేను ప్రసాదు తలపుతో పులకించిపోతూ... వియోగం వల్ల బాధపడుతూ ఉక్కిరి బిక్కిరవుతున్నాను.

'వాణి, ఈ పరిస్థితితో రోగులకు ఎలా సేవచేయగలను? డాక్టరే ఒక పేషంటుగా మారినప్పుడు అతని వైద్యంరోగులకు ఎంత వరకు క్షేమం? అందుకే నేను నర్సింగ్ హోంకు వెళ్ళడంలేదు అయినా నీమాటలు కూడా కొంతవరకు బాగానే ఉన్నాయి. మనసు కూడతీసుకోవడానికి ప్రయత్నిస్తాను. నాన్నగారికి తోడ్పడతాను. తప్పకుండా నీ సలహా పాటిస్తాను.'

'నా పిచ్చిరేఖా!'

నన్ను దగ్గరకు తీసుకొని లాలించింది వాణి. ఆ క్షణంలో నాకు అక్కలేని కొరత తీరినట్లనిపించింది. ఆసంగతే పైకన్నాను. మరింత దగ్గరకు తీసుకుంది నన్ను. ఆ విధంగా ఎంతకాలం గడిచిందో ఏమో? మా స్నేహితురాళ్ళంతా కలకలంగా మావైపే వస్తున్నారు. ఆ సందడికి యిద్దరమూ బాహ్యప్రపంచంలోకి వచ్చా[illegible] ఒంటిగంట కావచ్చింది. ఆకలిమంటే[illegible]...!


అందరమూ నవ్వుతూ[illegible] భోజనాలు పూర్తిచేశాం. నా[illegible] కొంతసేపు విశ్రాంతిగా నిద్రపో[illegible], నేను. నా ముఖంలోకి తదేకంగా చూస్తూ వాణి కూడా ఏవేవో ఆలోచనలో మునిగిపోయినట్లు తోచింది నాకు,

సాయంత్రంకాగానే అందరమూ యింటికి వెళ్లే హడావుడిలో మునిగిపోయాం. సామాన్లు సర్దుకొని అన్నింటిని కార్లలోకి చేర్చాం.

చివరిసారిగా నన్ను హెచ్చరిస్తూ తన కారులోకి వెళ్ళి కూర్చుంది వాణి. నాకారు వైపు నడిచాను నేను—

(ఇంకా ఉంది)

కలిసి పయనించటం లాభదాయకం!



మీరు ఒక గుంపుగా ప్రయాణం చేస్తే ఎయిర్-ఇండియా వారి అఫినిటీ గ్రూప్ స్కీము క్రింద తక్కువ, చాలా తక్కువ ఛార్జీలు చెల్లించవలసి ఉండును.

ఎటువంటి గుంపులు ఇందుకు అర్హులు ?

మీ గుంపులో కనీసం 15 మంది సభ్యులైనా ఉండాలి. మీరంతా కనీసం 6 మాసాల పాటైనా ఒకే స్కూలు/కాలేజి, ఇన్‌స్టిట్యూట్, ఫర్మ్, క్లబ్, సొసైటీ, కార్పొరేషన్, అసోసియేషన్ లేక సమాఖ్యకు చెందినవారై ఉండాలి.

ఎటువంటి ప్రయోజనానికి ?

ఒక కాన్ఫరెన్స్ లేక కన్వెన్షన్‌కు హాజరవ్వటానికి గాని లేక కులాసా కోసం గాని మీరు ప్రయాణం చెయ్యదలచినట్లైతే మీకా తగ్గింపు సదుపాయం లభించగలదు. ఎయిర్-ఇండియా మీ గుంపులో భాగముగా మీ భార్య/భర్త మరియు పిల్లలను కూడా చేర్చటానికి అంగీకరించగలదు. నిజంగా మీరు ఎంతో డబ్బు—కొన్ని సెక్టర్లలో ఒక్కొక్క ఛార్జీ మీద రు. 2000 లకు పైగా—ఆదా చేసుకోగల్గుతారు.

వీటిని గురించి మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి. గ్రూప్ ఇంక్లూజివ్ టూర్ స్కీము క్రింద కలిసి ప్రయాణం చేసే 10 మంది గల గుంపుకు విమాన ఛార్జీలలో, హోటల్ బుక్కింగులలో, వివిధ ప్రదేశాలను చూడటానికి ఏర్పాటుచేసిన టూర్లలో తక్కువ రేట్ల ప్రయోజనం మీకు లభిస్తుంది. మీ ట్రావెల్ ఏజెంటు 21 రోజుల యూరపు పర్యటనను కేవలం రు. 5,600లకు మాత్రమే ఏర్పాటుచేయగలడు.

మీ స్థానిక ఎయిర్-ఇండియా ఆఫీసు లేక మీ ట్రావెల్ ఏజెంటును పూర్తి వివరాలకై సంప్రదించండి. కలిసి ప్రయాణం చేయటం ఎంతో లాభదాయకమని మీరు తెలుసుకోగల్గుతారు.


ఎయిర్-ఇండియా
మిమ్మల్ని ప్రేమించే ఎయిర్‌లైన్

పెదకథ



గాలిలో దీపాలు

పవని నిర్మల ప్రభావతి



'ఆడుది అన్నిరంగాల్లోనూ ముందు కొచ్చేస్తోంది' అని ఎన్నో గొంతులు ఒక వైపునించీ ఘోషిస్తోనే ఉన్నాయి.

మరోవైపు నించి మనను కలచివేసే దారుణాలు స్త్రీ పట్ల జరిగిపోతూనే ఉన్నాయి.

ఏది నిజం? ఏది అబద్ధం? ఏవరు వీటికి కారణం? పురుషుడు! ఔను. మగవాడొక్కడే. ఆడదాన్ని అందల మెక్కించాలన్నా అధోగతికి తోసివేయాలన్నా అతడొక్కడే సమర్థుడు.

ప్రాణముండీ, ఆలోచన వుండీ. అతని కుయుక్తులకో, శారీరక బలానికో లొంగిపోయి, అతనెలా ఆడమంటే అలా ఆడి దాసోహమనే మరబొమ్మగా మారిపోతూంది ఆడుది.



యావత్తు మగజాతి మనస్సు విశాలం చేసుకుంటేనే తప్ప ఈ అన్యాయానికిక అంతం లేదు

* * *

వరలక్ష్మి నా చిన్ననాటి నేస్తం. అలనాటి మా ఆటపాటలన్నీ నాకింకా జ్ఞాపకమే. జనార్ధనస్వామి కోవెల్లో పొగడ పూలేరుకోవాలన్నా, వేణుగోపాలస్వామి ఆలయంలో పున్నాగపూలు రాల్చుకోవాలన్నా ఇద్దరం జతగా వెళ్లేవాళ్లం.

తమ్మిలేటి మెత్తని, తెల్లని ఇసుకలో పిచికగూళ్లు కట్టుకునేవాళ్లం; మెట్ల కింద సామాన్లగదిలో బొమ్మలపెళ్లిళ్లు చేసుకునేవాళ్ళం; తను బెల్లం ముక్క తెచ్చినా, నేను మైసూర్‌పాక్ తెచ్చినా సమంగా పంచుకునేవాళ్లం.

జడ్జీగారి మనవరాలినీ, ప్లీడరుగారి గారాబాల కుమార్తెనూ నేను; విస్తరాకులు కుట్టీ అప్పడాలు వత్తీ అవసరమయినవాళ్లకి వంటలక్కపని చేసీ బతుకీడుస్తున్న తాయారమ్మ కూతురు వరలక్ష్మి.

ఈ అంతస్తుల హెచ్చుతగ్గులేవీ మా మైత్రికి అడ్డుగోడలు కాలేదు. ఎవరూ మా స్నేహానికి ఆటంకాలు చెప్పలేదు.

ఒకప్పుడు తాతగారి హయాంలో జడ్జీగారి భార్యామణి హోదా వెళ్లబోసిన బామ్మ మటుకు అప్పుడప్పుడూ ముక్కు విరుచుకుంటూ సణుగుతుండేది.

నాన్నగారు గాంధి తత్వాన్ని జీర్ణించుకున్న మనిషి అవటంచేతనూ, ఇక అమ్మయితే నాన్నగారు ప్రేమించి పెళ్లి చేసుకున్న ఒక పేద గుమాస్తా కూతురు కావటంచేతనూ, వారిద్దరూ ఆవిడ గొణుగుడును అంతగా పట్టించుకునేవారు కాదు.

నేను సరే; నా స్కూలు మిత్రురాళ్ల మోస్తరుగా కాక నా నాయకత్వాన్ని మారాడక మన్నించే వరలక్ష్మి చెలిమిని ఏ పరిస్థితుల్లోనూ ఒదులుకోవాలనుకునే దాన్ని కాదు.

* * *

మా కాలనీ కట్టిన కొత్తల్లో పంపులు ఉండేవి కావు. నూతినీళ్లు చప్పగా వుండి ఎన్ని తాగినా దాహం తీరేది కాదు.

ఏ వూరి నించి వచ్చిందో కానీ, డాక్టరు కామేశ్వరరావుగారి ఇంట్లో పెళ్లి వంటకని వచ్చిన తాయారమ్మ ఇక్కడి నీటి ఎద్దడిని బ్రతుకు తెరువుగా మార్చుకున్నది.

కాలనీకి దాదాపు నాలుగు ఫర్లాంగుల దూరాన శనివారప్పేట మలుపులో వున్న పంపు దగ్గర్నించీ మంచినీళ్లు తెచ్చిపెట్టే షరతుమీద వాడిక ఇళ్లు పదిపన్నెండు కుదుర్చుకుని ఇక్కడే స్థిరపడిపోయింది.

అప్పటికి అయిదేళ్ల పిల్లట వరలక్ష్మి. తడిబట్ట కట్టుకుని మడినీళ్లు చేరబోసే

తల్లితోపాటు, సగం పరుగూ, సగం నడకతో వెంబడిస్తూ తిరుగుతుండేది.

మా కాలనీకి పక్కనే పోరంబోకు స్థలాలు ఆక్రమించుకుని చాలామంది పూరిళ్లు వేసుకుని కాపురాలు ఉంటూండేవారు. వారిలో కూరలమ్ముకునే గవరలు మొదలు పౌరోహిత్యం చేసుకునే బ్రాహ్మల వరకూ నానారకాలవారూ ఉండేవారు.

మొదట్లో ఆ పూరి కొంపల్లోనే కాపురముంటున్న శివాలయం పూజారి సోమావధాన్లుగారి ఇంట్లో వో వసారాగది అద్దెకు తీసుకుని అక్కడే నాలుగ్గింజలు ఉడకేసుకుంటూండేది. తరవాత ఈ పోరంబోకు స్థలాలకు పట్టాలు ఇస్తారన్న గాలివార్త విన్నాక తనూ ఆ పక్కనే వో చిన్న జాగా కూడగట్టుకుంది మెళ్లోవున్న ఒంటిపేట కాశికాయగుళ్ల గొలుసుని, పాలమ్మికొనే పైడమ్మ దగ్గర తాకట్టుపెట్టి రెండువందలు తెచ్చుకుంది.

'తాటాకులూ, ద్వారబందాలూ, నల్లమట్టీ—వీటికే రెండువందల రూపాయలూ చెల్లిపోయాయమ్మా' అని మాకు మంచినీళ్ళు పొయ్యటానికి వచ్చినప్పుడు తాయారమ్మ మా అమ్మతో చెప్పుకుని విచారపడటం నాకు లీలగా జ్ఞాపకమున్నది.

కూలి భరించే స్తోమతులేక మధ్యాహ్నం పూట తిండి తినటానికి వచ్చిన ఏ పనివాణ్నో, మళ్లీవాడు పనిలోకి వెళ్లేలోగా వో గంట తనపని చేసిపెట్టమని బతిమలాడుకునేది. 'నాయన్నాయన మగదిక్కులేనిదాన్ని; పసిదాని మొహం చూసి ఈ సాయంచేసి పెట్టు నాయనా' అని కాళ్లావేళ్లాపడితే, ఆవిడమాట తీసెయ్యలేక, ఆవిడచేతిలోపెట్టే,పావలాఅర్ధాకే సంతృప్తిపడి వచ్చేవాళ్లు ఎవరో ఒకరు.

వాళ్లు మిడతవేస్తుంటే తను మట్టి అందించీ, కప్పువేస్తుంటే ఆకులందించీ, మగపనీ, ఆడపనీ అనే తేడా లేకుండా కష్టపడింది.

చీకటితో బిందె భుజాన పెట్టుకుంటే నీళ్లమోత పూర్తయ్యేసరికి మిట్టమధ్యాహ్నమయ్యేది. వంట చేసుకుని రెండుముద్దలు నోట గొట్టుకునేదో లేదో మళ్లీ ఇంటిపనికి నడుం వంచి, ఆ ఇంటికో ఆకారం వచ్చేదాకా ఆవిడెంతో శ్రమపడింది పాపం.

* * *

వరలక్ష్మికీ నాకూ జట్టు విచిత్రంగా కలిసింది. మా ఇంటికి వో వందగజాల దూరంలోనే వుండేది వాళ్ల ఇల్లు. మా పెరటి తలుపుతీస్తే వాళ్ల ముంగిట్లో జరిగేదంతా స్పష్టంగా కనిపించేది.

మధ్యాహ్నం భోం చేశాక వో కునుకు తియ్యటం మా బామ్మ కలవాటు; సరిగ్గా అప్పుడే ఇల్లెగిరిపొయ్యేలా అల్లరి చెయ్యటం నా కలవాటు. అత్తగారికి నిద్రాభంగం కాకుండా చూడాలిసిన బాధ్యత కోడలిది కదామరి! అమ్మ నా నోరునొక్కే వుపాయం కానక, నాకూ జోకొట్టాలని ప్రయత్నించేది. ఆవిడ బారినుంచి తప్పించుకుని పెరటివైపు జారుకునే దాన్నినేను.

పెరటిగుమ్మం తలుపు తీసుకు కూర్చుంటే తాయారమ్మ వాకిట్లో పచ్చమట్టి అడుసు తొక్కడం, వరలక్ష్మి చిన్న చెంబుతో నీళ్లు తెచ్చి అడుసులో పోస్తూ తల్లికి సాయం చేస్తూండటం, నిలబెట్టిన గోడలకి పచ్చమట్టీ పేడా కలిపి అలకడం, అలికిన గోడలకి సుద్దనానబెట్టి వెల్లవెయ్యటం, చూస్తూండగానే నల్లటి మట్టిగోడలు తెల్లగా వెండల్లే మెరిసిపోవటం మహతమాషాగాఉండి దగ్గరగా వెళ్లి చూడాలనే అభిలాషను నాలో కలిగించేవి. నారు తెలియకుండానే నా కాళ్లు టు లాక్కెళ్లేవి.

వరలక్ష్మి నన్ను చూసి చనువుగా నవ్వేది. చెయ్యి పట్టుకుని తీసికెళ్లి వాళ్ల అమ్మా తనూ కలిసి పాతిన జామా, సపోటా, నిమ్మా, కొబ్బరీ మొక్కల్ని వరసాగ్గా చూపించేది. ఇవిగాక కూరగాయల మొక్కలెన్నో పెట్టిందావిడ.

పూజకి కావాలిసిన మందారం, గరుడవర్ధనం తప్ప, మా గార్డెన్‌లో లాగా పేరు కూడా తెలియని క్రోటన్ మొక్కలేవీ వుండేవి కావు వాళ్ల పెరట్లో.

అన్నిటికంటే నన్నాకర్షించినవి ముగ్గులు. పేడతో నున్నగా అలికిన నేలమీద నానేసిన సుద్దతో ఇంచక్కటి ముగ్గులు ఇంటి నిండుగా అందంగా కంటికింపుగా పెట్టేది తాయారమ్మ.

నల్లగా, వో మోస్తరు లావుగా, అనాకారి కాకపోయినా అందంగావుందని మాత్రం చెప్పడానికి వీల్లేని తాయారమ్మ, మోటవేళ్లతో సుందరంగా, సుతారంగా ఒంపులు తిప్పుతూ ముత్యాలు ఒంపుతోందా అన్నట్టు చుక్కల ముగ్గులు పెట్టేస్తుంటే కళ్లార్పకుండా అలేచూడ బుద్ధయ్యేది నాకు.

నాపక్క పక్కనే తిరుగుతో ఆ ముగ్గుల పేర్లూ, వాళ్ళమ్మకు ఇంకా ఏయేం ముగ్గులువచ్చో ఏకరువు పెడుతుండేది వరలక్ష్మి, చేతిలో చాక్లెట్ అయిపోతుందేమోనని, కొద్ది కొద్దిగా చీకే పసిపిల్లాడిలా, నన్ను మరి కొంచెంసేపు వాళ్లింట్లో నిలుపుకోటానికి తెగ ఆరాటపడేది.

ఆ పిల్ల తేటకళ్లూ, ఆరాధిస్తున్నట్టు నాకేసిచూసే ఆ చూపులూ నాకూ ఇష్టమయ్యాయి.

అలా సన్నసన్నగా ఆరంభమైన మా స్నేహం త్వరలోనే బలపడింది. మధ్యాహ్నంపూటా, సాయంత్రాలూ మా ఆటలకి దొడ్లూ తోటలూ సరిపోయేవి కాదు.

నాలుగయిదేళ్లు గడిచేయి. వరలక్ష్మి ఎలిమెంటరీ స్కూలు చదువుతో ఆపేసింది నేను కాన్వెంటులో చేరాను.

నా స్కూలు డ్రెస్‌కేసీ, ఇంగ్లీషు బుక్స్‌కేసీ, ఆశగా ఆశక్తిగా చూస్తుండేది వరలక్ష్మి.

'వరాన్నికూడా కాన్వెంటులో చేర్చరాదటండీ తాయారమ్మగారూ?' అనేదాన్ని కలిమిలేముల నడుమగల తారతమ్యాలు తెలియక.

'దానికా గీలుంటే నాకడుపు నెందుకు పుడుతుంది తల్లీ...' అని వెలిసిపోయిన నవ్వు నవ్వేదావిడ కూతుర్ని దగ్గరికి తీసుకుంటూ.

పాపం తాయారమ్మ భుక్తి మళ్లీ యిరకాటంలో పడింది. 'ఒకరికి మంచిదయ్యే ఒకపని మరొకరి ప్రాణానికి గొడ్డలిపెట్టుగా తయారవటం లోకధర్మమేమో.'

మునిసిపాలిటీవారి ధర్మమా అని వీధికో పంపు వెలిసింది మాకాలనీలో. ఇళ్లల్లో కూడా పంపులు పెట్టించేసుకున్నారు చాలామంది. తాయారమ్మ నీళ్లవాడికలన్నీ పోయాయి. కూటికే తడుముకుంటున్న ఆస్థితిలో కూతుర్నేం చదివిస్తుందావిడ?

అలాగ వరలక్ష్మి చదువుకి ఆదిలోనే హంసపాదు పడిపోయింది.

లమ్మ సలహామీద పిండిశస్తే అప్పడాలు వత్తిపెట్టడం, పప్పురుబ్బి వడియాలు పెట్టి పెట్టడం, విస్తరాకులు కుట్టి కొట్టుకు వెయ్యడంవంటి పనులు చేస్తో కొంత ఉపాధి కల్పించుకున్నది. దొడ్లో కాసిన కూరగాయలమ్మి కూడా కొంత సంపాదించేది. వంటకి ఎవరింట్లోనైనా కుదురుదామని చూపిందిగానీ దగ్గర ఇళ్లలో

గాలిలో దీపాలు

ఆ అవకాశం లేకపోయింది. దూరపు ఊళ్లకు వెళ్లిరావటం కష్టమని ఆ ఆలోచన మానుకున్నది.

చెదురువాటుగా ఏ చిన్న చిన్న శుభ కార్యాలకో ఆరోజు వంటకు మాత్రం పిలుచుకు వెళ్లేవారు కొందరు. దానాదీనా ఆ రెండు పొట్టలూ నిండటానికి అంత ఇబ్బంది లేకపోయింది.

తాయారమ్మలో ఉన్న సుగుణమేమిటంటే ఎంత కాని కాలమొచ్చినా డీలాపడి ఒకర్ని దేహి అనేదికాదు. రెక్కల్ని నమ్ముకుని గుంభనగా సంసారాన్ని నెట్టుకొచ్చేది. అందరితోనూ మెత్తగా వ్యవహరించేది. అంచేత ఆవిణ్ణి ఎరుగున్న వారందరికీ ఆవిడంటే గౌరవంగా వుండేది. 'నోరు మంచిదయితే వూరు మంచిదవుతుందన్న' సామెతను సార్థకం చేసిందావిడ.

నేను పై తరగతులకు వచ్చాక వరలక్ష్మితో నా ఆటలజోరు తగ్గింది. కాని మామధ్యగల స్నేహానుబంధం సడలలేదు. మాఇరువురి ప్రకృతులూ విభిన్నమైనవి. సముద్రపు అలజడి లాంటి నాకూ, సరోవరతీరపు ప్రశాంతతలాటి వరలక్ష్మికీ లంగరు కుదిరి స్నేహం నిలవటం ఆశ్చర్యమే.

కొంతమంది రూపం అతిసామాన్యంగా వుండి చూపులను ఆకట్టుకోదు. పరీక్షగా చూస్తే ముందస్తుగా కనబడని అందాలేవో దర్శన మిస్తుంటాయి. ఆ కోవకు చెందుతుంది వరలక్ష్మి.

వరలక్ష్మి పెద్ద అందగత్తె కాకపోయినా మెరగ్గావుండే పెద్ద పెద్ద కళ్లూ, నల్లగా ఒత్తుగా పొడుగ్గా పెరిగిన పెద్ద తల కట్టూ, పెట్టని సొమ్ములామెకి.

ముఖ్యంగా వరలక్ష్మిలో నన్నాకర్షించుకున్నది ఆమె సుతిమెత్తని స్వభావం; తల్లి సౌమ్యత పుణికి పుచ్చుకున్నది వరలక్ష్మి. దురుసుగా పరుషంగా ఒక్కమాట విసిరేది కాదు.

ఆ తరువాతది ఆమె గొంతు. సన్నగా, తియ్యగా, భావమొలికే కంఠంతో, అష్టపదులూ, తరంగాలూ, కడుమధురంగా ఆమె పాడుతోంటే, వతు లాలకిస్తున్నట్టూ వెన్నెలలు జాలువారుతున్నట్టూ అనిపించేది.

ఆమె పాటలోని మాధుర్యానికి కట్టుబడిపోయి, సినిమా కొస్తాననీ, షికారు వస్తాననీ, నా ఇతర మిత్రురాండ్రకిచ్చిన వాగ్దానాల నెన్నిటినో మరిచేపోయేదాన్ని. ఎన్నో సాయంత్రాలు మాటలు తక్కువా పాటలు ఎక్కువగా గడిచిపోయేవి మాకు.

'ఎంత అదృష్టవంతురాలివి వరలక్ష్మీ మనసుని వశపరచుకోగల కిన్నెర కంఠం నీకు దేవుడిచ్చిన వరం సుమా' అనేదాన్ని పరవశించిపోతూ.

చిన్నగా నవ్వేది వరలక్ష్మి. తాయారమ్మ మాత్రం దీర్ఘంగా నిట్టూరుస్తూ, 'ఏమదృష్టమో తల్లీ ... ఈ వరాలన్నీ లక్ష్మీదేవి కటాక్షం ముందు దిగదుడుపే కదమ్మా' అనేది.

ఆవిడ బాధ నాకు అర్థమయింది. వరలక్ష్మికి పెళ్లి ఈడు వచ్చిందనీ, తన కాళ్ళూ చేతుల్లో సత్తువ ఉండంగానే వో అయ్య చేతుల్లో పెట్టేస్తే తనభారం తీరిపోతుందనీ, ఈమధ్య ఆవిడ నోటంట చాలాసార్లు వింటోనే ఉన్నాను.

నన్నూ, తననీ అంతగా ఆకట్టుకుంటున్న కూతురి కమ్మని కంఠస్వరమూ, లేడి చూపులు చూసే తేటకళ్లూ అందరినీ సమ్మోహపరచలేవని లోకాన్ని బాగా ఆకళింపు చేసుకున్న తాయారమ్మకు తెలుసు. 'కాకిపిల్ల కాకికి మాత్రమే ముద్దు' అనే సత్యం తెలియని మూఢురాలు కాదావిడ. మరి కూతురు పెళ్ళి ఎలా అయ్యేనా అని ఆమె బెంగెట్టుకోడంలో ఆశ్చర్యం లేదు.

'అప్పుడో రూపాయీ, అప్పుడో రూపాయిగా కూడబెట్టి వో డబ్బాలో వేసుక్నట్టు తాయారమ్మ, అమ్మతో చెబితే, 'అలా చేయవద్దనీ, ఎప్పటికప్పుడు పోస్టాపీసులో వేసి జాగ్రత్త పెట్టమ'నీ అమ్మ సలహా ఇచ్చింది.

ఒక్కటొక్కటి చొప్పున ఎన్ని గింజలు చేరిస్తే వో గాదె నిండేటట్టు? ఆడపిల్ల పెళ్ళంటే మాటలతో వుందా?

అందచందాలూ, విద్యా బుద్ధులూ ఉన్న కన్నెపిల్లను కట్న కానుకలతో సమర్పించుకుంటేనే తప్ప కాళ్ళు కడిగించుకోటానికి ముందుకు రారు ఈనాటి యువకులు. అలాంటి పెళ్ళికొడుకుల ముందు ఏ అర్హతలతో నిలబడగలదు వరలక్ష్మి?

అంద చందాలు అంతంత మాత్రం; చదువా పూజ్యం; ముఖ్యంగా వుండాలిసిన 'విటమిన్ యమ్' బొత్తిగా లేదు. వరలక్ష్మి పెళ్లి ఒక సమస్యే మరి తాయారమ్మకి.

ఏడాదిలో వరలక్ష్మికి రకరకాలయిన సమంధాలొచ్చాయి. శవాలు మోసే బాపతు ఒకటీ, ఆశీర్వచన పనసలు చదివి సంభావనలు వదుక్కొని, బ్రతుకుతున్న రకాలు కొన్నీ, ఫక్తు శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః అని యాయవారం మీదే జీవనం సాగించే రకాలు కొన్నీ...

పెళ్లికొడుకు అనగానే ఏ ఐ. ఏ. యస్. ఆఫీసర్నో...ఏ ఫారిన్ రిటర్న్డు నో మాత్రమే వూహించగలిగే నాకు గంతకు తగ్గ బొంతలన్నట్టు ఈ మోస్తరు రకాలు గూడా ఉంటాయని అప్పుడే తట్టింది.

వీరికి కట్న కానుకలవసరం లేదు. కొబ్బరి బొండంతో పిల్లనప్పగించి వో నమస్కారం చేస్తే చాలు కళ్ళ కద్దుకుంటారు. కానీ ఈ తాడూ బొంగం లేని సమంధాలు తాయారమ్మకేమీ నచ్చలేదు. 'వాళ్ళు తన కంటే గూడా హీనంగా బతుకుతున్నారు. వారి లేమిని పంచుకోడానికి తప్పితే తనబిడ్డ అక్కడ ఏమి బావుకుంటుందీ?' అని ఆవిడ మథనపడేది.

పెళ్లి కావటమే ప్రధానంగా పెట్టుకుని ఏదో ఒక సమంధం లెమ్మని మనసుని సరిపెట్టుకోలేకా, ఇంతకంటే గొప్ప సమంధాలు ఆశించటం తన స్తోమతుకి తగదేమోనని తటపటాయిస్తూనూ తాయారమ్మ సతమతమవుతూ ఉండేది పాపం.

ఇలా అవునూ కాదూ అని ఎటూ నిర్ణయించుకోలేక సంజాటన పడుతూ ఉండగానే మరికొన్ని నెలలు గడిచిపోయాయి.

* * *

నేను బి. యె. మొదటి సంవత్సరం పూర్తిచేశాను. నారం రోజుల జ్వరానికే తనకు స్వర్గారోహణకు టికెట్టొచ్చేసినట్టు తను గాభరా పడిపోయి మమ్మల్ని కంగారు పెట్టేసింది మా బామ్మ.

అది చాలక తన ఆఖరి కోరికంటూ నా పెళ్ళి చేసెయ్యమని పట్టుబట్టి కూర్చుంది.

నా డిగ్రీ చదువుని మధ్యలో ఆపడం ఇష్టంలేదు నాన్నగారికి. కాని బామ్మ మాటల్ని ఉపేక్షించి వూరుకోవటం సాధ్యం కాలేదాయనకు. 'నేనెప్పుడు పుటుక్కుమంటానో? నా ఆత్మకు శాంతిలేకుండా చేస్తావుట్రా' అని నిష్ఠూరాలు మొదలెట్టే

నరికి లొంగిపోయారు.

నెల తిరక్కుండానే ఒక డాక్టరుగారితో నా వివాహం స్థిరపడిపోయింది. వరుడి తరపు పెద్దల బేరసారాల ముందు, నాన్న గారి సంస్కరణాభిలాషని, అభ్యుదయ భావాల్నీ పక్కకు నెట్టక తప్పలేదు. పది వేనువేల కట్నమూ, అలక పానుపు మీద స్కూటరూ, ఇంకా ఇతర లాంఛనాలూ ఒప్పుకుని చిన్నబోయిన వదనంతో ఇల్లు చేరిన నాన్నని చూసి బోసి నోటితో ముసి ముసిగా నవ్వుకుంది బామ్మ; జాలిగ చూసింది అమ్మ.

గాలిలో దీపాలు

'హోరి వెర్రి నాగన్నా! ప్రేమ ప్రేమంటూ నువ్వు బొందలో పడ్డావుగానీ, ఎవరి విలువ వారు రాబట్టుకోని తెలివి తక్కువ వాళ్ళుంటార్రటా నీ పిచ్చిగానీ...' అన్న అర్థం స్పష్టంగా కనిపించింది బామ్మ నవ్వులో.

'అందరూ మీవంటి విశాలహృదయులే ననుకున్నారా? ఎంత అమాయకులండీ' అనే సానుభూతి కురిసింది అమ్మ చూపులో.

పెళ్ళి అయిన మూడవనెలలో అత్తవారింటికి ప్రయాణమయ్యాను. బయలుదేరే ముందు చెప్పిపోదామని తాయారమ్మ ఇంటికి వెళ్ళాను.

ఎప్పుడూ హైహీల్సు వదలని పాదాలకి వచ్చగా పసుపూ, బాల్యాన్ని గడిచిన గుర్తుగా లంగావోణి వదిలి, తప్పనిసరిగా కట్టుకున్న పట్టుచీరా, రెండుజడలకు బదులుగా నిండుగా పూలు ముడిచిన జడా పెద్దాపేరక్కలా తయారయిన నన్ను అతి ఆప్యాయంగా చూసింది తాయారమ్మ.

నీళ్లతోనే తడువుతూన్న ఆవిడ చూపుల్లో ఒకవిధమైన తృష్ణా, ఆవేదనా తొంగిచూసి మాయమయినాయి. నాకు తెలుసు ... వరలక్ష్మిని ఈ రూపంలో చూసుకోవాలనే ఆత్రుతా, ఆకాంక్ష ఆవిడ వదనంలో పసిగట్టిన నేను ఆవిడ కోరిక త్వరలోనే తీరాలని మనసారా కోరుకున్నాను.

రెవికలగుడ్డతో పసుపుకుంకం పెట్టి, త్వరలోనే ఫామిలీ ప్లానింగువాళ్ళ ప్రయత్నం భగ్నం చెయ్యమని ఆశీర్వదిస్తూ వీడ్కోలు చెప్పిందావిడ. నేను వెడుతూంటే వరలక్ష్మి కళ్ళనిండా నీళ్ళు తొణికిసలాడాయి. బరువుగా అయిపోయింది నా మనసు.

* * *

మళ్ళీ మూడునెలల తరవాత నోముల వంకని శ్రావణమాసంలో వచ్చాను మా వాళ్ళింటికి.

వచ్చినరోజునే చల్లని కబురు చెప్పింది అమ్మ. వరలక్ష్మికి సమ్మంధం కుదిరిందట. పదిరోజుల్లో పెళ్ళిట.

'పిల్లాడి దేవూరు? ఏం చదువుకున్నాడు? ఏంచేస్తున్నాడు?' అంటూ లక్షారు ప్రశ్నలు వేస్తే, మా బామ్మ తాపీగా, 'ఆపిల్ల చింతతోనే చిక్కి సగమైపోతుంది తాయారమ్మ. ఆవిడ మొర భగవంతుడు ఆలకించాడు పాపం ... మంచి సంబంధమేనటలే...' అంటూ ఏవేవో సొదకింద చెబుతుందే తప్ప ఎంతకీ అసలు సంగతి వూడిపడనివ్వలేదు బామ్మ.

ఆ విశేషాలన్నీ తెలుసుకోవాలనే వుత్కంఠ నన్ను తొందరపెడుతున్నా మధ్యాహ్నం పూట వెడితే పెళ్ళి పనుల్లో మునిగి వుంటారేమోననీ, సాయంత్రమయితే స్థిమితంగా కూర్చుని సవిస్తరంగా తెలుసుకో వచ్చనే ఆలోచనతో నా ఆత్రుతని అప్పటికి అణుచుకున్నాను.

ఆ సాయంకాలం నేను వెళ్ళేసరికి ఎండిన ఒడియాలు గుడ్డనుండి ఒలుస్తున్నారు తల్లీకూతుళ్ళు. నన్ను చూసి తాయారమ్మ మొహం చాటంతయింది. వరలక్ష్మి తేట కళ్ళు నందివర్ధనం పువ్వుల్లా విప్పారయి.

'మంచి సమయానికి వచ్చావు సుజాతా! ఆత్మీయుల్ని భగవంతుడు పిలవకుండానే పంపుతాడు సుమా! చుట్టపక్కాలు లేని కొరత నిన్ను చూశాక తీరిందమ్మా...మా హితం కోరేదానివి నువ్వేమాకు ఆత్మ బంధవ్వి. వరలక్ష్మిని నువ్వే పెళ్ళికూతురిని చెయ్యాలి' అన్నది తాయారమ్మ ఎంతో అభిమానంగా.

'ఇంతకూ మా గానకోకిలను సొంతం చేసుకోబోతున్న ఆ అదృష్టవంతు డెవరో చెప్పరేం?' అన్నాను నేను నవ్వుతూ.

సన్నజాజులు మాల కడుతోన్న వరలక్ష్మి కంటిరెప్పలు సిగ్గుగా కిందికి వాలాయి.

పిల్లవాడిది విజయవాడ దగ్గర ఏదో పల్లెటూరట ఆట్టే చదువుకున్నవాడు కాదు గానీ, లెక్కా డొక్కా చూసుకోగల తెలివితేటలూ, వ్యవహార జ్ఞానమూ కలవాడే నట. ముఖ్యంగా బోలెడు ఆస్తి పాస్తులు ఉన్నవాడని చెప్పింది తాయారమ్మ.

పది ఎకరాల మాగాణి, పదిహేనెకరాల మెరకా, తమలపాకు తోటలూ, పెద్ద లోగిలి ...ఇన్ని ఉన్న పెద్దమనిషి వరకట్నం మేపాటి కోరివుంటాడా అన్న నా సందేహానికి జవాబు కాని జవాబు చెప్పింది తాయారమ్మ సన్నగా, 'రెండో పెళ్ళివాడు తల్లీ' అంటూ.

ఉలిక్కి పడ్డాను నేను. గుండె లోతుల్లో కళుక్కు మన్నట్టయింది.

మొట్టమొదటిసారిగా వరలక్ష్మిని చూసుకుందుకు వచ్చిన వరుడు విభూతిపిండికట్ల సోమయాజులుగారు నా జ్ఞాపకాల పొరల్లో మెదిలారు.

ప్రథమ, ద్వితీయ కళత్రాలను నష్టపోయి ముచ్చటగా మూడోసారి వివాహ వేదికను అలంకరించేటందుకు ఉత్సాహపడుతోన్న ఆయనకు దాదాపు ఏభై ఏళ్ళకు తక్కువుండవు.

తోమిన రాగి చెంబు బోర్లించినట్టుగా మెరిసే గుండూ, వెనకాల గోష్పాదమంత మేర వెండి జరీ లాంటి జుట్టూ, చొక్కా వేసుకోనందున బాహాటంగా కనబడుతోన్న పెద్ద ఆనబకాయంత బొజ్జా, లావుపాటి యజ్ఞోపవీతమూ, నీర్కావి ఎక్కిన పంచా ఉత్తరీయమూ...ఇదీ ఆయన అవతారం.

మహానగరంలో నీరెండ

అప్పుడే మేలుకున్న ఆకాశం పసిపాప
అమాయికంగా చిందించిన బోసినవ్వులాగ,
ప్రతి ప్రాణిని ఆప్యాయంగా పలకరించి,
ప్రతి అణువుతోను ఆత్మీయంగా మేళవించి,
ఆదరానురాగాలతో అల్లి నల్లిన
కల కల నవ్వింది వేళ,
తొలి సంజెనీరెండ!

బాటలలో తరువులకొమ్మల రెమ్మల మీద,
ప్రతి చిగురాకుమీద, ప్రతి చిన్నారి పువ్వు
మీద,
తోటలలో పసిరి పచ్చని పచ్చికల మీద,
బంతిచేమంతుల మీద, మహాహ్లాదంతో
పరవశించి, మైమరిచి,
పరుగులు పెట్టింది నీరెండ!
ప్రశాంతంగా విస్తరించింది
లేత లేత నీరెండ!

మట్టి గుడిసెల మీద, పెద్ద పెద్ద
కట్టడాల కిటికీల మీద,
మురికి పేటలలో
అట్టడుగు మాలిన్యం మీద,
మహానగరంలో అంతట
పసిమితో, మిసిమితో పరవళ్ళుతొక్కి,
ఆనందలాస్యాలతో నేల నాలుగు వైపుల
అపూర్వ మహేంద్రజాలమై,
అందాలు చిందించింది నీరెండ!

అవనిశీర్షంమీద మహాదర మంగళాక్షతలే
అభివర్షించిందీనాడు,
బంగారు జలతారు తళ తళలతో
మహానగరంలో నీరెండ!

—పి. గణపతిశాస్త్రి.

ఎన్ని సమంధాలు చూసిన అనుభవమో మరి ... మధ్యవర్తి సాయమన్నా లేకుండా తనంతట తానే స్వయంగా విచ్చేశాడాయన.

ఇక ఆయనగారి చాకచక్యమైన సంభాషణా సరళి వినదగ్గది.

తాను నిరతాగ్నిహోత్రుడ్ననీ, తన తాత తండ్రులందరూ వేదాలు చదివి, యాగాలు చేసి సోమయాజులుగా కీర్తిని గడించిన వారేననీ, త్వరలోనే తాను గూడా ఒక యజ్ఞం చేసి పెద్దల త్రోవను అనుసరించాలనే సంకల్పం ఉన్నదనీ తెలియచేశాడు.

తాను చెయ్యబోయే యజ్ఞానికి సోమిదమ్మ అవసరం తప్పనిసరయి ఇలా కన్యాదానం పట్టడానికి సిద్ధమవుతున్నాడట.

ముసలి ముప్పున తను ఈ వివాహానికి ఒడబడినందుక్కారణం, మరొకరు వేలెత్తి చూపేందుకు ఆస్కారం లేకుండా బహు చమత్కారంగా సమర్థించుకున్నాడాయన.

ఈ యజ్ఞ ఫలంతో తనకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, తనకిక పునర్జన్మ వుండబోదనీ సగర్వంగా చెప్పుకున్నాడాయన.

తన స్వార్థంకోసం ఓ కసుగాయ గొంతు తెగ్గొయ్యటానికి వెనకాడని ఘాతుకానికి ఆయన కెలాగూ పుట్టగతులుండవనీ, వేరే యజ్ఞయాగాలు చెయ్యనక్కరలేదనీ చెప్పాలనిపించింది తనకు.

ఓ పక్క కీచకుళ్ళా వరలక్ష్మి వంక ఆకలి చూపులు చూస్తూనే, మరొక పక్క శ్రీరంగ నీతులూ, కల్లబొల్లి కబుర్లూ చెబుతున్న ఆయన నీచత్వానికి అసహ్యమేసింది.

ఆయన ఎదురుగా బలిపీఠం మీద మేక పిల్లలా బెదిరిపోతూ చాప మీద ముడుచుకు కూర్చుంది వరలక్ష్మి. ఆ మహానుభావు డటు గుమ్మం దిగీ దిగ్గానే మోకాళ్ళలో మొహం దూర్చేసి బోరుమన్నది. నాకూ కళ్ళు చెమ్మగిల్లాయి. 'ఆడ పుట్టుక కంటే, అడవిలో మాను పుట్టుక మంచిద'న్న సామెత యథార్థమనిపించిందా సమయంలో

కూతురి ఎలని గుండెకి ఆనించుకుంటూ, 'నీకు పెళ్ళి చేయలేకపోతే పీక పిసికిపాడు నూతిలో తోస్తాను గానీ, ఇటువంటి వాడిచేతిలో పెట్టనమ్మా' అని డగ్గుత్తికతో అనడం తనకు బాగా జ్ఞాపకం.

మరి ఇప్పుడే విపరీతమేమిటీ?

'రెండో పెళ్ళన్న మాటేగానే వయ

స్సెంతో లేదమ్మా ... వరానికి ఈడూ జోడూగానే ఉన్నాడు. రూపురేఖలు గూడా చక్కనివి.' తాయారమ్మ ఎంత నచ్చచెప్ప చూస్తున్నా సంతృప్తిపడలేక అంగీకారం కోసం వరలక్ష్మివైపు చూశాను.

వరలక్ష్మి మెత్తగా నవ్వింది. అంత మృదువుగా నవ్వగలగడం వరలక్ష్మికే చేత నవుతుంది.

ఆ మందహాస మొక్కటిచాలు ఆమె సంపూర్ణంగా ఇష్టపడిందనటానికి నిదర్శనం.

సోమావధాన్లు గారిని బతిమలాడి ఆ పిల్లవాడి గ్రామానికి పంపించాననీ, వాళ్ళస్థితి గతులన్నీ విచారించి వాళ్ళు చెప్పిన ఆస్తి వివరాలన్నీ వాస్తవమని తేల్చుకున్నాకే తాంబూలాలు పుచ్చుకున్నామనీ, పిల్లవాడి తల్లినీ, ముందుభార్యవీ నగకట్టంతా వరలక్ష్మికే పెడతామన్నారనీ, పెళ్ళిఖర్చులు గూడా తామే భరిస్తామన్నారనీ, ఇంకా ఏవేవో చాలాచాలా సంగతులు నేను లేచే వరకూ చెబుతూనే వుంది తాయారమ్మ.

సందెదీపం వెలిగించి బొట్టుపెట్టింది వరలక్ష్మి. నేను వచ్చేస్తుంటే, 'మళ్ళీ వారంనాటికి పెళ్ళికూతుర్ని చేసి' ఆ మర్నాడు అన్నవరం కొండమీద పెళ్ళి చెయ్యాలని వరుడితరపు వారు నిర్ణయించి నట్టు చెప్పింది తాయారమ్మ.

ఈవారం రోజులూ నేను మళ్ళీ వాళ్ళింటికి వెళ్ళటం పడనేలేదు. ఏవో పూజలూ పునస్కారాలూ, నోములూ వ్రతాలూ అంటో, అమ్మా బామ్మా నన్ను వూపిరి తీసుకోనివ్వకుండా రొష్టు పెట్టేసారు.

పూజారి సోమావధాన్లుగారి భార్య వరలక్ష్మిని పెళ్ళికూతుర్ని చేస్తున్నామంటూ పేరంటానికి పిలువ వొచ్చేవరకూ నేను, 'నువ్వే పెళ్ళికూతుర్ని చెయ్యాలి సుమా' అన్న తాయారమ్మగారి అభ్యర్థనమాటే మరిచిపోయాను. నామతి మరుపుకి ఎంతగానో నొచ్చుకుని బాధపడ్డాను.

మర్నాడు, 'ఇదెక్కడి చుట్టరికమమ్మా' అని బామ్మ గొణుక్కుంటున్నా లక్ష్య పెట్టకుండా, వోపట్టుచీరా, పళ్ళూ పూలూ తెప్పించి వరలక్ష్మికి పట్టుకెళ్ళాను.

ఇంటిముందు నాలుగు రాటలు పాతి, కొబ్బరాకులతో వేసిన చిన్నపందిరీ, రాటలకి కట్టిన అరిటిచెట్లు, గుమ్మాలకి మామిడాకు తోరణాలూ, గడపలకి పసుపు కుంకుమలూ, అటూ ఇటూ తిరుగాడే ఇరుగుపొరుగు నలుగురు ముత్తయిదువులతో తాయారమ్మ ఇల్లు కల కల్లాడుతోంది.

తాయారమ్మ చెప్పినట్టే ఆమెబంధువు లెవరూ రాలేదు. అసలు దగ్గర బంధువులు అని చెప్పుకోదగ్గవాళ్ళు ఆమెకేనాడో గతించి పోయారట. ఎక్కడో బీరకాయపీచు దూరపుచుట్టాలకు నీళ్ళమోసేఈవిడంటే నిరసనా నిర్లక్ష్యమూనట. అంచేత వాళ్ళు రాకపోవటాన్నిగురించి అంతగా పట్టించుకో లేదు తాయారమ్మ.

కల్యాణం బొట్టూ బుగ్గనచుక్కా వరలక్ష్మికి పెళ్ళికళ తెచ్చాయి. పసుపు కొట్టి హారతిచ్చాక, కాళ్ళకు నమస్కరిస్తున్న కూతురితలపై అక్షింతలుంచుతూ కళ్ళొత్తుకున్నది తాయారమ్మ.

ఇన్నాళ్ళకు తన వాంఛితం నెరవేరుతోన్న సంతృప్తికి చిహ్నాలే ఆ ఆనందాశ్రువులు.

నన్ను పెళ్ళికి అన్నవరం రమ్మని తాయారమ్మ మరీ మరీ ప్రాధేయ పడింది.

కాని బామ్మకు జడిసి అమ్మ నన్ను వెళ్ళనియ్యలేదు. సోమావధాన్లుగారి కుటుంబం మాత్రం వెళ్ళారట. బహుశా రెండవ పెళ్ళి అయినందువల్లనేమో, మగపెళ్ళి వారుకూడా నలుగురైదుగురు మాత్రమే వచ్చారని తరవాత తెలిసింది.

అన్నవరం దేవుని సన్నిధిలో వివాహమైన అనంతరం అట్నించి అటే వరలక్ష్మిని మూడు నిద్రలకు అత్తవారింటికి తీసుకు వెళ్ళారు. మళ్ళీ వాళ్ళు మనుగుడుపులకు వచ్చినప్పుడు చూశాను వరలక్ష్మి పెనిమిటి కేశవరావుని. మనిషి ఎర్రగా ఎత్తుగా చూపులకు బాగానే వున్నాడు. వ్యవసాయప్పనులలో మెలిగేవాడవటంవల్ల కాబోలు వయసుకు మించిన మోటుతనం కనబడుతోంది. పంచెం చురుకుపాలు తక్కువగా మందకొడిగా కనిపించాడు. అప్పుడే నిద్రలేచిన బిన్నకస్తుడిలా ఉన్నాడు.

వరలక్ష్మి కూడా వంటినిండా ఇన్ని నగలు దిగేసుకుని, నేత జరీ చీర కట్టుకుని వెనకటి నాజూకుతనం కోల్పోయింది. ఏది ఏమైనా అనుకోని అంతస్తులు అందుకున్న వరలక్ష్మి చాలా అదృష్టవంతురాలనిపించి సంతోషపడ్డాను.

పెళ్ళికొడుకు వెంట అతని మేనమామ వచ్చాడు. ఆయన పేరు నాగభూషణమట. ఆయన గురించి తాయారమ్మ చాలా ఘనంగా చెప్పింది.

వరలక్ష్మి పెనిమిటికి చిన్నప్పుడే తల్లీ తండ్రీ పోతే, అంత ఆస్తిని దాయాదుల పాలుగాకుండా కాపాడి నిలబెట్టింది ఈ పుణ్యాత్ముడేనట. అప్పగారి కుటుంబం కోసం ఆయన త్యాగం ఎంత దూరం పోయిందంటే, కోర్టుల చుట్టూ తిరగటం, పిల్లవాడి సంరక్షణ చూడటం, ఈ జంజాటంలోపడి ఆయన పెళ్ళి కూడా మానుకున్నాడట. వ్యవహారాలన్నీ కుదుటపడి పిల్లవాడు కాస్త ఎదిగేసరికి ఆయన వయసు మళ్ళిపోయింది. ఇక ఇప్పుడీ మేనల్లుడే తన కొడుకనుకుంటూ, అతని మంచి సెబ్బరా, పెళ్ళి పేరంటమూ చూస్తూ ఇతనితోనే ఉండిపోయాడట.

ఆయన చరిత్ర విన్నప్పుడు కలిగిన సద్భావం, ఆయన్ని చూసినప్పుడు కలగలేదు నాకు. కోపదారీ, కఠినుడూ, మొండివాడూ అనిపించింది చూడగానే. ఆయన పెద్దరికంలో సాత్వికురాలయిన వరలక్ష్మి సుఖపడగలదా అని సందేహపడ్డాను.

నా మనసులోని ఈ భావాన్ని ఉండబట్టలేక అమ్మ ముందు వెలిబుచ్చాను.

'ని మొహం! ముఖ కవళికలు కఠినంగా ఉన్నంత మాత్రాన మనసు మెత్తనిది కాదని అంచనా వెయ్యకూడదు. పైకి గంగిగోవుల్లా వుంటూ గొంతులు కోసేవాళ్ళు లేరూ ?' అన్నది.


'ఒకరిని చూస్తే పెట్టబుద్ధీ ఒకరిని చూస్తే మొట్టబుద్ధీ అవుతుందంటారు ఇందుకనే కాబోలు. లేకుంటే భీష్ముడంతటి వాడని విని కూడా నాకా చెడ్డ వూహ లెందుక్కలగాలి ?'

వరలక్ష్మిని నెల లోపలే కాపురానికి తీసుకువెళ్ళారు. పెళ్ళి ఖర్చు అంతగా అవలేదు కాబట్టి పెళ్ళికని దాచిన సొమ్ముతో నాలుగు చీరలూ, దుప్పట్లూ, తువ్వాళ్ళూ అంటూ తనకు తోచిన వస్తువులేవో కొని కూతురికి ఉన్నంతలోనే సారెపెట్టి పంపింది తాయారమ్మ.

శ్రావణమాసం వెళ్ళటంవల్ల నేనూ ఆ తరవాత ఎక్కువరోజులు వుండలేదు.

(ఇంకా ఉంది)

భాస్కరరెడ్డి యొక్క కోళ్ల పెంపకం- యూనియన్ బ్యాంక్ ఆర్థిక సహాయం మరియు నిపుణుల సలహాతో దాని అభివృద్ధికి సహాయ పడింది.



యూనియన్ బ్యాంక్ కు ఆశాపూరిత వ్యక్తులంటే సాను భూతి అంతేకాకుండా అటువంటి వారికి ప్రత్యక్షంగా సహాయం చేస్తుంది

భాస్కరరెడ్డి తను పట్టభద్రత పొందిన చాలాసంవత్సరాల వరకు ఉద్యోగం పొందలేక పోయాడు. చివరికి అతను కోళ్ల పెంపకంలో శిక్షణ పొంది. చిన్న ప్రమాణంలో కోళ్ల పెంప కాన్ని ఆరంభించాలని నిర్ణయించాడు కాని కొద్దిగా మొదలు పెట్టేందుకైనా అతనికి డబ్బు అవసరం. దానిని ఎలా చేరదీయడం? ఈ సమస్య యూనియన్ బ్యాంక్ తీర్చింది. సులభ వాయిదాలలో తీర్చుకోగల అప్పుతో. సాంకేతిక సలహా సంప్రతింపులతో నేడు భాస్కరరెడ్డి 1500 పక్షులు మరియు సకల సాధనాలతో గూడిన కోళ్ల పెంపకం లాభదాయకంగా ఎంతో గర్వంతో నిర్వహిస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక పట్టభద్రుడైన నిరుద్యోగి జీవితాన్ని మార్చివేసింది. యూనియన్ బ్యాంక్ మీకు గూడా సహాయ పడాలని కోరుతోంది. మీ సమీపంలో ఉండే యూనియన్ బ్యాంక్ బ్రాంచికి వెళ్లి మీకు స్నేహపాత్రుడైన మా ఏజంటును కలుసుకోండి. ఆయన మీకు సులభ అప్పు పథకాలు వివిధరకాల వృత్తి సంబంధ అవసరాల కోసం దొరకగలే అప్పుల వివరాలు చెప్ప గలరు. మరియు ఆయన ద్వారా ఆచరణలో సంప్రతింపులు మరియు సాంకేతిక సలహా నిపుణులైన మా ఫీల్డ్ ఆఫీసర్ల బృందంనుంచి లభించే సాంకేతిక సలహా కూడా లభిస్తుంది. మీ సమస్య ఏదైనా, వచ్చి మాకు తెలియ పరచండి. యూనియన్ బ్యాంక్ మీకు సహాయపడనీయండి.


యూనియన్ బ్యాంకు ప్రజలకు సహాయపడును

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు: 66/80, బొంబాయి సమాచార్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1
కస్టోడియన్: పి. ఎఫ్. గద్దా

ASP/UBI/SP-63-A

సీరియల్



పరిమి సోమశేఖర్

జరిగిన కథ

కాంతారావు పెళ్ళయిన దగ్గర్నుంచి హనీమూన్‌కి వెళ్ళాలనుకుంటున్నాడు. ఇద్దరు పిల్లలు కలిగినా అతని ఆశ తీరలేదు. అనుకోకుండా వచ్చిన డబ్బుతో పిల్లలతోసహా ప్రేమయాత్రకి బయల్దేరి తీరాలి అనుకున్నాడు. అతని కోరిక కళ్యాణిని మొదట్లో ఆశ్చర్యపరిచినా — ఆ ప్రయాణం ఆమెకి ఆనందమే. బయల్దేరదామంటే బయల్దేరదామనుకున్నారు. రైల్లో ప్రయాణంచేస్తూ భార్యాభర్త లిద్దరూ ఆయాత్రలోని ఆనందాన్ని అనుభవించారు. వారి మొదటి మజిలీ తిరుపతిలో. తిరుపతిలో దైవ దర్శనాన్ని ముగించుకుని ఆకాశగంగ వద్దకి వెళ్లారు. అక్కడ కల్యాణి అన్న మాటలు కాంతారావుకి బాధ కల్గిస్తాయి.

6

కళ్యాణి చదువుకునె రోజుల్లో గేయాలు కథలు వ్రాస్తుండేది. ఆమె తన స్టూడెంటుగా ఉన్నప్పుడు వాటిని చూసి తను మెచ్చుకునేవాడు కూడాను. కాని పెళ్లయిన తరువాత వెంట వెంటనే పిల్లలు పుట్టుకొచ్చి బాధ్యతలు నెత్తిమీద పడి ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే వ్రాయాలన్న ఆలోచన కళ్యాణికి కాని ఆమెలోని రచయిత్రిని ప్రోత్సహించాలన్న ఆలోచన కాంతారావుకిగాని కలగనేలేదు. ఆమె బాధ పడుతూ అన్నమాటల్లో కొంత సత్యంలేక పోలేదు. కాని దానికంతటికీ బాధ్యత తనదేనని ఆమె ఆరోపించటం చాలా అన్యాయమనిపించింది అతనికి.

అందుకే ముఖం చిన్నబుచ్చుకుని మాట్లాడకుండా వెనక్కుతిరిగి నడవటం మొదలెట్టేడు. కళ్యాణి అతని ననుసరించింది. భర్త ముఖం చిన్నబుచ్చుకోవటం గమనించే సరికి ఆమెకు తనుచేసిన తప్పు తెలిసి వచ్చింది.

కళ్యాణి కెందుకో ఆసమయంలో గట్టిగా ఏడవాలనిపించింది. దానికి కారణాలు ఎన్నైనా చెప్పుకోవచ్చు. మూడు సంవత్సరాలపాటు ఒకరకమైన యాంత్రిక జీవనానికి అలవాటుపడిన తను ఒక్కసారిగా పచ్చనిప్రకృతి మధ్యలోకి వచ్చి స్వేచ్ఛగా గాలి పీల్చుకోవటంతో ఆమెమనసులో నిద్రాణంగాఉన్న మృదువైన భావాలన్నీహఠాత్తుగా మేల్కొన్నాయ్. ఆ భావోద్వేగానికి తట్టుకోలేక ఆమె హృదయం మరింత సున్నితంగా తయారయింది. ఆ సమయంలో ఒక కాల్పనిక జగత్తులో విహరిస్తోంది ఆమె మనసు. భర్త వాక్యాలు ఆమెను వాస్తవ ప్రపంచంలోకి తీసుకువచ్చినయ్. ఈ రెండు ప్రపంచాలకీ మధ్య గల అంతరాన్ని భరించలేక కటువైన మాటలతో భర్త మనసును గాయపరచింది. అలాటి సమయంలో మనసు ఎంత సున్నితంగా ఉంటే మాటలు అంత కరకుగా వెలువడుతయ్. ఆ సంగతి భర్తకి ఎలా తెలియబరచటం ?

కళ్యాణి పరధ్యానంగా పాప నెత్తుకుని నడుస్తోంది. అలా నడుస్తూ నడుస్తూ ఒక రాయి కాలికి తగిలి, తూలి పడబోయింది. వెంటనే కాంతారావు ఆమె బుజం పట్టుకుని ఆపేడు.

ఆమె కుడికాలి చిటికెనవ్రేలు చిట్లి కొద్దిగా రక్తం చిమ్మింది. కాంతారావు 'అమ్మో రక్తం కూడా వస్తోందే!' అన్నాడు గాభరాగా వంగి ఆమె వ్రేలును పట్టుకుంటూ.

ఆ వ్రేలి బాధకన్నా ఆ సమయంలో అతనన్న సానుభూతి వాక్యం, ఆతని స్పర్శ —ఆమెకు కన్నీళ్ళు తెప్పించినయ్.

తలెత్తి చూసిన కాంతారావు 'ఛ! ఇంత చిన్న దెబ్బకే ఏడుస్తావెందుకు ? ఎవరైనా చూస్తే నవ్వుతారు. కళ్ళు తుడుచుకో !'

అప్పుడు కళ్యాణికి భర్త గుండెలో తల దాచుకుని 'కాంతం! నన్ను క్షమించవూ ? అనవసరంగా నిన్ను బాధపెట్టేను.' అని గట్టిగా ఏడవాలనిపించింది. కాని తమతో పాటు అక్కడ యింకా కొందరు మనుషులు ఉండటంవల్ల ఆమె భావాలన్నీ ఆమె కంఠంలోనే దిగబడిపోయినయ్.

'ఛ! ఏమిటిలా మరీ అతిగా 'ఫీ'లవుతున్నాను నేను? కాస్త మనసును గట్టిపరచుకోవాలి.' అనుకుంది కళ్ళు తుడుచుకుంటూ కళ్యాణి.

కాంతారావు మాత్రం కళ్యాణికి దెబ్బ తగలటంతో తన కోపాన్ని తాత్కాలికంగా మర్చిపోయేడు. కళ్యాణికి యించుమించు ఆనుకుని నడుస్తూ, టాక్సీవరకు వెళ్లేడు. టాక్సీ 'పాప నాశనం' వైపుకు పరుగుదీసింది.

కళ్యాణి కళ్లు మూసుకుని మరల తన భావనా జగత్తులోకి ప్రవేశించింది. కాంతారావు కళ్యాణి అన్న వాక్యాలను గుర్తుకు తెచ్చుకుని తన కోపాన్ని మళ్లీ తిరిగి తాను తెచ్చుకుని, కళ్యాణికి కొంచెం దూరంగా జరిగి, బయటకు చూస్తూ కూర్చున్నాడు.

కొద్దినిమిషాల్లో టాక్సీ పాపనాశనం దగ్గర ఆగింది. మళ్లీ మామూలు ప్రపంచంలోకి ప్రవేశించేరిద్దరూ. కళ్యాణి తన

లలను, కాంతారావు తన కోపాన్ని మర్చి పోయి, హడావిడిగా దిగి పాపనాశనం వద్దకు కుతూహలంగా వెళ్లేరు.

అక్కడి దృశ్యం చూడదగినంత మనోహరంగా లేదు కాని ఓ పెద్దగోడ మీదుగా నీళ్లు క్రింద పడుతున్నయ్. అందులో స్నానం చేస్తే పాపాలన్నీ నశించిపోతాయి కనుక దానికి పాపనాశనం అంటారట.

భక్తులందరూ అందులో దిగి కొందరు స్నానం చేస్తుంటే, మరికొందరు కాళ్లూ చేతులూ కడుక్కుని పూర్తిగా స్నానం చేయనందుకు మన్నించమని దేవుణ్ణి లోలోపలే క్షమాపణ వేడుకుని లెంపలు వాయించుకుంటూ యువతలకు వచ్చేసేరు.

కళ్యాణి, కాంతారావు అక్కడే ఉన్న వంతెన గోడకు ఆనుకుని ఆ దృశ్యాన్ని చూస్తూ నిలబడ్డారు. గోడమీదనుండి ధారలుగా పడుతున్న నీళ్లను చూసి పిల్లలిద్దరూ. సంబరపడ్డారు. 'లాల, లాలా' (నీళ్లు) అంటూ చప్పట్లు చరచేరు,

వాళ్ల సంతోషం చూసి తల్లిదండ్రులిద్దరి మనసులూ తేలిక పడినయ్. ఆ నీటిని బాక్‌గ్రౌండ్‌గా తీసుకుని వంతెనమీద నిల్చున్న కళ్యాణిని, పిల్లలను రెండు ఫోటోలు తీసేడు కాంతారావు.

తరువాత అక్కడే ఉన్న హోటలు అనబడే చిన్న పూరిపాకలోకి వెళ్లి బియ్యం పిండితో చేసిన దోసెను కషాయంలాటి కాఫీని త్రాగి బయటు పడ్డారు. పిల్లలుకూడా వాటిని తింటామని మారాం చేస్తుంటే వాళ్ళను గదమాయించి తమతోపాటు తెచ్చిన యాపిల్ పండ్లను చెరొకటి యిచ్చింది కళ్యాణి. తరువాత వాళ్ళకు నీళ్ళలో కలిపిన పాలను హోటల్లో రెండు గ్లాసులు తీసుకుని పిల్లలచేత త్రాగించింది.



'తిరుపతిలో తిరగటంవల్ల పిల్లలిద్దరి ముఖాలూ వాడిపోయినయ్. 'ఒక్కరోజుకే పిల్లలిలా అయిపోయినారు ఇంకా మిగతా ప్రయాణంలో ఎలా ఉంటారో!' అంది కళ్యాణి.

'రాత్రికి నిద్రపోతే వాళ్లే మంచిగా ఉంటార్లే. పళ్లు, పాలు వాళ్లకు బాగా పెడ్తేసరి. ఆరోగ్యం దెబ్బతినదు' అన్నాడు కాంతారావు.

'పళ్లంటే ఎంత డబ్బుపెట్టయినా కొనిపెడ్తామనుకోండి. పాల మాటేంటి? చూసేరా! ఎక్కడ చూసినా నీళ్లల్లో కాసి నన్ని పాలు కలిపిచ్చే వాళ్లేకాని, మంచి పాలు ఒక్కళ్లూ యివ్వటం లేదు' అంది బాధగా కళ్యాణి.

'అందుకే అన్నారు. పాలమ్మకోవటాన్ని మించిన మంచి వ్యాపారం మరొకటి లేదని' వాళ్లమ్మే పాలలోని పాలకూ, నీటికీ గల నిష్పత్తిని ఆ పరమాత్ముడు కూడా కనుక్కోలేడు.'

'అదేమిటండోయ్ అలాగంటారు. పాం లోని నీళ్ళను కనిపెట్టటానికి 'లాక్టో మిటర్' అనే సాధనం ఉందండోయ్. ఐనా యింగ్లీషు లెక్చరర్‌కి సైన్సును గురించి కేమి తెలుస్తుందిలే!' వెక్కిరించింది కళ్యాణి. ఆమెది యింటర్మీడియట్‌లో సైన్సు గ్రూపు.

కాంతారావు లోలోపలే కళ్యాణికి తెలియకుండా నాలుక కొరుక్కుని, పైకిమాత్రం తన వోటమిని గుర్తించనట్లే ముఖంపెట్టి 'చూస్తుంటే ఈ బోడి లెక్చరర్ ఉద్యోగం విలగబెట్టేకన్నా పాల వ్యాపారం పెడ్తే వేలకువేలు సంపాదించవచ్చు ననిపిస్తోంది' అన్నాడు.

'సరి సరి. ఇది మరీ బాగుంది. వెనుకటికి మీలాటి వెర్రిపిల్లే ఒకటి 'తేగలాగా అయిపోయి నావే అమ్మా!' అంటే 'తేగ తెచ్చిపెట్టు' అంటూ ఏడుపు లంకించుకుందిట! పదండి. పదండి. ఆలస్యం చేస్తే టాక్సీవాడు గోల పెడ్తాడు' అంటూ లేచింది కళ్యాణి.

టాక్సీ తిరుగు ప్రయాణం ప్రారంభించింది. కాలేజికి వెళ్ళగానే ఆ సాయంత్రమే హిమానంతా సర్దేసుకుని చిరుచీకట్లు ముసురుకుంటున్న సమయంలో ఏడు కొండలను దిగివచ్చి దిగువ తిరుపతిని చేరుకున్నారు.

పిల్లలతో ప్రేమయాత్ర

దిగువ తిరుపతిలో ఒక హోటల్లో గది తీసుకున్నారు. వేసవికాలం అవటం వల్ల పగలల్లా చేసిన ప్రయాణంతో శరీరాలు చెమటతో, మట్టితో కలసి మలినమయినయ్. చల్లని పంపునీళ్ళతో స్నానం చేసి, భోజనం చేసి పడకల మీద మేను వాల్చేరు. అలసిపోయి ఉండటం వల్ల పిల్లలు వెంటనే ఫానుగాలిలో హాయిగా నిద్ర పోయేరు. అంతవరకు తమ ప్రయాణపు హడావిడిలో తాత్కాలికంగా మరుగునపడిపోయిన కాంతారావు కోపం మళ్లీ మేల్కొంది. 'మిమ్మల్ని చేసుకున్న నాడే నాలోని కవితా శక్తి చచ్చిపోయింది.' అంత కఠినంగా ఎలా అనగలిగింది కళ్యాణి! తననా వాక్యం బాధిస్తుందని తెలిసికూడా, తనని బాధ పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఆమె అన్నదా, లేక ఏమీ ఆలోచించకుండా అలా అన్నదా? 'కళ్యాణి యేమైనా చిన్నపిల్లా! ముఖం మీద పట్టుకుని 'మిమ్మల్ని చేసుకున్ననాడే...' అని అనగలిగిన ఆడది అమాయకురాలు ఎలా కాగలదు?' అలా ఆలోచించుకుంటూ పోతూంటే కాంతారావు హృదయం క్రమంగా పాషాణంలా మారి పోసాగింది.

భార్యాభర్తల కలహాలెప్పుడూ పడక గదిలోకి ప్రవేశించే సరికి తారాస్థాయినందుకుంటాయి. అందుకే నిజానికి కళ్యాణి ఆ వాక్యం అన్నప్పటికన్న యిప్పుడే అతని కోపం వెయ్యిరెట్లు ఎక్కువగా ఉంది. అందువల్ల శిలలా కదలిక లేకుండా కళ్ళు మూసుకుని వెల్లకిలా పడుకున్నాడు.

పిల్లలు నిద్రపోయేరని నిర్ధారించుకున్నాక కళ్యాణి మెల్లగా భర్తవద్దకు జరిగి అతని ఛాతీమీద చెయ్యివేసింది. ఇప్పుడా ఛాతీదగ్గర ఉన్నది గుండెకాదు. పాషాణం. అందువల్ల ఆమెస్పర్శ ఆ భాగాన్ని ఏమాత్రం కదిలించలేక పోయింది.

'అప్పుడే నిద్ర వచ్చేసిందేమిటి?' అరచేతొత్తాలనగా అతని గరుకైన గడ్డాన్ని నిమిరింది.

పాషాణంలో కదలికలేదు. దానికి కారణం తెలుసు కనుక కళ్యాణి మనసులోనే నవ్వుకుంది.

'అబ్బ! ఈ మీసాలు ఎంతబాగున్నాయో! తుమ్మెద రెక్కల్లా ... ఆఫ్‌కోర్స్ నిజం చెప్పాలంటే తుమ్మెదను నేనెప్పుడూ కళ్లారా చూడనే లేదనుకోండి ఏదో తెలుగు సినిమాలో హీరో హీరోయిన్లు డ్యూయెట్ పాడుతుండగా ఒక సీనులో చూసిన గుర్తు' అంటూ అతని గుండెమీద తల నానించి పడుకుంది కళ్యాణి.

పాషాణం కొద్దిగా కదిలింది కాని, వెంటనే మళ్ళీ సర్దుకుని యథాస్థానంలో కూర్చుంది.

'ప్రేమించే హృదయమే క్షమించగలదంటారు! ఆ సంగతి లిటరేచర్‌లో రిసెర్చి చేస్తున్న మహానుభావులకు తెలియదు కాబోలు!' తన తలను మరింత గట్టిగా అతని గుండెకు అదిమింది కళ్యాణి.

ఆ స్పర్శను తట్టుకునేశక్తి ఆ పాషాణానికి లేదు. అందువల్ల వెంటనే వెన్నముద్దలా మెత్తబడి పోయింది.

'అబ్బ! నాకు నిద్ర రావటం లేదండీ! వో కథ చెప్పనా? అల వైకుంఠపురంబు నగరిలో ... శ్రీ మహావిష్ణువు తన భార్యయైన శ్రీ లక్ష్మిని ఎల్లప్పుడూ తన హృదయంలోనే ఉంచేసుకుంటాడుట!...' వెన్న కరగ సాగింది.

'ఇక పోతే కైలాసవాసుడైన పరమేశ్వరుని భార్య తన భర్త శరీరంలోని అర్ధ భాగాన్నే ఆక్రమించేసుకుందిట!...'

మేరు పర్వతమే కరిగి ప్రవాహంలా మారినట్లు అతని గుండెలో అలజడి, ఆ అలజడిని గ్రహించగలిగిన కళ్యాణి శరీరంలో చిత్రమైన కంపనం కలిగింది. మాటలు తడబడుతుండగా మత్తుగా మధురంగా ఇలా పలికింది. 'ఈ భూతలంలో...ంహా కలి యుగంలో...కాంతారావు నామధే... యుండైన ఒక ప్రేమ తపస్వి భార్యను తన...శరీరంలోని... అణువణువులోనూ ... దాచే ... సుకోన్నాడట ...! యిప్పుడు ... చెప్పండి.. ... ముగ్గురిలో ... ఎవరు గొప్ప...వారో!'

ఆ ప్రశ్నకు సమాధానం రాలేదు. వచ్చినా వినిపించుకునే స్థితిలో లేదు కళ్యాణి. ఆ సమయంలో ఆమె మనస్సూ, శరీరాలు రెండూ...ఒక మహా వెల్లువలాటి భావోద్వేగంలో పడి ఉక్కిరి బిక్కిరవుతున్నాయి.

పిల్లలతో ప్రేమయాత్ర

తెల్లవారి నిద్ర లేచేసరికి బారెడు ప్రొద్దెక్కింది. 'ఎప్పుడూ అంతే కదా. రాత్రి పడుకోబోయే ముందు ఎంత త్వరగా లేద్దామనుకుంటామో, మర్నాడు లేచేసరికి అంత ఆలస్యం అవుతుంది.' అనుకుంటూ చిహాల్న లేచి కూర్చుంది కళ్యాణి.

అలవాటు ప్రకారం మొదట భర్త ముఖం చూసి అతని నుదుటిమీది వెంట్రుకలను లాలనగా పైకి నిమిరి, లేచింది. పక్కకు తిరిగి చూసేసరికి పాప అప్పటికే నిద్రలేచి, పక్కంతా ఖరాబు చేసి, వంటినిండా పూసుకొంటోంది.

'అయ్యో! అవేం పనులే పాడు పిల్లా!' అంటూ గబ గబ దాని నెత్తుకుని బాత్ రూమ్ వైపుకు నడచింది.

ఆ శబ్దానికి కాంతారావు, బాబు ఇద్దరూ లేచి కూర్చున్నారు.

బాబు లేస్తూనే పక్కన ఉన్నదాన్ని చూసి 'ఛీ! పాప 'జీ' పోయింది' అన్నాడు ముఖం అంతా అసహ్యంగా పెట్టి.

'చిన్నప్పుడు అవన్నీ చూసి నీకంటె ఎక్కువగా అసహ్యించుకునేవాడిని లేవోయ్. పెళ్ళయి, పిల్లలు పుడ్తే అదే బంగారంలా కనిపిస్తుందిలే! ముఖం కడుక్కుందాం' అంటూ వాడిని తీసుకుని తను కూడా బాత్‌రూమ్ వైపుకు నడచేడు.

స్నానాలు, వగైరా ముగించుకుని బయట పడేసరికి యించుమించు ఎనిమిది కావస్తోంది.

బయటకు రాగానే 'ఆకలి...' అంది కళ్యాణి.

'ఆకలీ లేదు, గీకలీ లేదు. పద. ముందు గోవిందరాజస్వామి దేవాలయంలోకి వెళ్ళి వచ్చిన తరువాతనే టిఫిన్లు, కాఫీలు' అన్నాడు కాంతారావు.

'ఖాళీ కడుపుతో పూజిస్తేగాని మీ దేవుళ్ళకు తృప్తి కలుగదు కాబోలు...' ఎగతాళి చేసింది కళ్యాణి.

'చాల్లే! నోర్మూసుకో! అందులోని అంతరార్థం నీలాటి మెటీరియలిస్టుకి ఏం తెలుస్తుంది? ఆకలిని చంపుకోవటం అంటే మనం కొంత త్యాగం, నిగ్రహం చూపాలని అర్థం. పరిశుభ్రమైన శరీరంతో, త్యాగంతో నిండిన మనసుతో ఉన్నప్పుడే మనిషి దైవానికి దగ్గరగా రాగలడు. అందువల్లనే యీ నియమాలన్నీ పెట్టేరు మన పెద్దవాళ్ళు. తెలిసిందా?'

'పరిశుభ్రమైన శరీరం, త్యాగంతో నిండిన మనసు ఉన్నపుడు అసలు దేవాలయాలకు వెళ్ళవలసిన అవసరమే ఉండదు సార్! అవన్నీ లేకపోవటంవల్లనే యింత దూరం 'దేవాలయం' కోసం వెర్రిగా పరుగెత్తుకొస్తున్నారు మనుషులు' అంది కళ్యాణి కొంటెగా. ఎలాగైనా భర్తని ఉడికించాలని ఆమెకు సర్దాగా ఉంది.

'ఛఛా! అసలు నిన్ను నాతో దేవాలయానికి తీసుకురావటమే బుద్ధి తక్కువ!' విసుక్కున్నాడు కాంతారావు.

'ఏమండీ మాస్టారూ! ఓ పక్క 'అహం బ్రహ్మాస్మి' అని అద్వైతాన్ని బోధించిన శంకరాచార్యులను, 'దేవుడిని గురించి ఆలోచించనే వద్దు. ఆయన ఉన్నాడా లేడా అన్న ప్రశ్నవల్ల ప్రయోజనమే లేదు. ఆశలను చంపుకుని, కారుణ్యాన్ని పెంచుకుని జీవించండి' అని ఉపదేశించిన బుద్ధుడిని కూడా గౌరవించే మీ సనాతనులందరూ యింకా విగ్రహారాధన మీద అంత శ్రద్ధ చూపిస్తారెందుకండీ?' అని విద్యార్థినిలా అమాయికంగా ముఖంపెట్టి అడిగింది కళ్యాణి.

'హిందూమతంలో ఉన్న గొప్పతనమే అది కళ్యాణి! విగ్రహారాధనను, అద్వైతాన్ని ఆఖరికి నాస్తికతను కూడా జీర్ణించుకోగల శక్తి హిందూమతానికి తప్ప మరే మతానికీ లేదు. మార్గాలు వేరైనా వీరందరి గమ్యం ఒకటేనన్న సత్యం సనాతనులకు తెలుసు. హిందూమతమన్నది అసలు ఒక మతమే కాదు. ఎందరో మేధావులు యోగులు వెలిబుచ్చిన అభిప్రాయాలను, సిద్ధాంతాలను సమీకరించుకుని ఏర్పడి, నిత్య నూతనంగా వెలిగిపోయే యీ భారతీయ సంస్కృతి చాలా అద్భుతమైనది కళ్యాణీ! మనిషి పుట్టినపుడే హిందూమతం పుట్టింది. మనిషి అంతమయినపుడే దానికి కూడా అంతం. ఎన్నో సెలయేళ్ళను, నదులను, జలపాతాలను నింపుకుని శాశ్వతంగా, స్థిరంగా నిల్చిపోయే సముద్రంలా అన్నిమతాల సారాలను తనలో లీనంచేసుకున్న యీ సనాతన మతం చాలా చిత్రమైనది.

అనుసరించే మార్గాలు వేరైనా, భారతీయ తాత్వికుల గమ్యం ఒక్కటే! మానవుడి పంచేంద్రియ జ్ఞానానికి అతీతమైన శక్తి ఒకటున్నాదన్న సంగతిని అందరూ ఒప్పుకుంటారు. ఆ శక్తిలో తాదాత్మ్యం పొందటమే ఆధ్యాత్మికుల ధ్యేయం.

ఉదాహరణకు సౌందర్యం అన్న భావాన్ని తీసుకో. నిజానికి సౌందర్యం అనేది ఏ నిర్వచనానికీ అందని ఒక మహత్తరమైన భావం. దానికి చిత్రకారుడు రంగులతో రూపకల్పన చేయాలని తాపత్రయపడతాడు. శిల్పి తన ఉలితో సౌందర్యాన్ని వశం చేసుకోవాలని ప్రయత్నిస్తాడు. కవి లలితమైన పదజాలంతో సౌందర్యాన్ని బంధించాలని చూస్తాడు, వేదాంతి భౌతిక ప్రపంచంలోని ఏ సాధనాలనూ ఉపయోగించకుండానే ఆ సౌందర్యభావాన్ని మానసిక నేత్రంలో సందర్శించగలుగుతాడు' అన్నాడు కాంతారావు.

'అందుకే అంటాను నేను. నిజమైన సౌందర్యం ఎప్పుడూ భౌతికరూపాన్ని ఆశ్రయించి ఉండదని, ఉండకూడదనీను. చర్మచక్షువులకు గోచరించని ఆ మహాసౌందర్య భావాన్ని అంతర్నేత్రంతో సందర్శించగలిగిన నాడే మానవుడు ధన్యుడౌతాడు. అలా ధన్యులయిన వ్యక్తులు యీ ప్రపంచంలో చాలా కొద్దిమంది మాత్రమే! కోట్లాది ప్రజలలో ఏ ఒకరిద్దరో తప్ప మిగతా వారంతా పరిమితజ్ఞానంకలవారే కనుక, ఆ సౌందర్యాన్ని, అలౌకికమైన ఆ అనుభూతిని రాతిబొమ్మలో బంధించి దానిని ఆరాధించమన్నారు మన పెద్దలు. కాని ఏ భావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ రాతిబొమ్మ మలచబడిందో ఆభావం నశించిపోయి, రాయిని మాత్రమే పరమపూజ్యమైన వస్తువుగా భావిస్తున్నారు సామాన్య ప్రజలు. అందుకే నా కనిపిస్తుంది. ఈ విగ్రహారాధన మానవునిలోని ప్రాథమిక లక్షణాలకు నిదర్శనమని.

నా దృష్టిలో ఆధ్యాత్మిక చింతన అనేది వ్యక్తిగతమైన విషయం, ఒక వేదాంతి ఎన్ని బోధలుచేసినా, ఎన్ని గ్రంథాలు రచించినా అవి చివరకు అతని ఆత్మోన్నత్యానికి దారితీస్తాయే తప్ప అవి సామాన్యప్రజలలోని అజ్ఞానాన్ని ఏ మాత్రం తొలగించలేవు, కొందరు జిజ్ఞాసువులకు జ్ఞాన

ప్రసాదం చేస్తుంది. అంతే. ఇప్పుడు మనం ప్రవసిస్తున్న యుగం, మనం నేర్చుకునే జ్ఞానం... యీ విగ్రహారాధన ఎంత హాస్యాస్పదమైన విషయమో నాకు మాటి మాటికీ జ్ఞప్తికి తెస్తున్నాయ్! కాని సామాన్య ప్రజల మనస్తత్వమేమంటే తర తరాలుగా వస్తున్న సాంప్రదాయాలను మంచివా, చెడ్డవా అన్న ఆలోచనకు తావీయకుండా అనుసరిస్తుంటారు.

పరిణామసూత్రం మనిషియొక్క భౌతిక రూపానికి వర్తిస్తోందే తప్ప మానసిక స్థితికి వర్తించటంలేదు. ముఖ్యంగా మన భారతీయులస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. వో పక్క మానవుడు చంద్ర లోకంలో అడుగుపెట్టి అక్కడి రాళ్ళను తెస్తుంటే మన వాళ్ళు యిప్పటికీ రాయికీ రప్పకూ మొక్కటం, వినాయకుడిని చూసి చంద్రుడు నవ్వేడని చదువుకుని తన్మయత్వం పొందటం చూస్తుంటే నాకు నవ్వొస్తోంది. కాదు కాదు. మనం నవ్వటంకాదు చెయ్యవలసింది. మన ప్రజల అజ్ఞానానికి, మూర్ఖతకి సిగ్గుపడాలి.' అంది.

ఆమె దీర్ఘోపన్యాసం ముగిసేసరికి వాళ్ళు గోవిందస్వామి ఆలయానికి దగ్గరగా వచ్చేసేరు. వాళ్ళున్న హొటలు ఆలయా నికి దగ్గరలోనే ఉండటంవల్ల నడుచు కుంటూనే వచ్చేరు వాళ్ళు. తండ్రిచేతిని పట్టుకుని నడుస్తున్న బాబు, తల్లి భుజంమీద ఉన్న పాప యిద్దరూ కూడా. అమ్మా, నాన్న అంత తీవ్రంగా, తమకు అర్థంకాని భాషలో యేదో మాట్లాడు కుంటున్నారని ఆశ్చర్యంగా వింటూ తమని తాము మర్చిపోయేరు.


దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశించేక చుట్టూ వోసారి పరికించి చూసి యీ గుళ్ళో నిజంగా దేవుడున్నాడో లేదో కాని, ఒకప్పటి భారతీయుల కళానైపుణ్యా నికి, వారి మత, సాంస్కృతిక జీవితానికి చిహ్నాలుగా ఉన్న యీ దేవాలయాలను భారతీయులమైన మనం తప్పక చూడవల సిందే!' అంది కళ్యాణి.

'మనం చూడు. ఎంత 'ఫూల్సు'మో! దేవాలయంలోకి వెళ్తూ 'దేవుడున్నాడా, లేడా అన్న విషయాన్ని గురించి వాదించు కుంటున్నాం!' పాడిగా నవ్వేడు కాంతారావు.

'భోజనం ముందు కూర్చున్నపుడే మనిషికి కూరల రుచిపచులను గూర్చిన ఆలోచన వస్తుంది. అలాగే పుణ్యక్షేత్రా లను సందర్శిస్తున్నప్పుడే ఆలోచించే ప్రతి మనిషిలోనూ దేవుడు నిజంగా ఉన్నాడా, లేడా అన్న మీమాంస బయల్దేరుతుంది.' నవ్వింది కళ్యాణి.

'వండ్రఫుల్ సిమిలీ! ఈ ఆంధ్ర దేశంలో 'దేవుడు లేడు' అని అంత గట్టిగా కుండ బద్దలు కొట్టినట్లు చెప్పగలిగిన గుండెధైర్యం 'గోరా'లో చూసేను. మళ్లీ యిప్పుడు నీలో చూస్తున్నాను. నిజంగా నామటుకు నాకు 'దేవుడులేడు' అని ఖచ్చి తంగా చెప్పటానికి ఎంతో గుండెధైర్యం ఉండాలనిపిస్తుంది. 'దట్స్‌వై ఐ సింప్లీ ఎడ్మైర్ యువర్ కరేజి మై డార్లింగ్.' అన్నాడు కాంతారావు కూడా నవ్వేస్తూ.

'ఇక్కడ ఉన్న యీ సామాన్య జనా న్నంతటినీ చూడండి. వాళ్లముఖాల్లో ఎక్కడైనా భక్తి అనేది కనపడుతోందా? వీళ్లంతా ఎన్నడూ బడి ముఖం ఎరగని వాళ్ళు. ఎక్కడో మారుమూల పల్లె టూళ్లో కూలినాలి చేసుకుని బ్రతికేవాళ్ళు. సరదాగా ఊళ్ళు చూసొద్దామని టూరిస్టు బస్సును ఏర్పాటు చేసుకుని ఊళ్లన్నీ తిరుగు తున్నారు. వీళ్లకు హైద్రాబాద్‌లోని చార్‌మినార్‌ని చూసినా, మద్రాసుదగ్గర మహాబలిపురాన్ని చూసినా, గోవిందరాజా దేవాలయం చూసినా, మైసూర్‌లోని బృందావన్ గార్డెన్సు చూసినా—ఏం చూసినా వాళ్లకు కలిగే అనుభూతి ఒకటే! ఆశ్చర్యం, ఆనందం, అంతే! ఈ పుణ్య క్షేత్రాలన్నీ చూసి యింటికి వెళ్ళేక వాళ్ళు చెప్పుకునేది పక్షితీర్థంలోని పతులు ప్రసాదాన్ని భుజించటం, కంచిలోని బంగారపు బల్లులను ముట్టుకున్నప్పటి లనుభూతి, బీచ్ వద్దన నిల్చుని చూసిన సముద్రం...యివే! వాళ్ళకు అంతకుమించిన ఆలోచన ఉండదు. నిజానికి ఆచరణలో అందరూ నాస్తికులే! భావాల్లోనే 'ఆస్తి నాస్తి' అన్న విభేదం కనపడుతుంది. 'నాడు పోసిన వాడు నీరు పొయ్యడా?' అంటూ ఎవరూ దేవుడి మీద భారం వేసి చేతులు ముడుచుకుని కూర్చోరు. తమ ఉదరపోష ణార్థం, మానసిక వికాసం కోసం, ఆత్మో న్నత్యం కోసం మనిషి జీవిత కాలమంతా కృషి చేస్తూనే ఉంటాడు. ఎవరో ఒక అదృశ్య వ్యక్తి తనని పాలిస్తున్నాడని, రక్షిస్తున్నాడని అన్న ఆలోచన అతనికా సమయంలో రానేరాదు. ఇలాంటి ఆలోచ నలు, దేవుడున్నాడా లేడా అన్న చర్చలు, మనలా సోమరిగా తిని కూర్చునే వాళ్ళకి, లేదా అతిగా పుస్తకాలు చదివి, అతి తెలివి తేటలను పెంచుకున్న వాళ్ళకు మాత్రమే వస్తాయ్. అందుకే నాకనిపిస్తుంది నిజంగా భగవంతుడనేవాడు ఉంటే ఆయన గుళ్ళోను, గోపురాల్లోను లేడు. ఏ భావ వికారమూ లేకుండా చెమటోడ్చి కష్టపడే శ్రమ జీవులలోనే భగవంతుడున్నాడని పిస్తుంది.' అంది కళ్యాణి. అలా



పిల్లలతో ప్రేమయాత్ర

అంటుంటే కళ్యాణి కంఠం బరువుగా కంపించింది.

'ఏమిటో యీ ఆలోచనలు! ఎందుకీ చర్చలన్నీ? అందరిలాగా ఓ కొబ్బరికాయ కొట్టి బయటపడితే పోదూ?' అనుకుంది తనమీద తనే చిరాకుపడుతూ.

అంతేకాదు యీ యాత్ర ముగిసే వరకు యిలాటి చర్చలు యింక చెయ్యకూడదు అని కూడా గట్టిగా తీర్మానించుకుంది. ఐనా తను వచ్చింది దేవుడి కోసం కాదు. దేవుడి కోసం మనిషి సృష్టించిన కళా ఖండాలను దర్శించటానికి. ఆ విషయం తెలిసీతనెందుకిలా ఫూలిష్‌గా ప్రవర్తిస్తుంది?

గుళ్ళోకి వెళ్ళి పూజావగైరా మామూలుగా జరిపించేరు. అక్కడ ఆమెను అమితంగా ఆకర్షించింది ఆ దేవాలయ ప్రాంగణంలోనే ఉన్న శిల్పకళాశాల. అక్కడ ఎంతోమంది విద్యార్థులు మట్టి తో ప్లాస్టర్‌తో, సుద్దతో, రాతితో శిల్పాలను తయారు చేస్తున్నారు. అక్కడ ఉన్న అందమైన ఆ శిల్పాలకన్న ఆ శిల్పాలకు రూపమిచ్చిన మనుషులు ఆమెను మరింత ఆశ్చర్యాన్ని కలిగించేరు. ఎముకలు బయట పడుతున్న శరీరాలు, వాటిని అచ్ఛాదిస్తున్న నీరకావి బట్టలు, ఏదో నిర్లిప్తత, యాంత్రికత తాండవిస్తున్న ముఖాలు — వీళ్ళేనా యీ కళాఖండాలను మలచింది! అని ఆశ్చర్య పోయింది కళ్యాణి.

కొన్ని బొమ్మలను 'షోకేసు'లో పెట్టినా చాలావరకు అసంపూర్తిగా ఉన్న కొన్ని శిల్పాలు ఎక్కడపడితే అక్కడ చిందర వందరగా పడిఉన్నయ్. వాళ్ళు వెళ్ళినప్పుడే శిల్పకళను గురించి థియరీక్లాసు జరుగుతోంది. ఆ శిల్పకళను అభ్యసిస్తున్న విద్యార్థులు, వారికి బోధిస్తున్న విద్యార్థులు కూడా ఎంతోపేదగా, అతి సామాన్యంగా కనిపిస్తున్నారు. 'కళ' అంటే యేమిటో వీళ్ళకు తెలియదు కాని పుట్టుకతోనే ఒక అద్భుతమైన కళానైపుణ్యాన్ని వెంట పెట్టుకు వచ్చిన అదృష్టవంతులు వీళ్ళు. ఎంత చిత్రం!

లోపలికి వెళ్ళాక పిల్లలిద్దరినీ స్వేచ్ఛగా వదిలి ఆ పరిసరాలన్నీ గమనించ సాగేరు కళ్యాణి కాంతారావులు, ప్రతిచోట యింత రంపపుపొట్టు గుట్టగా పడిఉండటమో, లేదా బంకమన్ను ముద్దలు పడిఉండటమో కనిపించేది. అక్కడి మనుషులందరూ మామూలుగా కాయకష్టం చేసుకుని బతికే వాళ్ళలానే కనిపిస్తున్నారు. ఒక కమ్మరి వాడు కళాయిని ఎలాచేస్తాడో, వడ్రంగి మంచాన్ని ఎలా తయారు చేస్తాడో తాపీపని వాడు సిమెంటును ఎలా కలుపుతాడో, రోజు కూలీరాళ్ళను ఎలా ఎత్తుకుని పనిచేస్తాడో అదే యాంత్రికమైన అలవాటుతో, నిర్లిప్తతతో ఏ భావోద్వేగము కాని, ఆర్ద్రతగాని లేకుండా తమ పని తాము చేసుకుపోతున్నారు ఆ శిల్పులు. ఈ శిల్పుల చేతులనుండి ఎన్నో అందమైన కళాఖండాలు రూపం పోసుకుంటాయి. ఆ కళాఖండాలను ఐశ్వర్యవంతులు తమ డ్రాయింగు రూములో అందంగా పేర్చుకుని తమ యింటికి వచ్చే ప్రతిఒక్కరికీ తామెంతటి కళాప్రియులమో నన్న సంగతిని సగర్వంగా చూపించుకుంటారు.

కాని యీ శిల్పులనుగురించి ఎవరూ ఆలోచించరు. వీళ్ళమీద ఎవరూ పాటలు వ్రాయరు. వీళ్ళనుగూర్చి సినిమాలు తీయరు, అసలు సినిమాల్లో హీరోకి కావలసిన ఫోటో జెనిక్‌ఫేసులు, నటనా చాతుర్యం వీళ్ళకుంటేగా, వెండి తెరపై వీళ్ళను చూపటానికి! అసలు యీ శిల్పులు కూడా తమనిగురించి తామే ఆలోచించరు. పొట్టకూటికోసం తనుకు వచ్చిన విద్యను వినియోగపరచుకుంటున్నారు అంతే! తాము సృష్టించిన ప్రతిమలలోని సౌందర్యాన్ని గూర్చి ఓ నిమిషంసేపయినా ఆలోచించే తీరిక వీళ్ళకులేదు. ఆలోచించాలన్న ధ్యాస కూడా వాళ్ళకులేదు. పువ్వుకి తన పరిమళాన్ని గురించి తనకి తెలియనట్లే యీ శిల్పులకు అద్భుతమైన సౌందర్యాన్ని సృష్టించే తమ చేతివ్రేళ్ళలోని మహిమ సంగతి వాళ్ళకే తెలియదు.

(ఇంకా ఉంది)

సెక్స్ నేరాలకి చికిత్స

1969 లో పశ్చిమజర్మనీలో **5,457** బలాత్కారం కేసులు దాఖలు అయ్యాయి. ఇవికాక, **11,395** నేరాలు చిన్నపిల్లలకి సంబంధించిన సెక్స్ నేరాలు. పశ్చిమజర్మనీలో ఒక ప్రాంతంలో మాత్రమే సెక్స్—హత్యలు **171** జరిగాయట. వీటన్నిటినీ బట్టి సెక్స్ నేరాలు సమస్య పశ్చిమజర్మనీలో ఎందరికో ఆందోళనకలుగజేస్తున్నాయంటే ఆశ్చర్యంలేదు.

సెక్స్ నేరస్థులని శిక్షించి, సరిదిద్దే పద్ధతులు ఎన్నో ఉన్నాయి. అవి ఎంత దాకా పని చేస్తున్నాయన్నది వేరే విషయం. అయితే, ఇటీవల పశ్చిమజర్మనీలో ఒక కొత్తరకం 'చికిత్స'మొదలు పెట్టారు. ఇది'వైద్య చికిత్స'. ఈ చికిత్సకి ఒక రసాయన ద్రవ్యాన్ని వాడుతున్నారు.

ఈ ద్రవ్యం పేరు'సైప్రోటిరాన్'. దీనిని కనిపెట్టిన సంస్థ షెరింగ్ కంపెనీ.

దీనిని **547** మంది సెక్స్ నేరస్థుల మీద ప్రయోగిస్తున్నారు. (ముందు వారి అనుమతి తీసుకున్న తర్వాత.) వీరిలో **75** మందికి గుణం ఇచ్చినట్లు పరిశోధనలు తెలుపుతున్నాయి.

సైప్రోటిరాన్ చిన్నవారిలో కామోద్రేకం తగ్గించుతుంది. ఇది తాత్కాలికమే, అయినప్పటికీ ప్రయోగం తేలిక కాబట్టి ఎందరో ఈ పద్ధతి చికిత్స మంచిదంటున్నారు.

సైప్రోటిరాన్ వల్ల చెడు ఫలితాలు ఏవయినా ఉన్నాయా? జరిగిన పరిశోధనలని బట్టి సరయిన సమాధానం ఇవ్వటం కష్టంగా ఉంది. కొందరికి కామెర్లు వచ్చాయిట.

ఈ మందులో చికిత్స ఎంతవరకు గుణం ఇస్తోంది? ఇది క్లిష్టమయిన ప్రశ్న. ఇప్పటి దాకా తెలిసిన కొన్ని విషయాలు—

1. సైప్రోటిరాన్ వల్ల కామోద్రేకం తగ్గుతుంది కాని అసాధారణమయిన కోరికలు మారవు.

2. మందు తినటం మానేస్తే పాత అలవాట్లు మళ్ళీ తల ఎత్తుతాయి.


3. తాగుడు అలవాటు మెదడు దెబ్బలు కలవారికి ఇది సరిపడదు.

4. వంశ పారంపర్యంగా వచ్చే కొన్ని మానసికమయిన లోట్ల వల్ల సెక్స్ నేరాలు చేసే వారికి కూడా ఇది మంచి గుణం ఇవ్వక పోవచ్చు.

మొత్తంమీద ఈ పదార్థానికి సంబంధించిన పరిశోధన ఇంకా చాలా జరగవలసి ఉంది. ప్రస్తుతానికి విచారణకి వచ్చిన ముద్దాయిలు ఈ మందు పుచ్చుకోవటానికి అంగీకరిస్తే శిక్ష తగ్గిస్తున్నారట కొందరు పశ్చిమజర్మనీ జడ్జీలు. (జర్మన్ ట్రిబ్యూన్‌లో థియా వినాండీ రాసిన వ్యాసం ఆధారంగా.

—ఓ. వి.)

సిమెంటు తయారీ దేశాభివృద్ధి చేస్తాము!



ఆంధ్రప్రదేశ్‌లో ఉధృతమైన కృష్ణానదిపై 302 అడుగుల ఎత్తులో నాగార్జునసాగర్ ఆనకట్ట కట్టబడియున్నది. 22 లక్షల ఎకరముల బంజరు భూములను సాగుచేయుటయే ఈ ఆనకట్ట నిర్మాణ లక్ష్యము! ఇది నిస్సందేహముగ భారతదేశ పురోభివృద్ధియొక్క మచ్చుతునక

బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణమునకు శాశ్వతమైన స్థిరత్వముకొరకు, ప్రత్యేకంగా కె.సి.పి. & దుర్గా సిమెంటు మాత్రమే ఉపయోగించబడినది

కె.సి.పి. & దుర్గా సిమెంటులో మీకు వలసిన గుణములు కలిగియున్నది. అంతేకాదు, ఇది గట్టిపడుట, నీటలు వారకుండుట, త్వరగ గడ్డకట్టుట, చూడ చక్కని మేలురకపు చక్కదనమును కన్పింపజేయుట, మొదలగు గుణములను అత్యంత అధిక మోతాదులలో గల్గియున్నవి

అంతేకాదు ఈ కె.సి.పి. దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత దీని లేత రంగు ఏ విధమైన కల్తీ జరగకుండ కాపాడుకుంది

కె.సి.పి. & దుర్గా సిమెంటు

తయారుచేయువారు:

ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్.

సేల్సు ఆఫీసు—విజయవాడ

ది కె.సి.పి. లిమిటెడ్.

38, మౌంటు రోడ్, మద్రాసు-6

SISTA'S-KCP-107TE



నేనింక కథలు రాయను

వీవయ్యన్నెస్

✱ 'ఏరా అన్నయ్యా! అన్నిబొమ్మలు గీస్తావు కదా! ఏదైనా వో మాంచి అర్ట్ గీసి ఏ వీక్లీకయినా పంపించకూడదూ నాకే కనక బొమ్మలు గియ్యటంవస్తేనా ధన్ ధనమంటూ వీక్లీలన్నింటికీ తలొక బొమ్మగీసి పారెయ్యనూ. ప్చ్. కాని నాకు రాదుమరి.'

'ఒరే తమ్ముడూ! ఇంట్లో అన్ని వెధవజోకులువేసి మమ్మల్నందర్నీ తెగ నవ్వించకపోతే ఏవైనా రెండు కార్టూన్లు

చెయ్యకూడదూ?'

'ఏమే అ~~న్యా! ఆ ముగ్గులో ్టటి గోడలు, వీధులు ఎంపెయ్యకపోతే వో కొత్త ముగ్గు కనిపెట్టి పత్రిక్కి పంపరాదూ!'

'ఇలారోజూ అన్నయ్యనీ, తమ్ముణ్ణీ, అక్కయ్యనీ సాధించినప్పుడు బాగానేవుంది కాని వోసారి అక్కయ్య' 'మమ్మల్నందర్నీ అనేబదులు నువ్వే వో కథ రాసిపంపించు. ఏదీ చెప్పడం అంత తేలిక్కాదు చెయ్యటం' అని అన్నప్పుడు నాలో రోషం ముంచుకొచ్చింది.

'ఏం నాకేం చేతకాదనుకున్నావా, ఏం? స్కూల్లో చదివేరోజుల్లో ఎస్సే రైటింగ్ ఫస్ట్ ప్రైజులన్నీ నావే' అన్నాను.

'అయితే రాయి కథ మరి గొప్పలెందుకు?' కవ్వింపుగా అంది అక్కయ్య.

'చూసుకో కథ రాయలేకపోతే నాపేరు మార్చేసుకుంటా. ఆఁ' అన్నానే కాని నాకు నిజంగా కథ ఎలా రాయాలో ధస్తే చాతకాలేదు, అప్పుడు తెలిసొచ్చింది నాకు కథలు రాయడమంటే కబుర్లు చెప్పడం కాదని. ఎంత ప్రయత్నించినా కాయితం మీద అక్షరం ముక్కపడలేదు, అక్కయ్యతో పందెం వేశాను. రాయలేకపోతే అనవసరంగా వాళ్ళముందర షేమవ్వాలి. కాని రాయడం రావడంలేదు ఎలా? ఎలా?

కాయితాలు నిండిపోతున్నాయి. పెన్నులో ఇంకు ఖాళీఅయిపోతోంది. కాలం ఖర్చయిపోతూంది. అయినా కాని నాకథకి తలా తోకా తేలటంలేదు. అక్కడదిక్కడ ఇక్కడదక్కడ గజిబిజిగా రాసేస్తున్నాను. చివరికి అంతా బొత్తుగా పెట్టుకుని చదివి చూస్తిని కదా... అంతా అయోమయంగా వుండి తల తిరిగిపోయింది అర్థంకాక. వెంటనే వాటిని ముప్పయ్యారు ముక్కలు చేసి కుంపట్లో పారేశాను.

ఇంక ఇలా కాదనిపించింది. కథలు రాయడానికి కొంత విజ్ఞానం, అనుభవం కావాలనిపించింది. అయితే ప్రస్తుతం నాకున్న కెపాసిటీ సరిపోదు. కొంత కాలం తప్పనిసరిగ్గా వెయిట్ వెయ్యాలి. గత్యంతరం లేదు. ఆగాలి.

రోజులు గడుస్తున్నాయి. అక్కయ్యా, అన్నయ్యా, చివరికి తమ్ముడు కూడా నన్ను ఆటపట్టించం ప్రారంభించారు. 'కథలు ఇంకెం అంది ఇదిగో రాసేస్తున్నా అంది ఇంత

వరకు ఏమీ లేదు,' అంటూ. అయినా నేను రోషపడక మౌనంగా వుండిపోయాను. కొన్నాళ్ళయ్యేసరికి వాళ్ళు మరిచిపోయారు ఆ గొడవ. కాని నాకు మరుపు లేదు.

ఇప్పుడు రాయగల్ననిపించింది. దేన్ని గురించి రాయాలా ? అని ఆలోచిస్తూ వో సాయంత్రం అరుగు మీద కూర్చున్నాను. ఇంతలో మా పక్కింట్లో కొత్తగా అద్దెకి వచ్చిన సుజాతమ్మగారు పలకరించింది 'ఏవండీ ఏం చేస్తున్నారంటూ.'

'అబ్బే, ఏం చేయటంలేదండీ! రండి ఇంట్లోకి. లోపల అమ్మా, అక్కయ్యా వున్నారు' అన్నాను.

'అహాఁ లేదండీ. ఆయనొచ్చే టైమయింది. పనంతా ఇప్పుడే అయింది. ఇంక వంట ప్రారంభించాలి' అంది సుజాత.

'అలాగా' అన్నాను మాటలు పొడిగించకుండా. ఆవిడ లోపలికి వెళ్ళిపోయింది. సుజాతని చూసేసరికి నాకు వాళ్ళ సంసారం గుర్తుకి వచ్చింది.

ఇద్దరూ చిన్నవాళ్లే. పిల్లల్లేరు. పెళ్ళయి రెండు సంవత్సరాలు దాటిందిట. హాయిగా ఏ చీకూ చింతా లేకుండా గడపాల్సిన జీవితాన్ని రోజూ గొడవ చేసుకుంటూ వుంటారెందుకో ? అందులోనూ అతను ఆఫీసునించి ఆలస్యంగా వచ్చిన రోజున ఆ గడబిడ మరికొంచెం ఎక్కువవుతుంది. ఎందుకో చచ్చేలా దెబ్బలాడుకుంటారు. పాపం! వాళ్లలో వాళ్లకెన్ని కష్ట నిష్ఠూరాలుంటాయో ఏమో? అయినా నా కెందుకని వాళ్ల ఆలోచనకి స్వస్తి చెప్పి లోపలికి పోయాను.

వోపిగ్గా కూర్చుని దీక్షగా కథ రాసి పత్రికకి పంపించాను. కొన్నాళ్లవరకూ నా కథ పడలేదు. నాకా కథ మీద ఆశ చచ్చింది. అది ఎక్కడో గోల్మాల్ అయిపోయిందనుకుని వూరుకున్నాను.

కాని కొన్నాళ్లకది ప్రింటయింది. నా ఆనందానికి అంతులేకపోయింది. అక్కయ్యకి, అన్నయ్యకి చూపించి వాళ్లవేపు వోసారి గర్వంగా చూశాను అప్పుడే నేనో పెద్ద రచయిత్రి నైపోయినట్టు ఫోజు పెట్టి. 'ఆఁ...గొప్పే లేవోయ్. ఎలాగ్గైతే చచ్చీ చెడి ఈ బోడి కథ రాశావ్ మహా' అన్నాడు అన్నయ్య.

'ఏవిటీ అన్నావు ?' అన్నాను గట్టిగా.

'అబ్బే, ఏం లేదు' అంటూ తప్పుకున్నాడు అన్నయ్య.

అన్నయ్య అన్నట్టు అది చెత్త కథ అనడానికి నా మనసొప్పలేదు. ఏమంటే అది నేను చాలా ప్రయాసపడి రాశాను మరి.

రెండు రోజులు గడిచాయి.

ఆ మర్నాడు సాయంకాలం, అమ్మ ఆంజనేయస్వామి గుడి కెళ్ళింది. అన్నయ్య ఫ్రెండుతో కల్సి సినిమాకి పోయాడు. నాన్నగారు ఏదో పనిమీద వీధిలోకి వెళ్ళారు. తమ్ముడు ఆడుకునేందుకు పోయాడు. ఇంక ఇంట్లో అక్కయ్యా, నేనూ వున్నాం. అక్కయ్యేమో దిండు గలీబు మీద చేత్తో ఎంబ్రాయిడరీ చేస్తోంది. నేను విశ్వనాథ సత్యనారాయణగారి నవల 'వేయి పడగలు' చదువుతున్నాను దీక్షగా. ఇంతలో పక్కింట్లోంచి సుజాత గొంతు, ఆవిడ మొగుడు గొంతూ గడబిడగా వినిపించాయి. అక్కయ్య తలెత్తి నా వైపు చూసింది. 'ఆఁ ఇది రోజూ వున్న భాగోతమేగా' అంటూ నా పుస్తకంలో తల దూర్చాను. కాని వాళ్ల గొడవలు తగ్గలేదు. నాకు చిరాకు కలిగింది. పుస్తకం మూసేసి గట్టిగా చప్పుడుచేస్తూ టేబిలు మీద పడేశాను.

ఓం నమః శివాయః

కం: లాపేక్ష లేదులే
ఫాలాక్షా పాదాక్రాంతనై ప్రణమిల్లెదన్
ఫిరంగి గుండు బెదరన్
ఫీలయ్యే రకంకాను కైలాస గిరీశా!

కం: పుల కుసుమిత తరుణి వాణి
ఫూలునుగాను, గంగేశుని ముద్దులబిడ్డన్
ఫృ, గృతజ్ఞగల్గి చూతును
ఫౄ, ఫ్రాటన పళుతిని బ్రతుకొమ్ము బహుకాలమున్.

కం: ఫెడాల్ మని తన్న వచ్చున్
ఫేలేకాలేదే ప్రతి సంవత్సరమున్
ఫైలోలో కెక్కె నాజయం.
ఫోనో గ్రాముంది, గ్రామఫోనుంది, నాకు బుద్ధుంది.

కం: ఫోర్తు క్లాసులో కలిగె
ఫౌండేషన్ సీవే వేసితయ్యా నా య్య
ఫంఢ మెంటల్ నాకొవయ్య
ఫః పక పక నవ్వెదర పిచ్చిగా వనితలే!

—రచయిత్రి: శ్రీమతి సరస్వతి గిరి

అక్కయ్య నాకేసి కోపంగా చూస్తూ 'ఏయ్! బుద్ధి లేదూ! నీ కోపాన్నంతా ఆ పుస్తకం మీద చూపిస్తావేం? అది ఏమాత్రం నలిగినా నాన్నగారిచేత నీకు అక్షింతలు తప్పవు చూస్కో' అంది.

అక్కయ్యన్న మాట నిజం. ఆ 'వేయి పడగలు' నాన్నగారి లైబ్రరీలోదీ. అది నలిగినా, చిరిగినా నాన్నారు చంపేస్తారను

కుంటూ పుస్తకాన్ని జాగ్రత్తగా వోసా సర్ది విసుగ్గా 'మరి లేకపోతే ఇదెక్కడి గొడవే. వాళ్ళింట్లో వాళ్ళు కొట్టుకొ చచ్చినా మనకేం? ఇలా పక్కవాళ్ళ

[illegible] డిస్టర్బెన్స్ కలిగిస్తారంటే ఎలా? ఆ మాత్రం సెన్సు తెలియక్కర్లా! పైగా ఇద్దరూ చదువుకున్నారు కూడాను. బోడి చదువులు' అంటూ తల రెండు చేతుల మధ్య పెట్టుకున్నాను. 'ష్. అలి పోటు, కూడా వస్తుంది.'

'అబ్బ. నెమ్మదిగా మాట్లాడు. నోరుంది కదాని అంత గట్టిగా నోటికొచ్చి నట్టు మాట్లాడెయ్యటమేనా? వాళ్లు వింటే ఏమవుతుంది? మళ్ళీ ఇదో కొత్త గొడవా? ఏం ఖర్మ.' అంది అక్కయ్య.

నేను సమాధానం చెప్దామని అనుకున్నాను. కాని—

'ఇది మరి బావుంది. ఆ అమ్మాయేదో కథ రాసుకుంటే దానికిక్కడ మీరు భుజాలు తడుముకోడమెందుకు? మరీ సిల్లీగా మాట్లాడకండి. ఆ పిల్ల వింటే బావుండదు. అయినా మీరిలా తాగి తందానా లాడ్డం వరసేం నాకు నచ్చలేదు. రోజూ ఏదో ఒక గొడవ. ఒక్క రోజు కూడా మనశ్శాంతి వుండటంలేదు. ఛీ, పాడు కొంప.' సుజాత గొంతు ఖంగుమని వినిపించింది.

నేను నిశ్చేష్టురాల్నయ్యాను.

ఇదెక్కడ ఘోరం? రాయక రాయక నేను కథరాస్తే ఆ తాగుబోతు పాత్రని తనలా వూహించుకున్నాడు కాబోలు. అయినా ఇతనిపేరుకూడ రామనాథమే నన్న సంగతి నాకు గుర్తేలేదు. కథలో రామనాథంలా ఇతనుకూడా తాగుతాడని నాకేం తెల్సు?

భుజంమీద మెత్తగా చెయ్యి తగిలింది. అక్కయ్య నుంచునివుంది 'ఇదేవిఁటే? విన్నావా?' అన్నాను.

'అదే నేను ఆశ్చర్యపోతున్నా' అంది అక్కయ్య.

సుజాత, మొగుడు; వాళ్లిద్దరి గొంతులూ తారాస్థాయికెళ్లి ఆగిపోయాయి. వెంటనే సన్నగా సుజాత ఏడుపుగొంతు వినిపించింది.

నేను ఉలిక్కిపడ్డాను 'అక్కా! అతను నాగురించి ఆవిణ్ణి కొడుతున్నాడు. నేవెళ్లి సర్దిచెప్పొస్తా!' అని గుమ్మంవైపు వెళ్ల బోతున్న నన్ను గట్టిగా పట్టుకుంది అక్కయ్య.

'నీకేవన్నా మతిపోయిందా? మొగుడు పెళ్లాలు కొట్టుకుచావనీ మధ్య నీకెందుకు? బావుండదు. నువ్వెళ్లకు అసలే అతను తలతిక్కమనిషి తాగుబోతూను.'

'అతన్ని మించిన తిక్కనాకూను అసలు రోజూ ఈగోల ఏవిటో తేల్చుకొస్తా.' అంటూ అక్కయ్య పిలుస్తున్నా ఆగకుండా సుజాత ఇంటికి పరిగెత్తాను.

'మీకు బుద్ధిలేదు వెధవ చిన్నవిషయం గురించి నన్ను మీరు చావబాతున్నారు. నాఉసురు మీకు తప్పకుండా తగుల్తుంది.

'నోర్మూయ్ ఏం వాగావ్? నాకు నీ ఉసురు తగుల్తుందా? ఆఁయ్! ఛీ పాపిష్టిదానా!'

'అబ్బా! చచ్చిపోయానండోయ్!!

తలుపు దగ్గర నుంచున్న నేనింక తాత్సారంచేస్తే లాభం లేదనిపించి భళ్లున తలుపు తోశాను. తలుపు తెరుచుకుంది. అతను సుజాతని కొడదామని ఎత్తిన చెయ్యి నన్ను చూడగానే దించేశాడు. సుజాత ఒంటిమీద బట్టలు సర్దుకుంది.

'ఎక్స్‌క్యూజుమీ!' అంటూ లోపల అడుగు పెట్టాను.

'ఎందుకొచ్చారిక్కడికి?' తీక్షణంగా చూస్తూ అడిగాడు.

అతని తీక్షణతని నేను లెక్కచెయ్య లేదు. ఆ తాగుబోతుతో వాదించడానికి సిద్ధపడే వచ్చానిక్కడికి.

నేను సమాధానం చెప్పేలోగా తిరిగి అతనే అన్నాడు.

'ఏం? ఇంకోకథకి ప్లాన్ వేసుకోడాని కొచ్చారా?' అతని గొంతులో వ్యంగ్యం స్పష్టమయింది నాకు.

ఏదో చెప్పుదామని ఒకడుగు ముందుకి వేశాను. గుప్పున కొట్టింది విస్కీవాసన. ఉక్కిరిబిక్కిరయ్యాను ఒక్కక్షణం. మరు నిమిషంలో తేరుకుని 'చూడండి మిస్టర్! మీరు పూర్తిగా అపార్థం చేసుకుంటు న్నారు నన్ను' అన్నాను గంభీరంగా.

సుజాత గబుక్కున నాదగ్గరకొచ్చి 'ప్లీజు మీరు వెళ్లిపొండి. అసలే ఆయన మూడ్ బాగాలేదు. మీ కథగురించి కానే కాదు మాగొడవ. అసలు కథ వేరేవుంది లెండి.' అంది దీనంగా.


నాకు సుజాతని చూస్తే చాలా జాలేసింది.

'ఏయ్ ముందు లోపలికిపద. చేసిన ఘనకార్యంవాలక ఇంకా ఆవిడగారితో గుసగుస లాడుతున్నావా? ఇంకా ఏం చెబుతున్నావే గురించి? నామొగుడు జులాయి వెధవ ఒఠ్ఠి తాగుబోతు ఇంకా......'

రానాను అతని మాటలు స్వేచ్ఛతని ఒదిలేస్తున్నాయి. నాకు పరమ అసహ్యం కలిగింది అతనిమీద.

అతనేదో వాగుతూ ఒక్కసారిగా సుజాత జుట్టు పట్టుకున్నాడు. సుజాత కెవ్వుమంది. నాగుండె జల్లుమందిభయంతో. ధైర్యంచేసి ఆమెకి అడ్డువెళ్లాను

'ఆగండి!' అన్నాను గర్జించి నట్టుగా.



ఆ క్షణంలో అతనికి నేనెలా కనిపించానో కాని రెండడుగులు వెనక్కివేసి ఆగిపోయి వింతగా నన్ను చూశాడు.

ఇదే అదననుకున్నాను. 'ఏం ఆడదంటే ఆటబొమ్మనుకున్నారా?'

'ఏ సినిమాలోదండీ ఈ డైలాగూ?' నిర్లక్ష్యంగా నవ్వుతూ అడిగాడు. నేను ఒక్కనిమిషం బిత్తరపోయాను. ఈసారి గొంతుతగ్గించి చిన్నస్థాయిలో అన్నాను. 'మీరు విద్యావంతులు. సభ్యతా సంస్కారాలంటే తెలియని అజ్ఞానులు కారు. ఒకరికి చెప్పాల్సిన మీరే మరొకరిచేత పాఠాలు చెప్పించు కుంటున్నారు. ఇంతకంటె ఘోరం వుంటుందా? పశువుల్లాపడి కొట్టుకోడానికి పిచ్చివాళ్లుకారే? తెల్లారితే ఆఫీసుల్లోనూ, రచ్చబండలమీదా కూర్చుని లెక్చర్లు దంచుతూంటారే? మీ చదువంతా ఇలాగేనా వినియోగపరిచేది? అసలు ఆవిడ మీకు ఎంత పెళ్లాం అయినా మనిషిని మరోమనిషి కొట్టేహక్కు ఎవరిచ్చారు మీకు? భార్యాభర్తలు మీ గొడవేదో మీరు చూసుకోవాలిగాని పక్కవాళ్ళందర్నీ కూడా పోగుచేసు కుంటున్నారే? మేం భార్యాభర్తలం మా వి ష య ం మీ కనవసరం. అంటారా?! ఆల్‌రైట్ మమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా మీగొడవ మీరు పడండి, అంతేకాని ఇదేం బాగాలేదు. మంచిమనిషికో మాట. మంచిగొడ్డుకో దెబ్బట,'

ఆగి అతని మొహంలోకి చూసిన ఆశ్చర్యానికి అంతులేదు.

అతని కళ్లు వర్షిస్తున్నాయి. తల ఒంచుకున్నాడు.

'క్షమించండి! మీవ్యక్తిగత విషయాల్లో కలగజేసు కున్నందుకు' అన్నాను.

'లేదు లేదు మీరే నన్ను క్షమించాలి.

నేను వచ్చినపని అయిపోయినట్టుగా ఒక్కనిమిషం ఆగి ఇవతలి కొచ్చేశాను.

*　　*　　*

'ఆఁ...పెద్ద నీలెక్చరు విని అతను మారిపోయాడను కుంటున్నావా? అవన్నీ కల్లబొల్లి కన్నీళ్లు. అదంతా నటన. ఆయన సంగతి సుజాత నాకు చెప్పిందిలే!'

'లేదక్కా! నిజంగానే అతను మారాడు. నాకు నమ్మకం వుంది.'

'సరే మంచిదేలే' అంది అక్కయ్య.

'నాకా రాత్రంతా బలే నిద్ర పట్టేసింది. తెల్లారింది. నిద్ర మంచం మీంచి దిక్కుండానే అక్క చెప్పిన వార్త విని నిర్విణ్ణురాలయ్యాను.

సుజాత, మొగుడు రాత్రికి రాత్రే ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయార్ట. నాకు చెప్పలేని దిగులేసింది. 'ఛ. ఇదంతా వెధవది నా కథ మూలంగానే వచ్చింది. నేనింక ఛస్తే కథ వ్రాయను.' అన్నాను.

'నీకేం పిచ్చా? వెర్రా? దానికీ దీనికీ సంబంధమేమిటీ? అయినా నేను చెప్ప లేదూ అతను తిక్కమనిషని?' అంది అక్కయ్య.

నా మొట్టమొదటి కథ ఇలా పరిణమించడం నాకెంతో బాధ కలిగించింది. ●

ప్రశ్నోత్తరాలు

...కె. రామలక్ష్మి...

ఆర్; కె.సిన్; కె.జె; కె.వి; కొణూరు

విత్యం జగత్తులో జరిగే మహత్తు ఏమిటి?

మనం ఊపిరి తీయడం!

ఎస్. ఎస్. ఆర్, విశాఖ

పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించు కున్నానండి...

అయితే సన్మానం చేయించమనవు కద!

జె. ఎస్. బి, కర్నూలు

స్త్రీకి ప్రేమ అనేది శరీరంపై ఉం టుందా లేక హృదయంలోనా?

ఎదుటి వ్యక్తి యిచ్చే సెక్యూరిటీపైన!

బి. జె. బి. ఆర్, విజయవాడ

సినిమా సరదాగా చూస్తారు. ఆఖరున జాతీయగీతం సరదాగా వినరెందుకండి?

ప్రేటియాటిజమ్ లేక.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

...వీళ్ళు చేసేది చేయక అలాంటివారిని విమర్శించితే ఒరిగేదేమిటి వీరికి?

ఏంలేదు. కంటకోసి తప్పు! విశ్వనాథని విమర్శిస్తే గొప్ప అన్నది ఫాషన్ అయింది కనుక వాళ్ళంతా అదే చేస్తారిప్పుడు. అంతమాత్రాన వారి ప్రఖ్యాతికి పాండిత్యానికి ఏం నష్టం రాదు. ఏకాభిప్రాయాల్ని లేనంతమాత్రాన నిందలు వేసుకోవడం హాస్యాస్పదం. అది కొన్నాళ్ళకి వాళ్ళే గ్రహిస్తారు.

కె. ఎస్. ఎల్, ఉయ్యూరు

మీ ఫోటో ఒకటి పంపకలరా!

గూడ్సు వోర్ యింకోసారి బుక్ చేయిస్తున్నా. కాసుకో చిట్టితల్లి.

పి. భద్రాచలం

మమతలు పెరగడానికి ఆధారం ఏమిటి?

మనిషి.



పాప, కాకినాడ

ఆడవాళ్ళు కూడా మనుషులేనా అనే వారిపై మీ అభిప్రాయం?

అసలలాంటి వాళ్ళతో ఎలా పరిచయం అయింది మీకు? !

టి. ఎల్. ఎమ్, గుంటూరు

అంతస్తుకి అగాధానికి కల దూరం ఎంత ?

అంతస్తు ఎంత ఎత్తు అయితే అంత!

వి. ఎస్, తాడికొండ

ఈ ప్రశ్నావళి ద్వారా మీ జీవితంలో మీరు నిజంగా సాధించినది ఏమిటి? ఎందుకీ శుష్క ప్రయాస?

పొరబడుతున్నారు. మనిషన్నాక స్వార్థంలేకుండా పనిచెయ్యరన్న ప్రాథమిక సత్యం మరిచిపోతే ఎలా?.. మీ బోంట్ల ఉత్తరాలు చదివితే వచ్చే కిక్కు వివరించడం కష్టం సతీష్‌గారూ, మరీ అంత శుష్క ప్రయాస అనేయకండి.

బి. ఎల్. ఎన్, సామర్లకోట

లా ?

ఈజా ఎ ఫంయిర్! కొంపవెచ్చగా వుంచుతుందో అంటిస్తుందో పడితేగాని తెలియదు!!

పి. వి, క్యాతూరు (?)

సమాజంలో ఒక వ్యక్తిగా ఎప్పుడు పరిగణింపబడుతాం?

ఓటువయస్సు వచ్చినప్పుడు,కట్నంతెచ్చేవయస్సు వచ్చినప్పుడు, ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడనప్పుడు!

ఆనంద్, మహబూబునగరం

హెచ్చెను హింసాద్వేషం. ఏమౌతుంది దేశం ?

కుక్కలు చింపిన విస్తరి!

వి. ఎస్. ఎన్, విజయవాడ

ఉత్తరాలు, కథలు, సీరియల్స్ కార్టూనులు రాయాలంటే ఏ ఎడ్రస్కి రాయాలి?

ఈ కార్డు రాసిన ఎడ్రసుకే—సంపాదకునిపేర!

జనశ్రీ, తిరుపతి

ఒక కథ రాయాలంటే ముందు కథను ఊహిస్తారా? లేక ప్రకృతి నాధారముగా చేసుకొని కథలోకి మీ ఆలోచనలు మలచు కొంటారా ?

నీ ప్రశ్న నాకర్థం అవలేదు తమ్ముడూ, ఊహించి రాస్తారా? యదార్థాన్ని రాస్తారా? అనా? యదార్థానికి ఊహ జోడిస్తారు. యదార్థ కథలు వేరు!

వి. కె. ఆర్, విశాఖపట్నం.

ఒక నిజం దాచడానికి నూరు అబద్ధాలు ఆడవలసి ఉంటుంది ఎందుకు?

నిజం విశ్వమంతా ఆక్రమిస్తుంది. అబద్ధాల ఆచ్ఛాదన అంతకుమించి ఉండాలికదా. అందుకు.

ఇ. సి. ఎస్. ఆర్, గుంటకల్

నేను ప్రేమించే పిల్లనే పెళ్లి చేసుకోవాలని ఉంది. మరేం చేయాలి?

కట్నం కానుకలూ, కులమతాలూ, నక్షత్రాలూ జాతకాలూ అన్నీ కుదిరే పిల్లని మీ తల్లి తండ్రులు వెంవేదాకా ఆగండి. ఆపిల్లనే ప్రేమించేసి పెళ్లి చేసుకున్నట్టు హాయిగా ఉండొచ్చు.

పి. ఎస్, విజయనగరం

స్త్రీల ఇంటలెక్చుని పురుషులు భరించ లేరని ఎక్కడో ఏ రచయిత్రో రాస్తే చదివాను...స్త్రీలు తాము అతి తెలివిగా ప్రవర్తించుతున్నామనుకొని తప్పడడుగు వేయడమే ఇంటలెక్చు అని తప్పుగా అను కొంటారు? మీ ఉద్దేశ్యం?

మీ ఉద్దేశ్యం తెలిసిందిగా! వాలు. మీరు అతి తెలివిగా చెప్పామనుకున్నారు. స్త్రీలకు ఇంటలెక్చు ఉందని! కాని ఏ రచయిత్రో రాసింది కోట్ చేస్తున్నట్టు నమ్మించడం దేనికి. నిజంగా తెలివైన ఆడదాన్ని చూసి ఉడుక్కోని మగవాళ్ళు చాలా అరుదు! ఏదో ఒకటని ఆ ఇంటలెక్చుకి కూడా ఆడతనం అంటగట్టాలని మగవారు. అది మీ స్వభావం. కాని ఒకటి మరువకండి మీరు ఉండన్నా లేదన్నా ఆడదానితెలివిపోదు!

వి. ఏ. ఆర్, నరసన్నపేట

తన దుఃఖాన్ని బాధను మరిచిపోడానికి త్రాగటము తప్ప మరి ఏ యితర మార్గము లేదంటారా ?

ఏ ఒక్క దేవదాసో తాగేందుకు. కరువై నా బొగ్గుంటలు సిటీలో ఉండే వాళ్ళు ఉలికితే దబకుడు వాళ్ళ నొప్పులు రాకుండ తాగుతారు, హై సొసైటీకి అంతా సరదాకి తాగుతారు. దుఃఖాలకి విరుగుడు పని ఒక్కటే

సినిమా


యువ దర్శకుని అపూర్వ సాధన

'ఫస్టు పిక్చర్‌తోనే బెస్టు డైరెక్టరు' అన్న పేరును సంపాయించడం అంటే మాటలా! అయినా, సాధించారు ఒక యువ దర్శకుడు. ఆయన ఎవరో తెలుసా?



'మేరీమాత'లో జయలలిత.

'దసరా బుల్లోడు' వర్ణచిత్రాన్ని అపూర్వంగా చిత్రీకరించిన వి. బి. రాజేంద్ర ప్రసాద్. ఆ చిత్రం హైదరాబాదు నగరంలో సంవత్సరం వరకు ప్రదర్శింపబడుతున్న సందర్భంలో, ఆయన్ను అభినందించడానికై, హాబిబుల్లా రోడ్డులోని వారి ఆఫీసుకి వెళ్ళారు. నేను వెళ్ళినప్పుడు శ్రీ రాజేంద్రప్రసాద్ తన తదుపరి చిత్ర కథను గూర్చి కొంత భాగం చెప్పారు. ఆయన వివరించినప్పుడే, ఎంతో థ్రిల్ ఫీలయ్యాను. స్క్రీన్ ప్లే అద్భుతంగా తయారు




'భార్యాబిడ్డలు'లో ఒక సన్నివేశం జగ్గయ్య, జయలలిత, కృష్ణకుమారి, బేబీడాలి.

సినివహా

చెయ్యడంలో దిట్ట అని 'దసరాబుల్లోడు' నిరూపించింది. కాబట్టి రెండవ చిత్రం కూడా బాగా వస్తుందనడంలో సందేహం లేదు.

బంగారుబాబు

జగపతి ఆర్ట్ పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించనున్న తొమ్మిదవ చిత్రానికి 'బంగారుబాబు' అని పేరు పెట్టినట్టు, నటసామ్రాట్ టైటిల్ రోల్‌ని గగించ నున్నట్లు, నాయికగా వాణిశ్రీ నటించేట్టు, దర్శకత్వాన్ని తనే నిర్వహించేటట్టు రాజేంద్రప్రసాద్ చెప్పారు. 'షూటింగు ఎప్పట్నుండి' అని అడిగాను. '1972 ఏప్రిల్ 19, 20, 21 తేదుల్లో మొదటి షెడ్యూలు అవుట్‌డోర్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రం అన్నపూర్ణా డిస్ట్రిబ్యూషన్‌లో విడుదలవుతుంది' అన్నారు జగపతి అధినేత. 'బంగారుబాబు' కలర్ చిత్రం యొక్క సాంకేతిక శాఖలను ఎస్. వెంకటరత్నం (డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ), ఆచార్య ఆత్రేయ (మాట పాటలు), మహదేవన్ (సంగీతం), అక్కినేని సంజీవి (కూర్పు), జి. వి. సుబ్బారావు (కళ), నరసింహ చౌదరి (రూపాలంకరణ) గార్లు నిర్వహిస్తారు. ఈ చిత్రంలో వెండితెర అతిరథ మహారథులందరూ అతిథులుగా కనిపిస్తారు.



శ్రీ రమణచిత్రవారి 'బుల్లెమ్మ-బుల్లోడు' వర్కింగ్ స్టిల్. నాయికా నాయకులు, దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, తదితర సాంకేతిక బృందాన్ని చిత్రంలో చూడవచ్చు.

రాధతో పిక్నిక్‌కి వెళ్లిన భార్యాబిడ్డలున్న మోహన్!

మోహన్ ఎం. ఎస్. సి. పాసయిన సంతోష సమాచారాన్ని తన భార్యా బిడ్డలకు తెలపడానికై గ్రామం వెళ్లాడు అని పాఠకులకు తెలిపి వున్నాము. డిగ్రీ చేత పుచ్చుకుని, వుద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా, దొరకలేదు మోహన్‌కి. మోహన్ మనస్సు పరి పరి ఆలోచనలతో పరిభ్రమించింది. ఒకరోజు దైవాధీనంగా మోహన్, తన ఆప్తమిత్రుడు మనోహర్‌ని కలియడం జరిగింది. మనోహర్ తన స్నేహితుడ్ని, మిల్ వోనర్ రాజారావుకు పరిచయం చేసాడు. మొదటి పరిచయంలోనే, మోహన్ని తన మేనేజరుగా పెట్టుకుందామనే ఆశ రాజారావుకు రావడం అలాగే జరగడం, త్రుటిలో సంభవించింది.

రాజారావుగారికి ఒక్కగానొక్క కుమార్తె వుంది. ఆమె పేరు రాధ. రూపంలో రంభను, చదువులో సరస్వతిని, తలదన్నిందా అనిపిస్తుంది. హుషారయిన యువకుడు, అందాల చందురుడు అయిన మోహన్ అంటే రాధకు ఏదో యిది! అందుకే ఒకరోజు రాధ, మోహన్ని పిక్నిక్‌కి తీసికెళ్ళింది. వెళ్లినచోట ఆ రాత్రి వుండవలసి వచ్చింది. అక్కడి కోయగూడెం ప్రజలు చేసిన జానపద నృత్యం కూడా రాధా మోహన్లు చూశారు. తన ప్రక్కనే వున్న మోహన్ని తన మనోనాథుడిగా వూహించుకుంది రాధ. తియ్యటి భావాలతో తన జీవితంలో నవ వసంతాలు పండినట్లు వూహించింది. వాళ్ళ వూహాజీవితం యెలా వుందో మీకు తెలియాలిగా.

రాధ: ఊరుకున్న నన్ను నువ్వే ఊరించావు
నేనోపలేనంతగా వుడికించావు

మోహన్: ఊరించానా! నిన్నుడికించానా

ఒట్టొట్టి నిందలేస్తే ఒప్పుకోనూ
నా కుడుకెక్కిందంటే నే నూరుకోనూ
అంటూ రాధామోహన్లు జానపద నృత్యం నాయకీనాయకులుగా అల్లరి చేసారు. ఇంతకీ ఈ రసవత్తర ఘట్టం ఏ చిత్రంలో వస్తుందో తెలుసా?

పై దృశ్యం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్



'శ్రీకృష్ణ—సత్య'లో
ఎన్. టి. రామారావు.

వారి రంగుల చిత్రం 'భార్యా బిడ్డలు'లో కనిపిస్తుంది. శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు భారీ ఎత్తున నిర్మించిన 'భార్యా బిడ్డలు' చిత్రాన్ని తాతినేని రామారావు అత్యంత ఆకర్షణీయంగా చిత్రీకరించారట. ప్రజల మనస్సుకి నచ్చే కథలనే యింత వరకు పి. ఏ. పి. అందించింది. ఆ ఆన

తెర వెనుక బంగ్లాదేశ్

ప్రపంచ యుద్ధం రాదు

'ఇండియా — పాకిస్తాన్ యుద్ధం విజృంభించి, ప్రపంచ యుద్ధంగా మారే అవకాశం వుందా?' అని నట స్రామ్రాట్ నాగేశ్వరరావుని ప్రశ్నించాను. 'అలాంటి అవకాశం ఏకోశాన కనిపించడంలేదు. ఈ యుద్ధంలో రష్యాగాని, చైనా, అమెరికాలుగాని పాల్గొనే అవకాశం ఏ మాత్రం లేదు,' అని సమాధానమిచ్చారు.

భయంకర రక్తపాతం

'బంగ్లాదేశ్'ని ప్రజాస్వామ్య రాజ్యంగా గుర్తించడంపై మీ అభిప్రాయం చెప్పగలరా?' అని అడిగాను. 'మన ప్రభుత్వ చర్య అత్యంత శ్లాఘనీయమేనని నేను అభిప్రాయ పడుతున్నాను' అన్నారు. 'న్యాయమైన కోర్కెను సమర్థించడంలో తప్పేముంది?' అన్నారు. 'ఎన్నికల్లో గెలిచిన మెజారిటీ పార్టీకి రాజ్యాంగం అప్పచెప్పకపోగా, ఆదేశ ప్రజలపై దారుణ హింసాకాండ జరిపిన పాకిస్తాన్ సైనిక ప్రభుత్వాన్ని నిరసించడంలో అన్యాయమేముంది' అన్నారు అక్కినేని. 'మన దేశం ఆర్థికంగా యిబ్బందుల్లో వున్నా, మన పొరుగుదేశ ప్రజలు శరణార్థులై ఆశ్రయించినప్పుడు, వారికి వసతులు కల్పించవలసిన బాధ్యత మనదే గదా. రోజుకి 4 కోట్ల రూపాయలు శరణార్థులపై వెచ్చిస్తున్న మన ప్రభుత్వాన్ని అందరూ అభినందించాల్సిందే. మరి కొన్నాళ్ళుపోతే, 'బంగ్లాదేశ్'ని మరిన్ని దేశాలు గుర్తించడం తథ్యం. ఏది ఎలా వున్నా, యిప్పుడు జరుగుతున్న రక్తపాతం అనవసరంగా యేర్పడింది అనే చెప్పాలి. 'నిద్రపోయే పులిని రెచ్చగొట్టినట్టు' మనల్ని పాకిస్తాన్ రెచ్చగొట్టింది.' అన్నారు.

మంచి మిత్రుడు

'బంగ్లాదేశ్ గుర్తింపుపై మీ వ్యాఖ్య ఏమిటి?' అని శోభన్‌బాబును అడిగాను. 'అది తప్ప వేరే మార్గం లేదనే అనిపిస్తుంది. అప్పుడే ఆదేశానికి సముచిత స్థానం ప్రపంచ దేశాల్లో ఏర్పడుతుంది. ఈ సందర్భంలో మనకు నిజమైన మిత్రుడు, ఆపత్సమయంలో ఆదుకునే స్నేహితుడు రష్యా ఒక్కడేనని ఋజువైంది. రష్యాకి మనమెంతగానో ఋణపడి వున్నాము' అన్నారు. 'బంగ్లాదేశ్ నిధికి మీరేమయినా విరాళం యిచ్చారా?' అన్న నా ప్రశ్నకు 'పెద్దలెవరయినా పూనుకుంటే, నా శాయశక్తులా సహాయపడగలను' అన్నారు శోభన్.


జవానులకు జోహారు

'ఇండియా ప్రభుత్వం బంగ్లాదేశ్‌ని గుర్తించడం చరిత్ర ప్రసిద్ధమవుతుంది. మన వీరజవానుల ధైర్య సాహసాలకు మనం జోహారులు అర్పించాలి. అమెరికా ఎయిడ్ కట్ చెయ్యడం దారుణంగ వుంది. సాటి మానవుడు ఆపదలో వుంటే, ఆదుకోవడం మన కనీస ధర్మం. ఈ కార్యనిర్వహణలో మనం ముందంజ వేసాము. పాకిస్తాన్ అనవసరంగా, అబద్ధమైన ఆరోపణలతో మనపై దాడి చేసింది. విరోధులకు మన సైనికులు మంచి గుణపాఠం నేర్పుతున్నారు. మన సైనికులకోసం నా శక్తి మేరకు ఎలాంటి సహాయం చెయ్యమన్నా, చేస్తాను' అంది కాంచన.

మానవసేవే మాధవసేవ

'న్యాయం, ధర్మం ఎప్పుడూ జయిస్తుంది అనే నమ్మకం నాకుంది. మానవసేవే మాధవసేవ అన్నారు పెద్దలు. మనదేశం బంగ్లాదేశ్‌కి ఇంతవరకు చేస్తున్న సేవ మానవత్వంతో కూడుకున్నదవడంవల్ల, ఈయుద్ధంలో మన సైనికులు విజయలక్ష్మిని చేపట్టడం ఖాయం' అంది గీతాంజలి.

—శ్రీనివాస్



'మానవుడు—దానవుడు' నాయికలతో నిర్మాత చిన్నపరెడ్డి.

వాయితి 'భార్యా బిడ్డలు' కూడా వర్తి స్తుంది.

మేరీ మాతగా ఊర్వశి

సినిమాను కేవలం వ్యాపారంగా మాత్రమే గాక, విజ్ఞాన వినోదాల ప్రతి రూపంగా ఎంచే నిర్మాతలు తెలుగులో అరుదుగా కనిపిస్తారు. అలాంటి మంచి ఆశయాలు గల నిర్మాత లెవరో ప్రజలకు బాగా తెలుసు. ఆ కోవకు చెందిన నిర్మాత ల్లోకి ఉషశ్రీ చిన్నపరెడ్డి చేరారు.

సినిమా

చిన్నపరెడ్డి ఏసుక్రీస్తు జీవిత చరిత్రను వెండి తెరకు ఎక్కించడానికి పుప్రక్రమిం చడం ఒక వైపు సాహసమే అనిపించినా, మరొక వైపు వర్‌థీ ఎటంప్ట్ అనేది భావాన్ని పరిశ్రమ అంతటా విన్నాను. 'ఏసునాథుని జీవితంలో సంభవించిన క్లిష్ట నష్టాలు, ఆయన ప్రజలకు బోధించిన హితోక్తులు ఆయనలోని మహాత్మ్యం' సినిమా ద్వారా ప్రచారం చెయ్యడమంటే, ఏసుక్రీస్తుకి సంబంధించిన అన్ని వ్యవహా రాలను కూలంకషంగా తెలుసుకోవడం చాలా అవసరం. ఈ కథకు స్క్రీన్‌ప్లే వ్రాయడ మంటే ఒక యజ్ఞాన్ని పూర్తి చేసినట్టే. చిన్నపరెడ్డి మరొక విషయానికి ఆధిప దించాలి.

జీసస్ క్రయిస్ట్ పాత్రకు శోభన్ బాబును, మేరీ పాత్రకి శారదను, జూడా వేషానికి సత్యనారాయణను నిర్ణయించారు.

విదేశీ మార్కెట్లు

'ఏసుక్రీస్తు' చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించి, విదేశీ మార్కెట్‌కు ఆంగ్లంలో అనువదించి, భక్తి ప్రచారంతో బాటు ధన ప్రాప్తిని కూడా పొందాలనే తలంపు చిన్నపరెడ్డికి యేర్పడింది. 'ఏసు ప్రభువు' చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వాన్ని, సుకదేవ్ ఛాయాగ్రహణాన్ని, అంకిరెడ్డి కూర్పును, సూరన్న శిల్పాన్ని నిర్వహిస్తారు. ఈ చిత్ర నిర్మాణ సంధ ర్భంగా వీనస్ స్టుడియోలో చిన్నపరెడ్డి పాత్రికేయులందరినీ సమావేశపరచి అల్పా హార విందు నిచ్చారు.

నర్తకిని రక్షించిన ప్రేక్షకుడు!

అది ఒక అధునాతనమైన నైట్ క్లబ్బు. రీటా అనే డాన్సరు బ్రహ్మాం డంగా నృత్యం చేస్తూంది ప్రేక్షకులు మైమరచి ఎలకించారు. డ్యాన్సు ముగిసింది. రవుడీలు కొందరు ఆమెను బలాత్కరించ బోయారు. రీటా 'హెల్ప్' అంటూ గావు కేక పెట్టింది. ప్రేక్షకుడొకడు వీరా వేశంతో వచ్చి, ఆ రవుడీలను చితక గొట్టాడు. రీటా శీలాన్ని కాపాడాడు. ఆ వీరుడే ఫల్గుణా వారి 'జగత్ జెంత్రీలు' కథానాయకుడు భారత్. డ్యాన్సర్‌గా వాణిశ్రీ, దేశంకోసం ఏ త్యాగం చెయ్యడాని కయినా వెనుకాడని భారత్‌గా శోభన్ సరి కొత్త పాత్రల్లో పోటా పోటీగా నటిం చారు. క్రయిమ్ చిత్ర నిర్మాణంలో తమ కున్న ప్రత్యేకతని ఏకామ్రేశ్వరరావు, రాఘ వులు మరొకసారి నిరూపించారు 'జగత్ జెంత్రీలు' లో.

'జగత్ జెంత్రీలు' కథ, మాటలను దాసరి నారాయణరావు వ్రాశారు. సంగీతాన్ని కోదండపాణి, కెమెరాను కన్నప్ప నిర్వహిం చిన యీ వెరైటి బాండ్ చిత్రంలో శోభన్, వాణిశ్రీ, ప్రభాకరరెడ్డి, రాజబాబు,

సినిమా డైరీ

● ఉషశ్రీ 'మానవుడు—దానవుడు' ఎనిమిదిరీళ్లు పూర్తయింది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.


● రవిశంకర్ ఫిలిమ్స్ ప్రొడక్షన్ నెం.1 షూటింగు డిశంబరు 2 నుండి 9 వరకు ప్రసాద్ లో జరిగింది. జమున, గుమ్మడి, సూర్యకాంతం, రేణుక, నల్లరామమూర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు. బి. ఎస్. నారాయణ దర్శకుడు.


● పి. ఎస్. ఆర్.పిక్చర్స్ రంగుల క్రయిమ్ చిత్రం షూటింగు డిశంబరు 6 నుండి 13 వరకు వాహినీ, ఎ.వి.ఎం.లో జరిగింది. రామకృష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు.

● జెమినీపిక్చర్స్ వారి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం షూటింగు డిశంబరు 8నుండి 15 వరకు జెమినీలో జరుగుతుంది. వి. మధుసూదనరావు దర్శకత్వంలో నాగేశ్వరరావు, గుమ్మడి, కాంచన గీతాంజలి, నిర్మల పాల్గొంటారు.

● శ్రీ రమణచిత్ర 'బుల్లెమ్మ బుల్లోడు' షూటింగు పూర్తయింది. చలం హీరోగా సరికొత్త పాత్రను పోషించిన యీ చిత్రానికి సాగంజనేయులు దర్శకుడు.

● హీరో కృష్ణ సమర్పించిన ('పండంటి కాపురం') వందరోజుల పండుగ హోటల్ అశోకాలో డిశంబరు 2న అత్యంత వైభవంగా జరిగింది.


తప్పక చూడండి!
క్రిస్మస్ కానుక
శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ ఫిలింస్
మేరీ మాత
ఈస్ట్మన్ కలర్
మాటలు పాటలు: శ్రీ
సంగీతం: జి. దేవరాజన్
స్క్రీన్ ప్లే నిర్మాత దర్శకుడు: కె. తంగప్పన్



'అమ్మమాట'లో ఒక దృశ్యం. సావిత్రి, శోభన్‌బాబు, వాణిశ్రీ.

త్యాగరాజు, జ్యోతిలక్ష్మి, రేణుక, విజయ భాను, విజయలక్ష్మి, విజయరాధిక, డా. శివ రామకృష్ణయ్య ముఖ్య పాత్రధారులు. 'పచ్చని సంసారం' ఫేమ్ లక్ష్మీదీపక్ దర్శకత్వంలో ముస్తాబయిన యీ క్రయిమ్ థ్రిల్లర్ డిశంబరు 29 న లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ రెండవ చిత్రం

ప్రముఖ నిర్మాత, అనేక విజయవంత

సినిమా

మైన చిత్రాలను అందించిన అన్నపూర్ణా సంస్థాధినేత అయిన దుక్కిపాటి మధుసూదనరావు అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ అనేడి నూతన చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి, మొదటి కానుకగా 'అమాయకురాలు' చిత్రాన్ని నిర్మించి, ప్రేక్షక అభిమానాన్ని విపరీతంగా చూరగొన్న విషయం మనందరికీ తెలుసు. దుక్కిపాటిగారికి సంగీత సాహిత్యాల్లో, రచనా వ్యాసంగంలో వ్యవహారదక్షతలో వున్న ప్రావీణ్యతే ఆయన విజయానికి కారణం అనడం సముచితం. దుక్కిపాటిగారి చిత్రాల్లో అసభ్య శృంగారమో, జుగుప్సాకరమైన దృశ్యమో మచ్చుకయినా కనిపించదు. స్క్రీన్‌ప్లే తయారు చెయ్యడంలో అందెవేసిన చేయి. ఒక సినిమాకి స్క్రీన్‌ప్లే ఆయువుపట్టు లాంటిది.

విజేతకి సినిమా రూపం

ప్రముఖ నవలా రచయిత్రి విరచితమైన 'విజేత' అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ వారి రెండవ చిత్రంగా నిర్మింప బడుతూంది. అఖిలభారత స్థాయిలో వుత్తమ దర్శకుడిగా పరిగణింపబడుతున్న ఆదుర్తి సుబ్బారావు యీ చిత్రానికి దర్శకుడు. ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మింపబడే యీ చిత్రానికి ఆచార్య ఆత్రేయ కలం, సెల్వరాజు ఛాయాగ్రహణం, జి. వి సుబ్బారావు శిల్పం, కె. రామిరెడ్డి సహాయ దర్శకత్వం నిర్వహిస్తారు నాయకీ నాయకులుగా వాణిశ్రీ, నాగేశ్వరరావు నటిస్తున్నారు ముఖ్య పాత్రలను గుమ్మడి, పద్మనాభం, రాజబాబు, అంజలీదేవి, వెన్నిరఆడై నిర్మల, సూర్యకాంతం (గెస్టు) ధరిస్తారు డిసెంబరు 22 న సారథి స్టుడియోలో మొదటి షెడ్యూలు ప్రారంభమవుతుంది. అన్నపూర్ణా రిలీజు.



'మోసగాడొస్తున్నాడు జాగ్రత్త' లో రాజసులోచన, కృష్ణ, జ్యోతిలక్ష్మి.

మీకు తెలుసా?

ఉషశ్రీ నిర్మాత చిన్నపరెడ్డి అతి త్వరలో ఒక సినిమా పత్రికను ఆఫ్‌సెట్‌లో ప్రారంభిస్తారట. దానికి ఆయనే ఎడిటరుఅట.

హీరో నాగేశ్వరరావు ధరిస్తున్న 'కళ్లజోడు' అమెరికన్లని విపరీతంగా ఆకర్షించిందట అలాంటి ఫ్రేములు షాపుల్లో దొరకవట.

'సంస్కార్' కన్నడ చిత్రానికి భారత ప్రభుత్వపు ఉత్తమ చిత్రం బహుమతి వచ్చింది.

'భారత్'గా సంజీవ కుమార్ 'ఊర్వశిగా' రెహానాసుల్తాన్ ఎన్నిక అయ్యారు. ఉత్తమ దర్శకుడు సత్యజిత్‌రాయ్.

అభిమానుల ఉత్తరాలు !

'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రంలో అద్భుతంగా నటించినందుకు ఆంధ్ర ప్రేక్షకులు శోభన్ బాబుకి అభినందన ఉత్తరాలు కోకొల్లలుగా వ్రాస్తున్నారు. నేను విన్న కొన్ని ఉత్తరాల సారాంశం మీకు చెపుతాను. 'వర్తమానంలో తెలుగు రంగానికి ఒక బలమైన హీరో వున్నాడని నిరూపించారు. తండ్రి పాత్రకు పరిపూర్ణ న్యాయం చేకూర్చారు. మీరు యికపై యే పాత్రనయిన సునాయాసంగా నటించవచ్చు. 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో మీరు ఏసుక్రీస్తుగా నటిస్తున్నారన్న వార్త చూచి అమందానంద భరితులమయ్యాము. మీ శ్రీరాముడి వేషం తెరపై ఎప్పుడు కనిపిస్తుందా అని వువ్విళ్ళూరుతున్నాము' అంటూ శోభన్‌పై ప్రేక్షకులు అభిమాన వర్షాన్ని కురిపిస్తున్నారు.

బాధ్యత పెరిగిన హీరో

'ఇప్పుడే నా బాధ్యత పెరిగింది. ఇకపై నేను వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా, నాపై ప్రేక్షకులు మోపిన భారాన్ని కాపాడుకుంటూ, నా శక్తి వంచన లేకుండా ప్రతి పాత్రను పోషిస్తాను. నా నిర్మాతలు నవ్వుతూ వుండాలి. ప్రేక్షకులు తమ ఆశీస్సులను, అభిమానాన్ని, వసూళ్ళని యిచ్చి నన్ను ప్రోత్సహించగలరనే నమ్మకం నాకు వుంది. అందుకే ముమ్ముందు వెరైటీ పాత్రలనే నిర్వహించదలిచాను' అన్నారు 'మానవుడు దానవుడు' సెట్లో. 'మీ నిర్ణయం ఆరోగ్యకరమైనదిగానూ వుంది; మీకు మంచి యశస్సును తెచ్చిపెట్టేదిగానూ వుంది' అని అభినందించాను.

శోభన్‌బాబు సెలెక్ట్ చేసుకున్న నిర్మాతలందరూ (10 మంది) మంచి అభిరుచి, ఆర్థికస్తోమత, బలమైన టెక్నికల్ యూనిట్‌లు వున్నవాళ్ళే. అందుచేత శోభన్ బాబు భవిష్యత్తు చాలా బాగుండే సూచనలు కనిపిస్తున్నాయి. 'పరుగిడి పాలు త్రాగడంకన్నా, నిలబడి నీళ్ళు త్రాగడమే నయం' అని ఒకప్పుడు నాతో శోభన్ అన్నారు. అది అక్షరాలా నిజమైంది.

సంచలన చిత్రం

భరణి పిక్చర్స్ 19 వ చిత్రంయొక్క షూటింగు నవంబరు 12 నుండి 5 వరకు వారి స్వంత స్టుడియోలో జరిగింది. 'మాన్మథ మేలనమ్మా' అనెడి కర్ణాటక బాణిపాటను భానుమతి మృదు మధురంగా పాడగా, ఆమెపైనే చిత్రీకరణకూడా జరిగింది. ఈపాట చిత్రీకరణతోబాటు, పద్మనాభం, ధూళిపాళ, ఛాయాదేవి, నూతన తారలు మాలతి, రాజ్యలక్ష్మి పాల్గొన్న కొన్ని సన్నివేశాలను దర్శకురాలు భానుమతి ప్రతిభావంతంగా సెల్యులాయిడ్‌పై మలిచారు.



'కిల్లాడీ బుల్లోడు' లో ఒక నృత్యం !

అమృతగానం

అనాధ శరణాలయం సెట్‌పై నవంబరు 16 నుండి 19 వరకు మరొక షెడ్యూలులో భానుమతి వసిపావను

గొకొడుతూ పాడిన జోలపాట చిత్రీక రించబడింది. సూర్యాకాంతం, ఛాయాదేవి, మోహన, ధూళిపాళ మొదలగువారు పాల్గొన్న ఒక హాస్య సన్నివేశాన్ని కూడా చిత్రీకరించారు. చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా, వుత్తేజంగా, వుండేట్లు భానుమతి దర్శకత్వం నెరపుతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో డి. వి. నరస రాజుగారి సంభాషణలతో బాటు, భాను మతిగారు కొన్ని మార్పులు, చేర్పులు

సినిమా

చేస్తూ 'మట్టిలో మాణిక్యం' లోవలెనే చక్కటి హాస్యం, పదునైన వ్యంగ్యం కూర్చుకున్నారు. ఈ చిత్రానికి యిదొక హైలైటుగా భావిస్తున్నారు.

ఈ సాంఘికానికి కథ, స్క్రీన్‌ప్లే దర్శ కత్వం భానుమతిగారే; సంగీతాన్ని భాను మతి, సత్యం సమకూరుస్తున్నారు. ఛాయను లక్ష్మన్‌గోరే నిర్వహిస్తున్నారు.



'అందంకోసం పందెం'లో విజయలలిత, రాజనాల.

ముఖ్యపాత్రలను భానుమతి, కృష్ణ, నాగ భూషణం, నాగయ్య, మిక్కిలినేని, కృష్ణం రాజు, ధూళిపాళ, పద్మనాభం, సాక్షి రంగారావు, సూర్యకాంతం, కుమారి పద్మిని, ఛాయాదేవి, నూతననటి రాజ్య లక్ష్మి పోషిస్తున్నారు. నవయుగ విడుదల.

బంగ్లాదేశ్ గుర్తింపుపై కొందరు సినిమా ప్రముఖులు అభిప్రాయాలు!

నిర్విరామంగా షూటింగుల్లో పాల్గొంటూ రాజకీయాల పట్ల ఆసక్తి కనపరుస్తూ గమనిస్తూ ఉండే నటీనటులు మన పరి శ్రమలో కొందరు ఉన్నారు. అలాంటి వారిలో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, నాగభూషణం, వాణిశ్రీ, సత్యనారాయణ మొదలైన వారు ఉన్నారు.

భారతదేశం బంగ్లాదేశ్‌ని గుర్తించింది. ఈ సమస్య మీద నేను అభిప్రాయ సేకరణకు పూనుకున్నప్పుడు శ్రీ నాగేశ్వరరావును కలిసి "బంగ్లాదేశ్ గుర్తింపుపై మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగాను. 'గుర్తించి చాలా మంచి పనిచేసింది. గుర్తించక పోయినట్లయితే భారత్ బంగ్లాదేశ్‌ని కబళించే ప్రయత్నాలు చేస్తున్నదని ప్రపంచదేశాలు అనుకునే అవకాశం కలిగేది. మనం అపనిందల పాలయ్యే వాళ్లం. దేశప్రజల్ని చంపుతూంటే చూస్తూ ఊరుకోలేని మానవతా దృక్పథంతో యీ నిర్ణయం ఎంతో సముచితమైనది' అన్నారు, వెంటనే, మన ప్రముఖ నటుడు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు.

ప్రసిద్ధ దర్శకుడు శ్రీ వి. మధుసూదన రావు మాట్లాడుతూ 'సరియైన సమయంలో గుర్తించింది మన ప్రభుత్వం. మానవత దృష్ట్యా యీ చర్య తీసుకోవటం ఎంతో అవసరం' అన్నారు.

కారెక్టర్ నటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు - యీ సమస్య మీద చర్చిస్తూ మానవత్వం దృష్ట్యా మనం గుర్తించక పోవటం తప్పు! అసలే అంతంత మాత్రంగా వున్న మనదేశపు ఆర్థిక స్థితిగతుల్ని ఆలో చించుకుంటే ఇది మనకు అదనపు బాధ్యత! ఇపుడు కోటి మంది బాధ్యతే మనం తీసుకో వలసి వచ్చింది. ఇక నుంచి మరొక ఆరు కోట్ల మంది బాధ్యత కూడా స్వీకరించవలసి వస్తుందేమో? మానవత్వమే ప్రధానంగా గల మన యీ రాజకీయపు విధానంలోని మంచి చెడులను కాలమే నిర్ణయించాలి!' అన్నారు.

కుమారి వాణిశ్రీ కొద్ది క్షణాలు ఆలో చించి "గుర్తించటంలో తప్పులేదు గాని, అందువల్ల ముందు ముందు మనం ఎదుర్కో వలసిన ఇబ్బందులు అనేకం ఎదురు కావచ్చు" అన్నారు, నెమ్మదిగా.

"ఇండియా గుర్తించటం యీ సమయంలో చాలా అవసరం. అందువల్ల యిపుడు మన మీద కోటి మంది బరువే వున్నా, ఇక మీదట ఆరు కోట్ల మంది భారమూ, వహించవలసి వుంటుంది. అయినా మానవత దృష్ట్యా మంచితనం దృష్ట్యా మనం గుర్తిం చటంలో ఎంతో గొప్పతనముంది" అన్నారు ప్రముఖ విలన్ నటుడు శ్రీ కె. సత్యనారాయణ.

"ఇప్పటికయినా గుర్తించింది, ఆలస్యం అయినా గుర్తింపు జరిగింది గనుక సంతో షము, అందుకు భారత ప్రభుత్వాన్ని మన మంతా అభినందించాలి" అన్నారు, కారెక్టర్ నటుడు శ్రీ నాగభూషణం.

రాజకీయాలతో నాడూ, నేడూ పొత్తు వున్న శ్రీ నాగయ్య ఇది రాసే సమయానికి నగరంలో లేనందువల్ల—వారి అభిప్రాయాన్ని అందించ లేకపోవటం జరిగింది.

— మోహన్‌కుమార్

సంక్రాంతికి మొనగాడొస్తున్నాడు జాగ్రత్త!

రవిచిత్ర ఫిలిమ్స్ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న 'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త' షూటింగు పూర్తయింది నవంబరులో 20 రోజులు నిర్విరామంగా షూటింగు జరిగింది. ప్రస్తుతం ఫైనల్ ఎడిటింగు జరుగుతూంది.

చెంగల్పట్టు సమీపంలో ఆయకట్టుల మధ్య, 74 వేల రూపాయల ఖర్చుతో భారీఎత్తున వీధి సెట్టు నిర్మించి, షూటింగు జరిపారు. హాలివుడ్ చిత్రాలను

మరిపించే వాస్తవికత, ఘనత ఆ సెట్స్‌లో వున్నాయని, చూసినవాళ్ళు ప్రశంసించారు. కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, జ్యోతిలక్ష్మి, రాజసులోచన ఆ సెట్స్‌లో పాల్గొన్నారు. కావేరినది తీరంలో, హొగెనెక్కల్ జలపాతంవద్ద మరి కొన్ని దృశ్యాలు రమణీయంగా చిత్రించబడ్డాయి. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల చెయ్యాలని నిర్మాత వై. వి. రావ్ సంకల్పం.

'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త' చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే వి. ప్రతాపరావు వ్రాశారు. మాటలను వేటూరి, సంగీతాన్ని సత్యం, ఛాయను దేవరాజు, కళను చలం, కూర్పుని బాలు, సహాయ దర్శకత్వాన్ని కత్తుల గోపాలకృష్ణ నిర్వహిస్తున్న ఈ క్రయిమ్ థ్రిల్లర్‌కి దర్శకుడెవరో తెలుసా? 'రివాల్వర్ రాణి' ఫేమ్ కె. వి. ఎస్. కుటుంబరావే. పూర్ణా రిలీజ్. నిర్మాత వై. వి. రావ్ నిర్మించిన అన్ని చిత్రాలు ప్రజాదరణ పొందివున్నాయి.

రవిరాజ్ ప్రొడక్షన్స్

రవిరాజ ప్రొడక్షన్స్‌వారి తొలితెలుగు సాంఘిక చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం ఈనెల 7వ తేదీ అరుణా స్టూడియోలో జరిగింది. శ్రీమతి శాంతకుమారి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. శ్రీమతి విజయ నిర్మల క్లాప్ కొట్టారు. మొదటి షాట్ వాణిశ్రీమీద చిత్రీకరించడం జరిగింది.

ఈ ఉత్సవానికి ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు శ్రీ పి. పుల్లయ్య, శ్రీ కె. విశ్వనాథ్, పద్మశ్రీ ఫిలింస్ అధినేత శ్రీ వి. వెంకటేశ్వర్లు, కృష్ణ ఇంకా చిత్రసీమకు సంబంధించిన ప్రముఖులు, పత్రికా ప్రతినిధులు విచ్చేశారు.

చిత్రం విజయం సాధించాలని నిర్మాత కేశవ జయరాంను పెద్దలు ఆశీర్వదించారు. ఈ చిత్రానికి డి. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం వహిస్తున్నారు.

—శ్రీనివాస్



'జగత్ జెంత్రీలు'లో జ్యోతిలక్ష్మి నృత్యం.



'మోసగాళ్లకు మోసగాడు' శతదినోత్సవ సభలో గురువు శ్రీ ఆదుర్తికి పూలమాల వేసి నమస్కరిస్తున్న కృష్ణ.

మోసగాళ్ళకు మోసగాడు శతదినోత్సవం

హీరో కృష్ణ సమర్పించిన శ్రీ పద్మాలయా మూవీస్ వారి ఈస్ట్మన్ కలర్ చిత్రం మోసగాళ్లకు మోసగాడు డిశంబరు 4 వ తేదీన మద్రాసులోని హోటల్ అశోకాలో శతదినోత్సవ వేడుకలు జరుపుకున్నది.

ఫిలిం పరిశ్రమకు చెందిన అన్ని శాఖలవారు, పత్రికా రచయితలు యీ ఉత్సవ సభకు వచ్చారు. సాయంత్రం ఆరుగంటలకు అల్పాహార విందుతో ఆరంభమైన యీ శతదినోత్సవ సభకు ప్రఖ్యాత దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీమతి భానుమతీరామకృష్ణ ముఖ్య అతిథిగ సభను అలంకరించారు. విఖ్యాత నిర్మాత శ్రీ డూండీ, శ్రీ పద్మాలయా మూవీస్ తరఫున ఆచిత్రంలో పాల్గొన్న నటీనటులకు సాంకేతిక నిపుణులకు 50 షీల్డులను 40 బంగారు ఉంగరాలను బహూకరించారు. అధ్యక్షుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు మాట్లాడుతూ "కృష్ణ నావాడు అని చెప్పుకునే అర్హత [illegible]కున్నది ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో హాలీవుడ్ చిత్రాలస్థాయిలో నిర్మించిన యీ చిత్రం శతదినోత్సవం జరుపుకోవటం నాకు సంతోషాన్ని కలిగిస్తున్నది." అన్నారు.

పద్మశ్రీ శ్రీమతి భానుమతీ రామకృష్ణ తమ ప్రసంగంలో పరిశ్రమలోని మనుషుల్లో కృత్రిమత్వం ఎక్కువగా కానవస్తుందని, అలాంటి గొడవ లేకుండ కృష్ణ చాలా సహజంగ మాట్లాడుతారని అందుకే ఆయన మంచివాడని—యీచిత్రం నూరు రోజుల పండుగ జరుపుకోవటం ఆనందదాయకమనీ చెప్పారు.

కృష్ణ మాట్లాడుతూ చలన చిత్రపరిశ్రమలో నటుడిగా నేనీనాటి యింత అభివృద్ధిని సాధించటానికి తోడ్పడిన శ్రీయుతులు ఆదుర్తి సుబ్బారావు, డూండీ గార్లకు, నేను నిర్మాతగా నిలబడటానికీ, నా చిత్రాలు విజయవంతంగా ప్రదర్శింపబడటానికి కారకులైన శ్రీ ఫిలింస్ పంపిణీ సంస్థ వారికీ కృతజ్ఞతలు అన్నారు.

శ్రీ ఆరుద్ర వందన సమర్పణతో సభ ముగిసింది.



'మోసగాళ్ళకు మోసగాడు' శతదినోత్సవ సభకు హాజరయిన కొందరు సినిమా ప్రముఖులు.

రవివర్మ చిత్రాల ప్రదర్శన

రవి వర్మ వర్ణచిత్రాల ప్రింట్సునూ, సోక్ ప్రెయింట్సు (ప్రతిరూప చిత్రాల)నూ స్థానిక ఎగ్మూర్‌లోని ప్రభుత్వ మ్యూజియంలో ప్రదర్శించారు. శ్రీ కె. వి. వైద్యనాథన్ బహూకరించిన యీ చిత్రాల ప్రదర్శనకు తమిళనాడు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ కె. వి వైద్యనాథన్ బహూకరించిన బొమ్మల్లో 88 రవివర్మవి, 42 (ఆయిల్ పోర్ట్రయిట్స్) జాతియ నాయకులవి ఉన్నాయి. ఇవి మ్యూజియంలోని కళావిభాగంలో ఉంచబడుతాయి.

ఈ సందర్భంగా శ్రీ నెడుంజెళియన్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో లలిత కళా అకాడమీ స్థాపన కోసం కృషి జరుగుతుంది' అని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. అనంతనారాయణన్ 'చక్కని స్థితిలో వున్న రాష్ట్ర కళాకారులకు ఇతోధికంగా సహాయం అందజేయ్యాలి అని సూచించారు డా. శ్రీ యస్. టి. సత్యమూర్తి (డైరెక్టర్ ఆఫ్ మ్యూజియమ్స్) ఆహూతులకు స్వాగతం చెప్పారు.

—మోహన్ కుమార్

అవీ.. ఇవీ.

బరంపురం వికాసాంధ్ర సాహితీ సంస్కృతీ సంవేదిక నవంబరు 14న తన మొట్టమొదటి పుట్టిన రోజు పండుగని వైభవంగా జరుపుకున్నది. ముఖ్య అతిథిగా డా: సి. నారాయణరెడ్డి, సభాధ్యక్షులుగా శ్రీ ఎం. రామకోటి విచ్చేశారు. (ఓ. వి.)

[illegible]ted by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty
[illegible] Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3


Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
ఓ కప్పు చిక్కటి టీతో మేలుకోండి A-1 డస్ట మరేమిటయి వుంటుంది!
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్రతి ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మంచి టీ

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

